


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

విరబూసిన తెలుగు 'పద్మా'లు! 5

## నట సింహానికి

# పద్మభూషణం

లెజెండరీ బాలయ్యకు జాతీయ పురస్కారం



2

## పెట్టుబడిదారులకు

# ఏపీ స్వర్గధామం



- రానున్న రోజుల్లో కదిలిరానున్న ప్రపంచ దిగ్గజ సంస్థలు
- రాష్ట్రంలో పెట్టుబడులకు ఢోకా ఉండదు..
- గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌పైనే దృష్టి పెట్టాం
- రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా ముందుకు
- ఏపీకి గూగుల్ వస్తే 'గేమ్ ఛేంజర్' అవుతుంది
- అగ్రిటెక్, మెడ్‌టెక్ రంగాలపై బిల్‌గేట్స్‌తో చర్చించాం
- ఇన్వెస్టర్ల నెట్వర్క్‌కు దావోస్ టూర్ ఉపయుక్తం..
- వ్యవస్థలను నాశనం చేసినోళ్లకు విమర్శించే హక్కులేదు
- దావోస్ పర్యటన వివరాలు వెల్లడించిన సీఎం చంద్రబాబు

3

# దావోస్‌లో ఏపీ టీం సక్సెస్!

- శిఖరానికి చేరిన బ్రాండ్ ఏపీ ఇమేజ్
- టాప్ ప్రమోషన్స్‌తో అద్భుత ఫలితాలు
- తీరికలేని భేటీల్లో సీఎం చంద్రబాబు
- 60 దిగ్గజ కంపెనీలతో ముఖాముఖి చర్చ
- 9 రౌండ్ టేబుల్స్.. ఏడు కాంగ్రెస్ సెషన్లు
- భవిష్యత్‌కు బాటలు వేశామంటున్న సీఎం

4



## 'పద్మ' గ్రహీతలకు సీఎం శుభాకాంక్షలు



3

## బాల మావయ్య అన్‌స్టాపబుల్ !

పద్మభూషణ్‌తో మరో మెట్టు ఎక్కారు
- మంత్రి లోకేష్ అభినందనలు



5

# కార్యకర్తలకు రుణపడి ఉంటాం

ఐదేళ్ల పోరాటంలో ప్రాణాలు పణంగా పెట్టారు

చంద్రబాబు కుటుంబం అంటే కార్యకర్తలే

బెంగుళూరు టీడీపీ ఫోరం సేవలు వెలకట్టలేనివి

సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలి

సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక పండుగలు

మరోసారి పండగ చేసుకున్న అనుభూతి కలిగింది

బెంగళూరు సంక్రాంతి సంబరాల్లో నారా భువనేశ్వరి



6

సీఎం చంద్రబాబు చేతులమీదుగా..

## 1న హౌసింగ్ లబ్ధిదారులకు ఇళ్ల తాళాలు అందచేత

మంత్రి పార్థసారథి వెల్లడి

8



# నట సింహానికి పద్మభూషణం

## లెజెండ్ బాలయ్యకు జాతీయ పురస్కారం

**పులకరించిన తెలుగుతల్లి - పరవశించిన కళామతల్లి**

**నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్ అవార్డు**

తెలుగు వినీలాకాశంలో ధగధగ మెరుస్తున్న ధృవతార, అనితర సాధ్యుడు నందమూరి బాలకృష్ణను భారత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక పద్మభూషణ్ పురస్కారానికి ఎంపిక చేసింది. సినిమా, రాజకీయం, సేవారంగం ఈ మూడు విభిన్న రంగాల సమాహారంలో ఒద్దికగా ఎదిగిన కళామతల్లి ముద్దుబిడ్డ బాలకృష్ణ. ఆయనకు పద్మభూషణ్ అవార్డు దక్కడం అన్ని విధాలుగా సమంజసమైనది. సముచితమైనది. విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, అఖిలాంధ్రుల ఆరాధ్య నటుడు, నాయకుడు పద్మశ్రీ నందమూరి తారకరాముడి కన్నబిడ్డగా, నట వారసుడిగా బాలకృష్ణను తెలుగు జనం, సినీ ప్రపంచం పరిచయం చేసుకున్నప్పటికీ, ఆది నుండీ బాలకృష్ణుడి పోకడ విన్నూత్నమైనది. వినసొంపైనది. అంతకు మించి విలక్షణమైనది. ఆయన స్పృశించిన ప్రధానమైన మూడు రంగాల్లోనూ ఆయన ఉనికి ఇతరులెవరితోనూ పోల్చడానికి వీలులేని ప్రత్యేకత చాటుతుందనడంలో అతిశయోక్తి లేదు. చదువు సంధ్యలను దాటి వెండితెరపై బుడిబుడి అడుగులు వేస్తున్నప్పటి నుండి అంతా ఆయనను ఎన్టీఆర్ తనయుడిగానో సినీ, రాజకీయ వారసుడిగానో భావించడం సమంజసమైనప్పటికీ అసాధారణమైన ఆ ఉనికిని కాపాడు కోవడం సామాన్యమైన విషయం కానేకాదు. కానీ బాలయ్య ఆ భావనకు అతీతంగా నిలుస్తాడు. కన్న తండ్రి తనపై ప్రసరించిన వెలుగు బాటకు తనదైన తీరుతో మెరుగులు అద్దుకుని ఉరిమే ఉరుములా మెరిసే మెరుపులా రసజ్ఞుల గుండెలదర గొడుతూ దటీజ్ బాలయ్య అని దిక్కులు పిక్కటిల్లేలా మార్మోగుతున్న లెజెండరీ బ్రాండ్ బాలకృష్ణ. తన బాట తండ్రి వేసినదే కాదనలేని నిజం. కానీ ఆ బాటలో నడుస్తున్న బాలకృష్ణ అప్రతిహతంగా సాధిస్తున్న విజయాలు మాత్రం, అనన్య సామాన్యం. బాలకృష్ణను తండ్రి ఎన్టీఆర్ వారసుడని చెప్పినపుడు ఆయనను సినిమాలకే పరిమితం చేస్తే సరిపోదు. ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ పతాకం తెలుగు నేల నలుగు చెరగులా అనతికాలంలోనే విస్తరించడంలో బాలకృష్ణ పాత్ర విస్మరించరానిది. ఎన్టీఆర్ రెండవ దశ ప్రచారంలో చైతన్యరథం కంటే ముందు ఎవరూ ఊహించని రీతీలో జరిపిన సుడిగాలి పర్యటన టీడీపీ చరిత్ర పుటల్లో ప్రత్యేక పేజీగా ప్రాముఖ్యత సంతరించుకుంటుంది. ఆ పర్యటనలో బాలకృష్ణ తెలుగు ప్రజల హృదయాలపై వేసిన ముద్ర అపురూపమైనది. బాలకృష్ణ వేదిక వద్దకు రాగానే పెద్దల ఆశీర్వాదాలు, మహిళలు మంగళహారతులు, యువకులు రక్త తిలకాలు సర్వసాధారణం. టీడీపీ ఆవిర్భవించిన తొమ్మిది నెలల్లో అధికార పీఠం అధిరోహించడానికి ఆ తండ్రికి బిడ్డగా బాలకృష్ణ అందించిన ఉడతా భక్తి కాదు .. చైతన్య సారథిగా అన్న హరికృష్ణ తోడుకు తీసిపోకుండా తండ్రికి కలిగించిన పుత్రోత్సాహం. యాధృచ్ఛికంగానే రాజకీయాల్లోకొచ్చినప్పటికీ తండ్రి ఎన్టీఆర్ ప్రాతినిథ్యం వహించిన హిందూపురం నియోజకవర్గం నుండి రాజకీయ ప్రస్థానం ప్రారంభించి అప్రతిహతంగా విజయ బావుటా ఎగరవేస్తున్నారు. హ్యాట్రిక్ కూడా సాధించారు. ఇక ముచ్చటగా మూడో అంశం సామాజిక సేవ. ఇక్కడ కూడా ఆయన ఎంచుకున్న వైద్యసేవ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతున్నది. తన తల్లి పేరుతో నెలకొల్పిన బసవతారకం కేన్సర్ ఆసుపత్రి స్థాపించడమే కాదు. విమర్శలకు, ఆరోపణలకు దూరంగా నిస్వార్థంగా నడుపుతున్న తీరు వైద్యరంగంలోనే అరుదైన





ఆదర్శవంతమైన వాస్తవం.

ఆయన చేసిన అపారమైన సేవలకు గుర్తింపుగా పద్మవిభూషణ్‌కు ఎంపిక కావడం తెలుగుతల్లి మెడలో మణిహారమే అవుతుంది. అభిమానులు ముద్దుగా "బాలయ్య" అని పిలుచుకునే బాలకృష్ణ ఐదు దశాబ్దాలకు పైగా కొనసాగిస్తున్న ప్రత్యేకత కలిగిన ప్రస్థానం ఆయనది. తన శక్తివంతమైన నటనతో 100కు పైగా చిత్రాలలో నటించి దాదాపు ప్రతి చిత్రానికి బాక్సాఫీస్ బద్దలు కొట్టడమే ఆనవాతీగా నడుస్తోంది ఆయన హవా. చారిత్రక, పౌరాణిక, సాంఘిక, సామాజిక, నట వైదుష్యానికి ప్రతీకగా నిలిచే పాత్రలన్నీ పోషించారాయన. కళా ప్రక్రియల మధ్య సజావుగా మారగల ఆ నట విదుషీమణి, ఆ సామర్థ్యం తనకే సొంతమని నిరూపించుకున్నాడు. 1960లో జన్మించిన బాలకృష్ణుడు 1974లో తండ్రి కథానాయకుడిగా నటించిన తాతమ్మ కల సినిమాలో బాలనటుడిగా నట జీవితానికి శ్రీకారం చుట్టి వెండి తెర ప్రాభవాన్ని నాలుగు దశాబ్దాలుగా సుసంపన్నం చేస్తున్న బాలకృష్ణ తెలుగు సినీ చరిత్రలోనూ ప్రత్యేక అధ్యాయమే. నటనలో బాలకృష్ణ అంకితభావం భారతీయ చలనచిత్ర పరిశ్రమలో అతని వారసత్వాన్ని సుస్థిరం చేస్తున్నాయి. తన సినీ విజయాలతో పాటు, బాలకృష్ణ ఆంధ్రప్రదేశ్‌లోని హిందూపూర్ నియోజకవర్గానికి మూడుసార్లు శాసనసభకు ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లోని బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ చైర్మన్‌గా బాలకృష్ణ పాత్ర సినిమా, రాజకీయాల వెలుపల కూడా అనిర్వచనీయమైనది. అతని తల్లి పేరు మీద ఉన్న కేన్సర్ వైద్య పరిశోధనా సంస్థ వేలాది మందికి క్యాన్సర్ కేర్ అందించడంలో ముందంజలో ఉంది, ఆరోగ్య సంరక్షణ రంగంలో గణనీయమైన ప్రభావం చూపుతోంది. పద్మభూషణ్‌కు ఎంపిక కావడం జాతికి బాలకృష్ణ చేసిన బహుముఖ సేవలకు నిదర్శనం. తెలుగువారికి గర్వకారణం.



# పెట్టుబడిదారులకు ఏపీ స్వర్గధామం

- రానున్న రోజుల్లో కదిలిరానున్న ప్రపంచ దిగ్గజ సంస్థలు
- రాష్ట్రంలో పెట్టుబడులకు ధోకా ఉండదు..
- గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌పైనే దృష్టి పెట్టాం..
- రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా ముందుకు
- ఏపీకి గూగుల్ వస్తే 'గేమ్ ఛేంజర్' అవుతుంది
- అగ్రిటెక్, మెడ్‌టెక్ రంగాలపై బిల్‌గేట్స్‌తో చర్చించాం
- ఇన్వెస్టర్ల నెట్వర్క్‌కు దావోస్ టూర్ ఉపయుక్తం..
- వ్యస్థలను నాశనం చేసినోళ్లకు విమర్శించే హక్కులేదు
- దావోస్ వివరాలు వెల్లడించిన సీఎం చంద్రబాబు నాయుడు

అమరావతి (చైతన్య రథం): విధ్వంసమైన ఏపీని గాడిలో పెడుతున్నామని, కేవలం 7 నెలల వ్యవధిలోనే ఏపీ బ్రాండ్‌ను పునరుద్ధరించామని అంటూ.. దావోస్ పర్యటన విజయవంతమైందని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు రానున్నాయని, భవిష్యత్‌లో ఏపీని పెట్టుబడులకు స్వర్గధామంగా తయారుచేస్తామని ప్రకటించారు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌లో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. దావోస్ పర్యటన వివరాలను సీఎం చంద్రబాబు ఉండవల్లిలోని తన నివాసంలో మీడియాకు వివరించారు.

## భారత్ నుంచి దావోస్ వెళ్లాలనే నిర్ణయం నాదే

దావోస్ నాకు కొత్త కాదు. ఈ దేశంలో మొదటిసారి దావోస్‌కి వెళ్లాలని నిర్ణయించింది నేనే. 1995లో నేను ముఖ్యమంత్రి అయ్యాను. 1997నుంచి దావోస్ క్రమం తప్పకుండా వెళ్లాను. 1991లో ఆర్థిక సంస్కరణలు రాగా 1995లో ఇంటర్నెట్ విప్లవం వచ్చింది. మొదట్లో దావోస్‌కి వెళ్లేప్పుడు మాకు చాలా ఇబ్బందులు వచ్చేవి. హైదరాబాద్ అని చెప్తే... ఏ హైదరాబాద్.. పాకిస్తాన్ లోదా? అని అడిగేవారు. పెట్టుబడులు పెట్టమని అడిగితే... హైదరాబాద్‌కి ఎలా రావాలని అడిగేవారు. అప్పట్లో అలా ఉండేది పరిస్థితి. దావోస్ వచ్చేందుకు మన దేశ రాజకీయ నాయకులు పెద్దగా ఇష్టపడేవారు కాదు. దావోస్ అంటే డబ్బున్నవాళ్లే సమావేశమవుతారు... మనం వెళ్తే రిచ్‌గా భావించి ఓట్లుపడవని భయపడేవారు. నా తర్వాత కర్ణాటకనుంచి ఎస్ఎం కృష్ణ వచ్చారు. నాకూ ఆయనకు పోటీ ఉండేది. ఆయన బెంగుళూరు గురించి.. నేను హైదరాబాద్ గురించి ఎక్కువగా ప్రమోట్ చేసేవాళ్లం. హైదరాబాద్‌లో ఏముందని ప్రశ్నించిన ఎస్ఎం కృష్ణ, ఆ తర్వాత ఏపీ సీఎంతో కలిసి పనిచేస్తానని స్వయంగా చెప్పారు. ఒకప్పుడు హైదరాబాద్ ప్రమోట్ చేశావు... ఇప్పుడు ఏపీకి ప్రమోట్ చేస్తున్నావు కదా? అని మొన్నటి దావోస్ పర్యటనలో బిల్‌గేట్స్ నన్ను అడిగారు' అని చంద్రబాబు తన అనుభవనాన్ని వివరించారు.

## పెట్టుబడులకు స్వర్గధామం ఏపీ

రాబోయే రోజుల్లో ఏపీకి భారీగా పెట్టుబడులు రాబోతున్నాయి. ఈసారి దావోస్‌లో గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, నేచర్ ఫామింగ్, ఏఐ, డీప్ టెక్ గురించే అందరూ మాట్లాడారు. ప్రపంచంలోని ప్రముఖ కార్పొరేట్ కంపెనీలు ఒకచోట కలిసే కేంద్రం దావోస్. సివిల్ ఏవియేషన్ జ్యూరిక్, పెట్రోలియమ్ గ్యాస్ మలేషియన్ కంపెనీ, డీపీ వరల్డ్, ఏపీ మోలార్, మెరెస్క్, డెమెన్ హోల్డింగ్ బీవీ, గ్లోబల్ హెడ్, వాల్ మార్ట్, పెప్సికోవంటి కంపెనీల ప్రతినిధులను కలిశాను. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించాను. అమరావతిలో పాటు రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీకి ఉన్న అవకాశాలను వివరించాము. రూ.96 వేల కోట్ల పెట్టుబడితో రామాయపట్నంలో పెట్రో కెమికల్ కాంప్లెక్స్‌ను బీపీసీఎల్ ఏర్పాటు చేయబోతోంది. అనకాపల్లి దగ్గర రూ.1.35 లక్షల కోట్లతో స్టీల్ ప్లాంట్ ఏర్పటు కాబోతోంది. అలాగే రూ.1.87 లక్షల కోట్లతో ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయబోతోంది. కాకినాడ కేంద్రంగా గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేయబోతోన్నాము. గ్రీన్ ఎనర్జీలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా పెట్టుకున్నాము. సీఐఐ, ఐఎండీ సహకారంతో అమరావతిలో గ్లోబల్ లీడర్ షిప్ సెంటర్ ఏర్పాటు చేయబోతున్నాము. సింగపూర్‌లో బిజినెస్ స్కూల్‌లో ఐఎండీ బెస్ట్ యూనివర్సిటీ. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన విద్యాసంస్థలను వారే మన అమరావతికి తీసుకొస్తారు. న్యాచురల్ ఫామింగ్‌లో ఏపీ దేశానికే నమూనాగా తయారుచేయాలని ప్రణాళిక సిద్ధం చేశా'మని చంద్రబాబు భవిష్యత్ ప్రణాళికలను వివరించారు.

## ప్రధాని మోదీ నాయకత్వంలో బలమైన శక్తిగా భారత్

భవిష్యత్‌లో మనదేశానికి ప్రపంచవ్యాప్తంగా స్వర్ణయుగం రాబోతోంది. యువత మనకు అదనపు బలం. జీడీపీ వృద్ధిరేటులోనూ మన దేశం సుధీర్ఘకాలం అగ్రస్థానంలో నిలవబోతోంది. ఆనాడు హైటెక్ సిటీని 14 నెలల్లో కట్టాము. నేటికీ ఐటీ అంటే హైటెక్ సిటీనే. సైబరాబాద్ నగరాన్నే నిర్మించాం. ఆనాడు మేము మీడియా సిటీ మొదలుపెడితే మీరు హైటెక్ సిటీ నిర్మించారని దుబాయ్‌లో కొందరు పారిశ్రామికవేత్తలు గుర్తుచేశారు. 1995 ఐటీ... 2025లో ఏఐ అని నేను దావోస్‌లో చెప్పాను. ఆనాడు నేను ప్రపంచమంతా తిరిగి ఐటీ గురించి చెప్పి హైదరాబాద్‌కు కంపెనీలు తీసుకొచ్చాను. హైస్కూళులేని రంగారెడ్డి జిల్లాలో 200 ఇంజనీరింగ్ కాలేజీలు తెచ్చాను. దీనివల్ల చదువుకున్న యువత వచ్చారు. అవకాశాలు వచ్చాయి. ఐటీలో శిక్షణ ఇస్తూనే ఇంగ్లీషులోనూ శిక్షణ ఇప్పించాము. ఉద్యోగం అడగటం కాదు... ఉద్యోగమిచ్చే స్థాయికి రావాలని నేను ఆనాడు మన వాళ్లకు చెప్పాను. నేను జ్యూరిచ్‌కి వెళ్లినప్పుడు 12దేశాలనుంచి 600 మంది తెలుగువారు వచ్చారు. వారిలో 30 శాతం పారిశ్రామికవేత్తలే. అమెరికాలో ఎక్కువ తలసరి ఆదాయం మన తెలుగువారికే వస్తోంది. అమెరికన్ల తలసరి ఆదాయం 60 వేల డాలర్లు కాగా మన వారిది లక్షా 20 వేల డాలర్లు. మన తెలుగు అమెరికాలో 12వ భాష. 100 దేశాల్లో తెలుగువారున్నారు. రాబోయే ఐదేళ్లలో అన్ని దేశాల్లో మనవారే ఉంటారు. 2047నాటికి వెల్త్‌లో మన దేశం అగ్రభాగంలో నిలవనుంది. అందులో 30 శాతం మన తెలుగువారే ఉంటారు. సాధారణమైన వ్యక్తులను అసాధారణమైన వ్యక్తులుగా తయారుచేసేందుకు నేను ప్రయత్నిస్తున్నాను. ప్రపంచానికి సేవలందించే హబ్‌గా ఇండియా తయారుకాబోతోంది. విజయవాడలో కూర్చునే గ్లోబల్‌స్థాయిలో పనిచేసే రోజులు రాబోతున్నాయి. నేను విదేశాల్లో ఉన్న మన తెలుగువారికి ఒకటే చెప్పాను. అక్కడే ఉండి పనిచేస్తూ స్వదేశానికీ సేవలు చేయాలని. గ్రామాల్లో విప్లవం మొదలైంది. విదేశాల్లో ఉంటున్న పిల్లలు సొంతూరు వస్తే ఉండటానికి మంచి ఇళ్లు కడుతున్నారు' అని చంద్రబాబు వివరించారు.

## విధ్వంసం నుంచి వికాశం వరకూ

'ఐదేళ్లలో జరిగిన విధ్వంసాన్ని రూపుమాపి 7 నెలల్లో ఊహించని ప్రగతి సాధించాము. మన రాష్ట్రాన్ని పెట్రో హబ్‌గా తయారు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాము. మ్యానిఫ్యాక్చరింగ్‌లో గ్రీన్ ఎనర్జీ వినియోగం పెంచాల్సి ఉంది. ఏపీకి గూగుల్ వస్తే గేమ్ ఛేంజర్ అవుతుంది. దావోస్‌లో గూగుల్ హెడ్‌తో మాట్లాడాము. అలాగే టీసీఎస్ రాకతో విశాఖలో ఐటీ విప్లవం వస్తుంది. 10 వేలమందికి ఉద్యోగ, ఉపాధి లభించనుంది. కేంద్ర సహకారంతో రాష్ట్రం ముందుకెళ్తోంది. అమరావతిలో పనులు వేగంగా జరుగుతున్నాయి. 2027నాటికి పోలవరం పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాము.. రైల్వే జోన్‌కు ప్రధాని శంకుస్థాపన చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.13,500 కోట్ల ప్యాకేజీని కేంద్రం ఇచ్చింది. 15శాతం వృద్ధి రేటు లక్ష్యంగా ముందుకెళుతున్నాము. 2025-26లో జీఎస్‌డీపీ 15 శాతం వృద్ధి చెందితే.. రాష్ట్ర సంపద రూ. 18.47 లక్షల కోట్లకు చేరుతుంది. సామాన్యుల ఆదాయం పెంచి, మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే లక్ష్యంగా ముందుకుపోతున్నాము. ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యంతో పేదల అభివృద్ధికి పీ4 కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నాము. సంక్షేమం, అభివృద్ధి సమాంతరంగా పాలన అందిస్తున్నా'మని చంద్రబాబు వివరించారు.

## వ్యవస్థలను నాశనం చేసి మాపై విమర్శలా?

'గడిచిన ఐదేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి వ్యవస్థలను నిర్వీర్యం చేసిన వాళ్లు మమ్మల్ని విమర్శిస్తున్నారు. ఐదేళ్లలో రూ.1000 కోట్ల ప్రాజెక్టయినా తెచ్చారా? అని ప్రశ్నిస్తున్నాను. పెట్టుబడుల కోసం దావోస్ వెళితే తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఒక వ్యక్తి మీద కోపంతో ఒక వ్యవస్థను నాశనం చేయడం ఏ రాష్ట్రంలోనూ జరగలేదు. ప్రజలకు నష్టం చేశారు. సింగపూర్ ప్రభుత్వానికి నేటికీ విశ్వసనీయత ఉంది. అమరావతికి అడగగానే మాస్టర్ ప్లాన్ ఉచితంగా తయారుచేసిచ్చారు. కానీ వారి మీద కేసులు పెట్టి వేధించారు. అమరావతి బ్రాండ్ నాశనం చేశారు. వీళ్ల అరాచకం చూశాక మన ఏపీకి ఎవరు వస్తారు చెప్పండి. నాయకుడిపై నమ్మకం లేకనే నేతలు వారి దారి వారు చూసుకుంటున్నారు' అని వైసీపీపై పరోక్షంగా విమర్శలు సంధించారు.

## నాడు ఐటీ - నేడు ఏఐ

'నేను 4వసారి సీఎం అయ్యాక ఏపీ బ్రాండ్‌ను ప్రపంచమంతా ప్రమోట్ చేస్తున్నాను. పరిశ్రమలు స్థాపనకు, పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రంలో ఉన్న అవకాశాలు, అనుకూలతలను వివరిస్తున్నాను. దావోస్ పర్యటనలో 27 సమావేశాల్లో పాల్గొన్నాను. 4 రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సులు, 3 కాంగ్రెస్ సెషన్స్‌కి హాజరయ్యాను. మంత్రులు లోకేష్, భరత్ 33 మీటింగ్స్‌లో పాల్గొన్నారు. 5 రౌండ్ టేబుల్స్, 4 కాంగ్రెస్ సెషన్స్‌కి లోకేష్ హాజరయ్యారు. ఒక యూన్ హ్యాబిటెడ్ యునైటెడ్ నేషన్స్ అండర్ సెక్రటరీ మీటింగ్ జరిగింది. కాంగ్రెస్ సెషన్‌లో ఎనర్జీ, ఏఐ గురించి చర్చించాము. మహారాష్ట్ర, తెలంగాణ ముఖ్యమంత్రులతో కలిసి అడ్రస్ చేశాను. రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ గురించి చర్చించాము. ఏపీని పెట్రో కెమికల్ హబ్‌గా తయారుచేసే అంశంపై చర్చించాము. ఏపీకి విశాలమైన సముద్రతీరం ఉంది. దాన్ని ఎలా ఉపయోగించుకోవాలనే దానిపై దృష్టి పెట్టాం' అని చంద్రబాబు అన్నారు.



## 'పద్మ' గ్రహీతలకు సీఎం శుభాకాంక్షలు

అమరావతి (చైతన్య రథం): 'పద్మ' పురస్కారాలకు ఎంపికైన వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, కళాకారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. వైద్యరంగంలో అందించిన సేవలకుగాను పద్మవిభూషణ్ పురస్కారాన్ని అందుకున్న గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్, ఏఐజీ హాస్పటల్స్ వ్యవస్థాపకులు డాక్టర్ దువ్వూరు నాగేశ్వర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఎక్స్‌లో పోస్టు పెడుతూ.. 'వైద్యరంగంలో మీ విశేషమైన కృషి దేశానికి, ముఖ్యంగా తెలుగు సమాజానికి ఎనలేని గర్వాన్ని తెచ్చిపెట్టింది. మీ నైపుణ్యం మరియు అంకితభావం.. ఎన్నో జీవితాలకు ఆరోగ్య రక్షణ కల్పంచడంలో మీరు మీ విజయాన్ని కొనసాగించాలని కోరుకుంటున్నాను' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అలాగే పద్మభూషణ్ పురస్కారానికి ఎంపికైన నటులు, ఎమ్మెల్యే, బసవతారకం క్యాన్సర్ హాస్పటల్ ద్వారా సామాజిక సేవారంగంలో ఉన్న నందమూరి బాలకృష్ణకు సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. లెజెండరీ ఎన్టీఆర్ వారసత్వాన్ని నిలబెడుతూ సినిమా, రాజకీయ రంగాల్లో రాణిస్తున్నారని కొనియాడారు. ప్రజా సంక్షేమానికి బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా అంకితభావంతో ఎంతోమందిని కాపాడుతున్నారని గుర్తు చేశారు. ఎంతోమంది జీవితాలకు స్ఫూర్తినిస్తున్న నిజమైన ఐకానిక్ నాయకుడికి తగిన గౌరవం లభించిందంటూ 'ఎక్స్' వేదికపై ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు తెలిపారు. పద్మశ్రీకి ఎంపికైన సహస్రావధాని మాడుగుల నాగఫణి శర్మ, దళిత నాయకులు, ఎంఆర్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ, ఇంకా విద్య, సాహిత్య రంగంలో ఎనలేని కృషి చేసి పద్మశ్రీ పురస్కారానికి ఎంపికైన కెఎల్ కృష్ణ, వాదిరాజు రాఘవేంద్రాచార్య పంచముఖిలకు శుభాకాంక్షలు తెలిపారు. తమ నటన, అభినయంతో కోట్లాది ప్రేక్షకుల మనసులు గెలిచిన కళామతల్లి ముద్దుబిడ్డలు పద్మభూషణ్‌కు ఎంపికైన ఎస్ అజిత్‌కుమార్, శోభన చంద్రకుమార్‌కు ముఖ్యమంత్రి శుభాకాంక్షలు చెప్పారు. బుర్రకథ కళాకారులు, జానపద కళాకారులను ఎందరినో తెలుగునేలకు అందించిన స్వర్గీయ మిరియాల అప్పారావు మరణానంతరం పద్మశ్రీ పురస్కారం లభించడాన్ని వారి సేవలకు దక్కిన గౌరవంగా ముఖ్యమంత్రి కొనియాడారు.

చైతన్యరథం

# దావోస్‌లో ఏపీ టీం సక్సెస్!

- శిఖరానికి చేరిన బ్రాండ్ ఏపీ ఇమేజ్
- టాప్ ప్రమోషన్స్‌తో అద్భుత ఫలితాలు
- తీరికలేని భేటీల్లో సీఎం చంద్రబాబు
- 60 దిగ్గజ కంపెనీలతో ముఖాముఖి చర్చ
- 9 రౌండ్ టేబుల్స్.. ఏడు కాంగ్రెస్ సెషన్లు
- భవిష్యత్‌కు బాటలు వేశామంటున్న సీఎం

అమరావతి (చైతన్య రథం): పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా దీర్ఘకాలిక ప్రణాళికలతో ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలోని ఏపీ టీం దావోస్‌ను చుట్టివచ్చింది. మూడు రోజుల వ్యవధిలో 60 దిగ్గజ కంపెనీలతో ముఖాముఖి సమావేశాలు నిర్వహించిన బృందం.. 9 రౌండ్ టేబుల్ సమావేశాలు, ఏడు కాంగ్రెస్ సెషన్లకు హాజరైంది. ప్రధానంగా ఇంధనం, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ రంగాలమీద దృష్టి కేంద్రీకరించిన ఏపీ బృందం.. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, ఏపీని పెట్రోకెమికల్ హబ్‌గా తయారుచేసే అంశాలను సమర్థవంతంగా ప్రమోట్ చేయగలిగింది. ప్రపంచ దిగ్గజ కంపెనీలతో సీఎం చంద్రబాబు బృందం జరిపిన చర్చల వివరాలను పరిశీలిస్తే.. తొలిరోజు జ్యూరిచ్‌లో తెలుగు డయాస్పొరా సమావేశాన్ని సీఎం టీం నిర్వహించింది. యూరప్‌లో ఉన్న ఐదారొందలమంది సదస్సుకు హాజరయ్యారు. మన తెలుగు ప్రజల విజయాలు, లక్ష్యాలు, ప్రణాళికలువంటి అంశాలు అక్కడ చర్చించారు.

ఆర్సెలార్ మిట్టల్: రాష్ట్రంలో ఆర్సెలార్ మిట్టల్ ఏర్పాటు చేస్తున్న స్టీల్ పరిశ్రమలపై ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీ మిట్టల్‌తో చర్చించారు. అనకాపల్లి జిల్లాలో రూ1.35 లక్షల కోట్లతో 17.8 మిలియన్ టన్నుల సామర్థ్యంతో ఈ ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కాబోతోంది. దీనికి ఐరన్ ఓర్ సప్లయిపై చర్చించారు. రెండు వారాల్లో భూమి కేటాయింపుల అంశాన్ని పూర్తి చేస్తామని, పర్యావరణ అనుమతులు అన్నీ పొంది, 6 నెలల్లో శంకుస్థాపన చేయబోతున్నారు.

జ్యూరిచ్ ఎయిర్ పోర్టు: అమరావతి ఎయిర్ పోర్టుపై ప్రతిపాదనలు ఉన్నాయి. ఈ ఎయిర్ పోర్టును హబ్‌గా మార్చేలా జ్యూరిచ్ ఎయిర్ పోర్టు సాయం తీసుకుంటున్నాం. దీనిపై ఆ సంస్థ ఇంటర్నేషనల్ ఆపరేషన్స్ హెడ్ టోబియాస్ బేర్‌తో చర్చించాం. రాష్ట్రంలో అవకాశాలను పరిశీలించేందుకు ఒక బృందం త్వరలో వస్తుంది.

స్విస్ కంపెనీలు: స్విస్ కంపెనీలైన స్విస్‌మెన్, ఓర్లికాన్, ఆంగ్స్ట్ ఫిస్టర్, స్విస్ టెక్స్‌టైల్స్ అధిపతులతో సమావేశమయ్యారు. ఈ కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టే అంశాన్ని పరిశీలిందుకు రానున్నారు.

### రెండవ రోజు..

జీఎల్‌సీ అండ్ గ్రీన్ ఇండస్ట్రిలైజేషన్: జీఎల్‌సీ గురించి ప్రకటించడంతోపాటు, భారత్‌లో గ్రీన్ ఇండస్ట్రిలైజేషన్‌పైనా సీఐఐ బ్రేక్‌ఫాస్ట్ సెషన్‌లో చర్చించాం. ఒక రిపోర్టును ఆవిష్కరించాం. జీఎంఆర్ మరియు ఎల్ అండ్ టి వంటి సంస్థల భాగస్వామ్యంతో జీఎల్‌సీని తీసుకువస్తాం.

జిఎల్‌సీ కోసం స్విట్జర్లాండ్ ఐఎండి బిజినెస్ స్కూల్‌తో సీఐఐ భాగస్వామ్యంతో పనిచేస్తాం.

డీప్ టెక్నాలజీస్‌పై ప్రతిష్టాత్మక టోక్యో ఫుజి విశ్వవిద్యాలయం, అస్ట్రేలియాకు చెందిన న్యూ సౌత్‌వేల్స్ యూనివర్శిటీ, ఐఐటీ మద్రాసు భాగస్వామ్యంపైనా చర్చించాం.

**డామెన్ హెూల్డింగ్ బీవీ:** రాష్ట్రంలో సముద్ర రవాణా పెంపొందించేందుకు, పోర్టుల నిర్వహణ–అభివృద్ధి, కంటైనర్ల తయారీకి సంబంధించి పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రానికి రావాల్సిందిగా డామెన్ హెూల్డింగ్ సీఈవో ఆర్నౌట్ డామెన్‌ను కోరాం. షిప్ బిల్డింగ్‌లో ఈ సంస్థకు మంచి పేరుంది.

సింగపూర్ డిప్యూటీ ప్రైమ్ మినిస్టర్ గాన్ కిన్ యాంగ్‌తో వన్ టు వన్ మీటింగ్ జరిగింది. నాడు సింగపూర్ మాస్టర్ ప్లాన్‌తో రాజధాని నిర్మాణం పనులకు గత ప్రభుత్వం గండి కొట్టింది. ఈ విషయంలో వాళ్ల ఇమేజ్‌ను కూడా దెబ్బకొట్టేలా తప్పుడు ప్రచారం చేశారు. ఆవిషయాలు చర్చించాం. ఇప్పుడు మళ్లీ వాళ్లను ఆహ్వానించే పరిస్థితి లేకుండా చేశారు.

**వెల్స్‌పన్:** రాష్ట్రంలో చేపట్టిన నదుల అనుసంధాన ప్రాజెక్టులలో పెట్టుబడులు పెట్టడానికి వెల్స్‌పన్ ఛైర్మన్ బీకే గోయింకా ఆసక్తి చూపించారు. అలాగే టెక్స్‌టైల్ ప్లాంట్ల ఏర్పాటుకు, సింటెక్స్ తయారీతో సహా ఇతర విస్తరణ ప్రణాళికలపైనా ఇరువురం చర్చించాం. హెచ్ఏఎం మోడల్‌లో నదుల అనుసంధానంలో భాగస్వాములు అయ్యేందుకు వాళ్లు ఆసక్తి చూపారు. నదుల అనుసంధానంలో నిన్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్‌తోనూ చర్చించాము. దీన్ని ముందుకు తీసుకువెళతాం.

**ఎల్జీ కెమ్:** దక్షిణ కొరియాలో అతిపెద్ద కెమికల్ కంపెనీ అయిన ఎల్జీ కెమ్ లిమిటెడ్ సీఈవో షిన్ హక్ చియోల్‌తో చర్చలు జరిపాం. కొరియన్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయాలని కోరాం. ఇప్పటికే ఎల్ జీ ఎలక్ట్రానిక్స్ శ్రీ సిటీలో రూ.5 వేల కోట్లతో ప్లాంట్ పెట్టేందుకు సిద్ధమైంది.

**కార్ల్స్‌బెర్గ్ గ్రూప్:** పళ్ల రసాలు, శీతల పానీయాలు, ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ ఉత్పత్తి చేసే కార్ల్స్ బెర్గ్ గ్రూప్ సీఈవో జాకబ్ ఆరుప్ ఆండర్సన్‌తో సమావేశమయ్యాం. రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ బ్రూవరీ, బాట్లింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయమని కోరాం. ఇందుకు విశాఖపట్నం, కృష్ణపట్నం, శ్రీసిటీ ఇండస్ట్రియల్ పార్కులు పరిశీలించమని చెప్పాం.

**ఏపీ ముల్లర్–మార్స్క్:** ప్రపంచంలోనే అతిపెద్ద సముద్ర రవాణా కంపెనీలలో డెన్మార్క్‌కు చెందిన ఏపీ ముల్లర్–మార్స్క్ ఒకటి. ఏపీలో గ్లోబల్లీ మల్టీమోడల్ హబ్ ఏర్పాటు చేయమని అడిగాం. లాజిస్టిక్ హబ్‌గా చేసేందుకు మారిటైంపై విజన్ సిద్ధం చేయాలని కోరాం. మూడు వారాల్లో రిపోర్టుతో వస్తామని చెప్పారు. మార్స్క్ సీఈవో విన్సెంట్ క్లర్క్ రామయపట్నంలో కంటెనర్ టెర్మినల్ ఏర్పాటుకు ఆసక్తి చూపించారు. కంటెనర్ల తయారీ, షిప్ బిల్డింగ్ గురించి ఆలోచన చేస్తున్నారు. టాటా సన్స్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్‌తోనూ భవిష్యత్ పెట్టుబడులపై చర్చించాను.

**యుఏఈ ఎకానమీ మినిస్టర్:** యూఏఈ నుంచి ఒక ప్రతినిధి బృందం ఫిబ్రవరిలో భారతదేశానికి వస్తోంది. ఆ పర్యటనలో భాగంగా విశాఖకు రమ్మని ఆ దేశ ఎకానమీ మినిస్టర్ అబ్దుల్లా బిన్ టౌక్ అల్ మర్రిని ఆహ్వానించాం. యూఏఈకి చెందిన స్పాక్‌తో ఈడీబీ పనిచేసే అవకాశం ఉంది.

**సిస్కో:** డేటా సెంటర్లు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌లో పేరున్న మల్టీ–నేషనల్ టెక్నాలజీ సంస్థ సిస్కో ఛైర్మన్, సీఈవో చుక్ రాబిన్స్‌తో చర్చించాను. ఏఐ డేటా సెంటర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తయారీకి, డీప్ టెక్, వివిధ పరిశ్రమల్లో సైబర్ సెక్యూరిటీపై సహకారాన్ని కోరాం.

**వాల్ మార్ట్:** ఆంధ్రప్రదేశ్‌లోని ఎస్‌ఎచ్‌జిలకు శిక్షణ కోసం ఫ్లిప్‌కార్ట్‌తో వాల్ మార్ట్ ఇంటర్నేషనల్ ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకోనుంది. ఇ–కామర్స్ ప్లాట్‌ఫామ్‌లో వారి ఉత్పత్తులు విక్రయిచేలా బ్రాండింగ్, ప్యాకింగ్ వంటి అంశాల్లో శిక్షణ ఇవ్వనుంది.

ఏపీలో ఎంఎస్ఎంఈలకు సహకారం అందించమని ఆ కంపెనీ సీఈవో కత్ మెక్లేను కోరాను. కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ గ్లోబల్ సీఈవో రవికుమార్‌తో సమావేశమయ్యాం. తరువాత ఐటీ మంత్రి లోకేష్ కూడా సమావేశం అయ్యారు. వాళ్లను ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, బయోటెక్నాలజీ రంగంలో పెట్టుబడులు పెట్టమని కోరాం. ఆసక్తి చూపించారు.

జేఎస్‌డబ్ల్యు గ్రూపు మేనేజింగ్ డైరెక్టర్ సజ్జన్ జిందాల్. కడప స్టీల్ ప్లాంట్‌ను ముందుకు తీసుకువెళ్లమని కోరాం. ఆయన సానుకూలంగా ఉన్నారు. భారతీ ఎంటర్‌ప్రైజెస్ వైస్ ఛైర్మన్ రజన్ భారతీ మిట్టల్‌తోనూ చర్చలు జరిపాం. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్టక్చర్ ఎండీ కృష్ణారెడ్డితోనూ ఎలక్ట్రిక్ బస్సులపై చర్చించాం.

### మూడవ రోజు

డీపీ వరల్డ్: ప్రపంచంలో కంటైనర్ టెర్మినల్‌లో ప్రతిష్టాత్మక సంస్థ డీపీ వరల్డ్ సెంట్రల్ ఏసియా, ఆఫ్రికా మేనేజింగ్ డైరెక్టర్ రిజ్వాన్ సూమర్‌తో చర్చలు జరిపాం. కాకినాడ, కృష్ణపట్నం, మూలపేటలో కంటైనర్ టెర్మినల్ అవకాశాలు పరిశీలించమని చెప్పాం. లాజిస్టిక్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, గిడ్డంగుల కోసం డీపీ వరల్డ్ బృందం అధ్యయనం చేయనుంది.

*'నేను నాల్గవసారి సీఎం అయ్యాక ఏపీ బ్రాండ్‌ను ప్రపంచమంతా ప్రమోట్ చేస్తున్నా. పరిశ్రమలు స్థాపనకు, పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రంలోని అవకాశాలు, అనుకూలతలను వివరిస్తున్నా. దావోస్ పర్యటనలో 27 సమావేశాల్లో పాల్గొన్నాను. 4 రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సులు అటెండయ్యాను. 3 కాంగ్రెస్ సెషన్స్‌కి హాజరయ్యాను. మంత్రులు లోకేష్, భరత్ 33 మీటింగ్స్‌లో పాల్గొన్నారు. 5 రౌండ్ టేబుల్స్, 4 కాంగ్రెస్ సెషన్స్‌కి లోకేష్ హాజరయ్యారు. ఒక యూన్ హ్యాబిటెడ్ యునైటెడ్ నేషన్స్ అండర్ సెక్రటరీ మీటింగ్ జరిగింది. కాంగ్రెస్ సెషన్‌లో ఎనర్జీ, ఏఐ గురించి చర్చించాము. మహారాష్ట్ర, తెలంగాణ సీఎంలతో కలిసి అడ్రస్ చేశాను. రౌండ్‌టేబుల్ కాన్ఫరెన్స్‌లో గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌పై చర్చించాము. ఏపీని పెట్రో కెమికల్ హబ్‌గా తయారుచేసే అంశంపై మాట్లాడాం. ఏపీకి విశాలమైన సముద్రతీరముంది. దాన్ని ఎలా ఉపయోగించుకోవాలనే దానిపై దృష్టి పెట్టాం.'*



**బహ్రెయిన్ ప్రతినిధులు:** బహ్రెయిన్ ఇండస్ట్రీ అండ్ కామర్స్ మినిస్టర్ అబ్దుల్లా అదెల్ ఫాఖ్రో, ఫైనాన్స్ అండ్ నేషనల్ ఎకానమీ మినిస్టర్ సల్మాన్ బిన్ ఖలీఫా అల్ ఖలీఫాతోనూ చర్చించాం. బహ్రెయిన్ ప్రతినిధి బృందం 100 మంది పారిశ్రామికవేత్తలతో కలిసి ఫిబ్రవరి/ మార్చి 2025లో మన రాష్టంలో సందర్శిస్తుంది.

బహ్రెయిన్ డెవలప్‌మెంట్ బోర్డుతో ఈడీబీ చర్చలకు అబ్దుల్లా ప్రతిపాదించారు. వైజాగ్, విజయవాడలో పెట్టుబడులకు గల అవకాశాలను ఈడీబీ వాళ్ల ముందు ఉంచుతుంది.

పెట్రోనాస్: మలేషియాకు చెందిన ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కంపెనీ పెట్రోనాస్ ప్రెసిడెంట్, గ్రూప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ముహమ్మద్ తౌఫిక్‌తో భేటీ అయ్యాను.

కాకినాడ ప్లాంటు నుంచి గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేయనుంది. అయితే 2026 దావోస్ సమావేశం నాటికి కాకినాడ పోర్టు నుంచి ఉత్పత్తి బయటకు వచ్చేలా చూడాలని చెప్పాం.

రాష్ట్రంలో గ్యాస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటుకు కన్సల్టెంట్‌ను పెట్రోనాస్ నియమించనుంది. ఇందుకోసం రాష్ట్రంలో ఎల్ఎన్‌జి టెర్మినల్ అవసరమని అంశాన్ని చర్చించాం.

**గూగుల్ క్లౌడ్:** సర్వర్ల కోసం సొంత చిప్‌లను రూపొందిస్తున్న గూగుల్ విశాఖలో డిజైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించమని కోరాం. గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్‌తో చర్చించగా కొత్తగా ఎన్నికైన యూఎస్ ప్రభుత్వం చిప్‌ల ఎగుమతిపై 10 శాతం పరిమితి విధించిందని చెప్పారు. ఇది మన డేటా సిటీ ప్రాజెక్ట్‌పై ప్రభావం పడే అవకాశం ఉంది. దీనిపై యూఎస్ ప్రభుత్వానికి లేఖ రాయడానికి కురియన్ ఏపీ సాయం కోరారు. కేంద్రం ద్వారా ప్రయత్నిస్తాం.

డీప్‌టెక్‌ని అన్ని రంగాల్లో ప్రవేశపెట్టే విషయంలో గూగుల్ భాగస్వామ్యం కానుంది. ఏపీలో సర్వర్ రిపేర్, మెయింటెనెన్స్‌ని సెటప్ చేసే అవకాశాన్ని గూగుల్ బృందం పరిశీలించనుంది.

**పెప్సీకో:** రీజనరేటివ్ అగ్రికల్చర్‌పై ఏపీ, పెప్సీ కలిసి పనిచేయాలని నిర్ణయించాం. అలాగే రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తుల సేకరణతో రైతులకు మద్దతుగా నిలిచేలా పెప్సీకో ఆలోచన చేస్తోంది. దీనిపై పెప్సీకో ఇంటర్నేషనల్ బెవరేజస్ సీఈవో యూజీన్ విల్లెంసెన్‌తో చర్చలు జరిపాం.

**సెన్మట్ :** వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్, సెంటర్ ఫర్ ఎనర్జీ అండ్ మెటీరియల్స్ (సెన్మట్) హెడ్ రాబర్టో బోకాతో భేటీ అయ్యాను. గ్రీన్ హైడ్రోజన్, బ్యాటరీ స్టోరేజ్, సోలార్ మాన్యుఫాక్చరింగ్ వంటి అంశాలపై చర్చించాం.

బిల్ గేట్స్ – బీఎంజీఎఫ్: డీప్‌టెక్ అడ్వైజరీ కౌన్సిల్‌కు నేతృత్వం వహించమని బీఎంజీఎఫ్ ఫౌండర్ బిల్‌గేట్స్‌ను కోరాను. వ్యవసాయం–వైద్యరంగంలో ఏఐ వినియోగంపై చర్చించాం.


అగ్రిటెక్, మెడ్‌టెక్‌పై బిల్ గేట్స్ ఆసక్తి చూపారు. రెండు డాలర్లకే టీబీ పరీక్షలు, టీబీ డ్రగ్ విషయాల్లో సాయాన్ని అడిగాం. ఈ ఏడాది మార్చి 16న బిల్‌గేట్స్ భారత్‌కు వస్తున్నారు. అప్పుడు మళ్లీ కలిసి చర్చిస్తాం.

గూగుల్, మైక్రో సాఫ్ట్, ఐబిఎం, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులతో పాలనలో ఏఐ వినియోగం పెంచేందుకు కమిటీ నియమించే అంశాన్ని మేం ఆలోచిస్తున్నాం. ఈ విషయంలో దిగ్గజ ఐటీ కంపెనీలైన గూగుల్, మైక్రోసాఫ్ట్‌లను సంప్రదించాం.

హిందుస్థాన్ యూనిలీవర్: యూనిలీవర్ చీఫ్ సప్లై చైన్ ఆఫీసర్ విల్లెం ఉజ్జెన్‌తో రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తులు సేకరించే విషయంపైన చర్చించాను. ఇవి కాకుండా ఐటీ మంత్రి నారా లోకేష్ మరో 37 సంస్థల సీఈవోలతో భేటీ అయ్యారు.

## మై ఫ్రెండ్ బిల్‌గేట్స్‌కు అభినందనలు, శుభాకాంక్షలు

**- సీఎం చంద్రబాబు**




అమరావతి (చైతన్య రథం): మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిలేట్స్ త్వరలో ఓ పుస్తకాన్ని విడుదల చేయనున్నారు. దానికి సంబంధించిన కాపీని తనకు బహూకరించినందుకు ఏపీ సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు సీఎం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. "సోర్స్ కోడ్ పేరిట నా స్నేహితుడు బిల్‌గేట్స్ పుస్తకం విడుదల చేస్తున్నారు. త్వరలో విడుదలకానున్న పుస్తక కాపీ నాకు బహూకరించినందుకు ధన్యవాదాలు. బిల్‌గేట్స్ తన జీవిత ప్రయాణంలోని అనుభవాలు, పాఠాల సమాహారంగా ఈ పుస్తకాన్ని తీసుకొచ్చారు. కళాశాల వదిలి మైక్రోసాఫ్ట్ ప్రారంభ నిర్ణయం వరకు ఆయన ప్రయాణం స్ఫూర్తిదాయకం. బిల్‌గేట్స్‌కు మా శుభాకాంక్షలు" అని చంద్రబాబు పేర్కొన్నారు.

# బాల మావయ్య అన్‌స్టాపబుల్ !

## పద్మభూషణ్‌తో మరో మెట్టు ఎక్కారు - మంత్రి లోకేష్ అభినందనలు




అమరావతి (చైతన్యరథం): అగ్ర కథానాయకుడు, హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్ పురస్కారం ప్రకటించటం పట్ల రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలియజేశారు. బాలయ్య అన్‌స్టాపబుల్! పద్మ భూషణ్ అవార్డ్ అందుకున్న మీ అందరి బాలయ్య, నా ముద్దుల మావయ్య బాలకృష్ణకి అభినందనలు. చరిత్ర సృష్టించాలన్నా, చరిత్ర తిరగరాయాలన్నా అది బాలయ్యకే సాధ్యం. 50 ఇయర్స్ ఇన్ ఇండస్ట్రీ. సినిమా, సేవా కార్యక్రమాలు, టెలివిజన్ షోస్, పాలిటిక్స్ ఎందులోనైనా నంబర్ 1 మన బాలయ్య. హీరోలకి ఫ్యాన్స్ ఉంటారు కానీ మన బాలయ్య కు డై హార్డ్ ఫ్యాన్స్ ఉంటారు. 1974లో తాతమ్మ కలతో మొదలైన సినీ ప్రయాణం డాకు మహారాజ్ వరకూ అప్రతిహతంగా కొనసాగుతూనే ఉంది.

అందరికీ ఏజ్ పెరుగుతుంది కానీ బాలయ్య కు క్రేజ్ పెరుగుతుంది. ఇప్పటికి 109 సినిమాల్లో హీరోగా చేశారు. అందులో 100 రోజులు కాదు 1000 రోజులు ఆడిన సినిమాలు ఉన్నాయి. ఎవరైనా ఒక జానర్ లో సక్సెస్ అవుతారు. కానీ అన్ని జానర్స్ లో సినిమాలు తీసి తనదైన ముద్ర వేసిన కథానాయకుడు మన బాలయ్య. పౌరాణికం, జానపదం, చారిత్రకం, ఆధ్యాత్మికం, సోషియో ఫాంటసీ, బయోపిక్, సైన్స్ ఫిక్షన్.. ఇలా పాత్ర ఏదైనా దానికి జీవం పోయటం బాలయ్య కే సాధ్యం. గౌతమీ పుత్రశాతకర్ణిగా మీసం మెలేసినా బాలయ్యే.... అఖండగా గర్జించినా బాలయ్యే.

ఆయన నిర్మాతల హీరో, దర్శకుల హీరో, అభిమానుల హీరో. తన సినిమానే కాదు... సినిమా పరిశ్రమ కూడా బాగుండాలి అని భావించే నిజమైన హీరో. పద్మ భూషణ్ అవార్డుతో మన బాలయ్య మరో మెట్టు ఎక్కారు. కంగ్రాట్స్ బాల మావయ్యా అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

### తెలుగు ప్రజలందరికీ గర్వకారణం: మంత్రి అచ్చెన్న



ప్రముఖ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు కేంద్ర ప్రభుత్వం పద్మ భూషణ్ పురస్కారం ప్రకటించిన సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నందమూరి బాలకృష్ణ సినీ రంగంలో చేసిన అద్భుతమైన కృషి, ప్రజాసేవలో చూపిన నిబద్ధతకు గుర్తింపుగా ఈ అత్యున్నత సత్కారం లభించడం చాలా గర్వకారణం. ఆయనకు ఈ గౌరవం దక్కడం తెలుగు ప్రజలందరికీ గర్వకారణమని మంత్రి అచ్చెన్నాయుడు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంలో బాలకృష్ణ భవిష్యత్తు మరింత విజయవంతం కావాలని, ఆయన మరిన్ని పురస్కారాలు అందుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆకాంక్షించారు.

### ప్రజాసేవలో నిబద్ధతకు గుర్తింపు: మంత్రి ఆనం



పద్మ భూషణ్ పురస్కారం ప్రకటించిన సందర్భంగా నందమూరి బాలకృష్ణకు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. నందమూరి బాలకృష్ణ సినీ రంగంలో చేసిన అద్భుతమైన కృషి, ప్రజాసేవలో చూపిన నిబద్ధతకు గుర్తింపుగా ఈ అత్యున్నత సత్కారం లభించడం చాలా గర్వకారణం. ఆయనకు ఈ గౌరవం దక్కడం తెలుగు ప్రజలందరికీ గర్వకారణమని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

### మరెన్నో పురస్కారాలు అందుకోవాలి: మంత్రి కొల్లు రవీంద్ర



సినీ నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్ ప్రకటనపై రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర హర్షం వ్యక్తం చేశారు. కళల విభాగంలో బాలకృష్ణకు పద్మభూషణ్ ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. కళల పట్ల బాలకృష్ణకు ఉన్న మక్కువ, సంస్కృతి పట్ల ఉన్న ప్రేమే పద్మ అవార్డు వరకు తీసుకొచ్చిందని అన్నారు. ఇలాంటి మరెన్నో పురస్కారాలు అందుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.

# మీ జీవిత ప్రయాణం మాకు నిత్య స్ఫూర్తి

## తెలుగు పద్మాలకు మంత్రి లోకేష్ అభినందనలు

అమరావతి (చైతన్యరథం): పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మశ్రీ అవార్డులు అందుకున్న తెలుగుజాతి ముద్దుబిడ్డలకు విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలియజేశారు. వివిధ రంగాల్లో విశిష్ట కృషి చేసి ఎంతోమందికి దిక్సూచిగా నిలిచిన మీ జీవిత ప్రయాణం మాకు నిత్య స్ఫూర్తి. దువ్వూరి నాగేశ్వర్‌రెడ్డికి పద్మ విభూషణ్(వైద్యం), నందమూరి బాలకృష్ణకి పద్మభూషణ్ (కళలు), మందకృష్ణ మాదిగకి పద్మశ్రీ(ప్రజావ్యవహారాలు), మిరియాల అప్పారావుకి పద్మశ్రీ (కళలు), కె.ఎల్.కృష్ణయ్యకి పద్మశ్రీ (సాహిత్యం), మాడుగుల నాగఫణిశర్మకి పద్మశ్రీ (కళలు) అవార్డులు దక్కడం తెలుగువారిగా మనకు గర్వకారణం. వీరు చేసిన సేవలను గుర్తించి దేశంలోనే అత్యున్నత అవార్డులకు ఎంపిక చేసిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోదీకి మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# విరబూసిన తెలుగు 'పద్మా'లు!


నందమూరి బాలకృష్ణ, దువ్వూరు నాగేశ్వర్ రెడ్డి

ఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం 'పద్మ' పురస్కారాలను ప్రకటించింది. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించినవారిని ఈ ప్రతిష్టాత్మక అవార్డులకు ఎంపిక చేసింది. ఏడుగురిని పద్మ విభూషణ్, 19 మందిని పద్మ భూషణ్, 113 మందిని పద్మ శ్రీ పురస్కారాలకు ఎంపిక చేసింది. ఏపీ నుంచి కళల విభాగంలో సినీనటుడు బాలకృష్ణ, వైద్య విభాగంలో దువ్వూరు నాగేశ్వర్ రెడ్డిని పద్మభూషణ్ పురస్కారాలు వరించాయి. వీరితో పాటు మరికొందరు పద్మ అవార్డులకు ఎంపికయ్యారు.


పద్మశ్రీలు వీరే..

కేఎల్ కృష్ణ – విద్యా సాహిత్యం (ఏపీ), మాడుగుల నాగఫణిశర్మ –కళా రంగం (ఏపీ), మంద కృష్ణ మాదిగ –ప్రజా వ్యవహారాలు (తెలంగాణ), మిరియాల అప్పారావు (మరణానంతరం)– కళారంగం (ఏపీ), వి రాఘవేంద్రాచార్య పంచముఖి– సాహిత్యం, విద్య (ఏపీ)


మంద కృష్ణ మాదిగ


మిరియాల అప్పారావు,


వి రాఘవేంద్రాచార్య పంచముఖి


మాడుగుల నాగఫణిశర్మ,



# ఖతార్‌లో నారా లోకేష్ జన్మదిన వేడుకలు

- భారీగా పాల్గొన్న టీడీపీ నాయకులు, అభిమానులు
- నాయకుడై నడిపిస్తున్న యువనేతకు శుభాకాంక్షలు
- ప్రవాసాంధ్రులు ఆయనతో కలిసి నడుద్దామని ప్రతిజ్ఞ

ఖతార్: యువనేత నారా లోకేష్ జన్మదినం సందర్భంగా దోహా, ఖతార్‌లలో ప్రవా స నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. పార్టీ శ్రేణులు, అభిమానులు భారీగా హాజరై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్ కట్ చేశారు. ప్రజలకు అండగా ఉంటూ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న లోకేష్‌ను ప్రశంసిస్తూ.. తెలుగు ప్రజల శ్రేయస్సు కోసం ప్రతి ప్రవాసాంధ్రుడు ఆయనతో కలిసి ముందుకుసాగడానికి సిద్ధమని ప్రతిజ్ఞ చేశారు. దావోస్‌లోని ప్రపంచ ఆర్థిక వేదిక సమావేశాల్లో పాల్గొని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం పెట్టుబడులను ఆకర్షించడానికి చేస్తున్న కృషిని కొనియాడారు. పుట్టిన రోజు కూడా విశ్రాంతి తీసుకోకుండా ప్రజల శ్రేయస్సు కోసం కృషి చేయడం తెలుగు ప్రజలకు ఆయన ఇచ్చే స్పష్టమైన సందేశం అని చెప్పుకొచ్చారు. ఆయన నేతృత్వంలో పార్టీ సభ్య త్వం కోటి మందికి పైగా చేరడం ఒక చరిత్ర అని గుర్తుచేశారు. లోకేష్ సృజనాత్మక దృక్పథం కారణంగానే పెద్దఎత్తున సభ్యత్వాలు నమోదై కార్యక్రమం ఇంతటి విజయం సాధించిందని..ఇది పార్టీకి బలాన్ని నింపడమే కాకుండా కార్యకర్తలకు కొత్త ఉత్సా హాన్ని కలిగించిందని చెప్పుకొచ్చారు. కార్యకర్తలకు ఆర్థిక భరోసాను కల్పిస్తూ రూ.5 లక్షల ప్రమాద బీమా ఇవ్వడం వారి భద్రతపై లోకేష్‌కున్న శ్రద్ధకు నిదర్శనమని పేర్కొన్నారు. లోకేష్ ఐటీ, డిజిటల్ రంగాల అభివృద్ధికి నూతన దిశలు చూపించారు. విద్య, స్టార్టప్‌లు, టెక్నాలజీ రంగాల్లో ఆయన చేస్తున్న కృషి ఆంధ్రప్రదేశ్‌ను దేశవ్యాప్తంగా ఒక డిజిటల్ మోడల్‌గా నిలబెడుతుందనడంలో సందేహం లేదు. యువగళం పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన అన్ని హామీలు నెరవేరుస్తూ ముందుకు నడుస్తున్నారని ప్రశంసించారు. రెడ్ డైరీ అంటే వైసీపీ నాయకులు తప్పుడు కోణాన్ని ఆవిష్కరిస్తున్నారని, నిజానికి రెడ్ డైరీ లక్ష్యం అధికారాన్ని అడ్డుపెట్టుకుని తప్పులు చేసిన వారిని చట్టపరంగా శిక్షించడం మాత్ర మేనని, కక్ష సాధింపు కాదని వివరించారు. లోకేష్ నాయకత్వం ప్రజల జీవితాల్లో మార్పునకు మార్గం చూపుతుందని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్యక్రమాన్ని ముగించారు.

# కార్యకర్తలకు రుణపడి ఉంటాం

- ఐదేళ్ల పోరాటంలో ప్రాణాలు పణంగా పెట్టారు
- చంద్రబాబు కుటుంబం అంటే కార్యకర్తలే
- బెంగుళూరు టీడీపీ ఫోరం సేవలు వెలకట్టలేనివి
- సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలి
- సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక పండుగలు
- మరోసారి పండగ చేసుకున్న అనుభూతి కలిగింది
- బెంగళూరు సంక్రాంతి సంబరాల్లో నారా భువనేశ్వరి



బెంగుళూరు (చైతన్యరథం): పండుగలు మనుషుల మధ్య అనుబంధాలను బలోపే తం చేస్తాయి..సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పడతాయని సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి పేర్కొన్నారు. తమ కుటుంబానికి సంక్రాంతి పండుగ చాలా ప్రత్యేకమని చెప్పారు. బెంగుళూరు టీడీపీ ఫోరం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడారు. పండుగలు అంటే ఒక సంతోషం. పేద, ధనిక తేడా లేకుండా కుటుంబసభ్యులు, బంధుమిత్రులతో కలిసి సంతోషంగా జరుపుకుంటాం. మన సంస్కృతి, సంప్రదాయాలకు పండుగలు ప్రతీ కగా నిలుస్తాయన్నారు. నేను ఈ తరం వారిని కోరేది ఒకటే. ప్రతిఒక్కరూ మన పెద్దలు ఏర్పాటు చేసిన సంప్రదాయాలను గౌరవించాలి. ప్రపంచంలో ఎక్కడ ఉన్నా మన



మూలా లు, ఆచారాలను మర్చిపోకూడదు. సంక్రాంతి పండుగ మాకు ఎప్పుడూ ప్రత్యేకమే. సంక్రాంతి అంటే చాలు మాకు కుప్పం గుర్తొచ్చే స్తుంది. గత 25 ఏళ్లుగా మా అత్తగారి ఊరిలో సంక్రాంతి వేడుకలు జరుపు కుంటున్నాం. కుటుంబసభ్యులమంతా కలుస్తాం. ఆ మూడురోజులు సరద ాగా గడుపుతాం. ఊరిలో జరిగే సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొం టాం. గ్రామ దేవతకు పూజలు చేసి మొక్కులు చెల్లించుకుంటామని చెప్పారు.

## నిత్యం ప్రజల కోసం తపించే వ్యక్తి చంద్రబాబు

చంద్రబాబు కుటుంబం అంటే తెలుగుదేశం కార్యకర్తలే. ఆయన ఎప్పుడూ ప్రజలకు మేలు చేయడం గురించే ఆలోచిస్తారు. నాడు చంద్రబాబు ఐటీకి ప్రాధాన్యత ఇచ్చి లక్ష లాదిమంది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడం నాకెంతో సంతోషానిచ్చింది. చంద్ర బాబు అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా ప్రపంచంలోని తెలుగువారంతా ఏకమై మద్దతు తెలిపారు. నేను నిజం గెలవాలి కార్యక్రమం చేపట్టినప్పుడు టీడీపీ కార్య కర్తలు, ముఖ్యంగా మహిళా లోకం నా వెంట నడిచింది..అండగా నిలబ డింది. గత ఐదేళ్లలో టీడీపీ కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయినా ఎక్కడా ధైర్యం కోల్పోకుండా ప్రాణాలు పణంగా పెట్టి పార్టీని గెలిపించారు. నాడు బ్రిటీష్ వారితో పోరాడి ప్రజలు స్వాతంత్ర్యం ఎలా సాధించారో అదేవిధంగా గత ఐదేళ్ల పాలనలో ఇబ్బందులు పడ్డ ప్రజ లు అదేస్థాయిలో పోరాడి ఎన్డీఏ కూటమికి పట్టం కట్టారు.

## బెంగుళూరు టీడీపీ ఫోరంను అభినందిస్తున్నా

బెంగుళూరు టీడీపీ ఫోరంను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. బెంగుళూరు టీడీపీ ఫోరం ఆధ్వర్యంలో గత పదేళ్లుగా సంక్రాంతి వేడుకలు నిర్వహిస్తున్నందుకు అభినందన లు. పార్టీ బలోపేతానికి మీరు చేస్తున్న కృషి వెలకట్టలేనిది. తెలుగువారికే కాకుండా, రక్తదానం ఇతర సేవా కార్యక్రమాలు, ఎన్నికల సమయంలో పార్టీకి అండగా నిలుస్తూ మీరు చేస్తున్న సేవా కార్యక్రమాలను ఇదే స్ఫూర్తితో మరింత ముందుకు తీసుకెళ్లాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ సంబరాల్లో పాల్గొనడం మరో సారి కుటుంబంతో కలిసి పండగ చేసుకున్న అనుభూతి కలిగింది. ఇటువంటి సేవా కార్యక్రమాలు, సాంస్కృతిక వేడుకలు మరింత విస్తరించి తెలుగువారి గౌరవాన్ని ఎల్లప్పు డూ నిలబెట్టుకోవాలని కోరారు. అంతకుముందు భోగి మంటలు, పొంగళ్లు, గంగిరెద్దుల ఆటలు, పాటలు, సాం స్కృతిక కార్యక్రమాలు, సంప్రదాయ భోజనాలు, పల్లె సంక్రాంతి జ్ఞాపకాలను తలపిస్తూ ఎంతో అద్భుతంగా నిర్వహించారు. ఈ సంక్రాంతి వేడుకల్లో టీడీపీ చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, టీడీపీ కల్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలి నేని సురేంద్రబాబు, టీడీపీ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ సహా పలువురు నేతలు పాల్గొన్నారు.










## గన్నవరం విమానాశ్రయంలో

# మంత్రి లోకేష్‌కు ఘనస్వాగతం

గన్నవరం (చైతన్యరథం): దావోస్ పర్యటన ముగించుకుని వచ్చిన రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ గన్నవరం విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. దావోస్‌లో నాలుగు రోజులపాటు జరిగిన వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో ఏపీలో పెట్టుబడులకు ఉన్న సానుకూల వాతావరణం గురించి వివరించేందుకు పలు సంసంస్థల అధినేతలు, సీఈఓలతో విస్తృతంగా భేటీలు జరిపిన మంత్రి లోకేష్ శుక్రవారం అర్ధరాత్రి 1.35 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. గన్నవరం విమానాశ్రయం వద్ద తెలుగుదేశం పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున లోకేష్‌కు ఘన స్వాగతం పలికారు. యువతకు ఉద్యోగాల కల్పన, పెట్టుబడుల ఆకర్షణ లక్ష్యంగా దావోస్ వేదికగా బ్రాండ్ ఏపీని ప్రమోట్ చేసి రాష్ట్రానికి తిరిగి వచ్చిన మంత్రి లోకేష్‌కు అభినందనలు తెలిపారు.





















## మంత్రి ఆనం గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు



అమరావతి (చైతన్యరథం): గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య భారతావనికి దశ, దిశ చూపిన రాజ్యాంగం అమలులోకి వచ్చిన మహోన్నతమైన రోజు. దేశానికి స్వాతంత్ర్యమెంత అవసరమో ప్రజలు స్వేచ్ఛగా బతకడానికి రాజ్యాంగం కూడా అంతే ముఖ్యం. సర్వసత్తాక సామ్యవాద లౌకిక గణతంత్ర రాజ్యంగా ఆవిర్భవించి నేటికి సరిగ్గా 75 ఏళ్లు పూర్తి చేసుకుని 76వ సంవత్సరంలో అడుగు పెడుతున్నాం. కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా అందుతున్నాయంటే అది రాజ్యాంగం మనకు కల్పించిన అవకాశం వల్లనే అని పేర్కొన్నారు. విధులను పాటిస్తూ, హక్కులను అనుభవిస్తూ దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. భారతావనికి మహనీయులు అందించిన త్యాగాలు భవిష్యత్తు తరాలకు తెలియజెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలోనే అత్యంత బలమైన రాజ్యాంగాన్ని మనకు అందించిన అంబేద్కర్‌ను యావత్ జాతి మననం చేసుకోవాల్సిన అవసరం ఉంది. రాజ్యాంగ ఫలాలు అట్టడుగున ఉన్న వారికి అందించటానికి, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు.

### సీఎం చంద్రబాబు చేతులమీదుగా..

## 1న హౌసింగ్ లబ్ధిదారులకు ఇళ్ల తాళాలు అందచేత

- మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడి
- ఇళ్ల స్థలాల పంపిణీకి త్వరలో విధి,విధానాలు
- గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు
- ఉపాధి పథకం ద్వారా హౌసింగ్‌లో 7 కోట్ల పనిదినాలు కల్పన
- 2014-19 మధ్య ఇళ్లు పూర్తి చేసుకున్న లబ్ధిదారులందరికీ బిల్లులు చెల్లిస్తాం

విజయవాడ (చైతన్యరథం): పశ్చిమగోదావరి జిల్లా తణుకు నియోజకవర్గంలోని తేతలిలో ఫిబ్రవరి 1న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ఇళ్ల లబ్ధిదారులకు ఇళ్ల తాళాలు అందించే కార్యక్రమం లాంఛనంగా ప్రారంభిస్తామని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. అదే రోజు రాష్ట్ర వ్యాప్తంగా పూర్తయిన 1.14 లక్షల ఇళ్ల తాళాలను ఆయా నియోజకవర్గాల్లో శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు ఇళ్ల లబ్ధిదారులకు అందచేస్తారని వివరించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. విజయవాడలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశమందిరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ సొంత ఇల్లు కలిగి ఉండాలన్నదే సీఎం చంద్రబాబు ఆకాంక్ష అని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ తీరుతో పేదలకు ఇళ్లు అందించే పథకం కుంటుపడిందని, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా మళ్లీ గాడిలో పెట్టి అర్హులందరికీ ఇళ్లు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కేంద్రం నుంచి వచ్చిన రూ. 4,500 కోట్ల నిధులను గత ప్రభుత్వం పక్కదారి పట్టించడంతో ఇబ్బందులు తలెత్తాయన్నారు. గత ప్రభుత్వ నిర్వాకంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కుదేలైనప్పటికీ పేదలకు ఇళ్లు అందించాలన్న ఏకైక లక్ష్యంతో సీఎం చంద్రబాబు రూ.502 కోట్లు కేటాయించి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయించారన్నారు. 2024 డిసెంబర్‌తోనే పీఎంఏవై 1.0 గడవు ముగిసినప్పటికీ సీఎం చంద్రబాబు కృషితో 2025 డిసెంబర్ వరకు కేంద్ర ప్రభుత్వం పొడిగించిందన్నారు. దీంతో పేదల ఇళ్లుత్వరగా పూర్తి చేయాలని హౌసింగ్ అధికారులకు, సిబ్బందికి ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు.

### డిసెంబర్‌లోగా 7 లక్షల ఇళ్ల నిర్మాణం

రాష్ట్రంలో అక్కడక్కడా ఇసుక కొరత సమస్య ఉందని గుర్తించి ప్రభుత్వం రూ.5.19 కోట్లు తక్షణం కేటాయించి ఉచిత ఇసుక అందించే ఏర్పాట్లు చేసిందన్నారు. దీంతో పేదల ఇళ్ల నిర్మాణాల్లో ప్రగతి కనిపించిందన్నారు. పేదల ఇళ్ల నిర్మాణం కేవలం సంక్షేమం మాత్రమే కాదని రాష్ట్ర పురోగతికి కూడా కీలకమని పేర్కొన్నారు. పీఎంఏవై పథకం లో భాగంగా 7 లక్షల ఇళ్లను



ఈ ఏడాది డిసెంబర్‌కు పూర్తి చేయాలన్న లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఒక్కో ఇంటికి ఉపాధి పథకంలో భాగంగా 90 నుంచి 100 రోజులు పనిదినాలు ఉన్నందున, మొత్తం 7 కోట్ల పనిదినాలు వస్తాయి. దీంతో రూ. 2100 కోట్లు ఎంజీఎన్ఆర్ఈజీఎస్ ద్వారా ఆదాయం చేకూరుతుందన్నారు. ఆ మొత్తంలో 40 శాతం మెటీరీయల్ కాంపొనెంట్ కింద వాడుకున్నట్లయితే మౌలిక వసతుల కల్పనకు ఉపయోగించుకోవచ్చని తెలిపారు. అంతేకాకుండా జీఎస్టీ రూపంలో కూడా రాష్ట్రానికి ఆదాయం వస్తుందని మంత్రి వివరించారు.

### ఇళ్లస్థలాలపై కమిటీలు

రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఇళ్ల స్థలాలకు అందించడానికి ఇప్పటికే క్యాబినేట్ ఆమోదం తెలిపిందన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు అందించడానికి విధి విధానాలు రూపొందించడానికి రాష్ట్ర స్థాయిలో రెవిన్యూశాఖ మంత్రి ఆధ్వర్యంలో ఒక కమిటీ, జిల్లాల్లో కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీలు ఏర్పాటు చేయనున్నామన్నారు. 2014-19 సమయంలో ఎన్టీఆర్ హౌసింగ్ పథకంలో ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు గత ప్రభుత్వం కేవలం రాజకీయ కక్షతో బిల్లులు ఎగ్గొట్టిందన్నారు. వారికి న్యాయం చేయడానికి సుమారు రూ. 900 కోట్లు ఇవ్వడానికి ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. నెలరోజుల్లో రూ.40 కోట్లు విడుదల చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. యూనిట్ కాస్ట్‌ను కూడా పెంచాలన్న ఆలోచనతో సీఎం చంద్రబాబు కసరత్తు చేస్తున్నారన్నారు. గత టీడీపీ పాలనలో మాదిరిగానే ఇళ్లు నిర్మించుకునే ఎస్సీలకు రూ. 50వేలు, ఎస్టీలకు రూ. 75వేలు అదనంగా ఇచ్చేందుకు త్వరలోనే ఆదేశాలు ఇవ్వనున్నట్లు మంత్రి పార్థసారథి తెలిపారు.



## సుస్థిర పర్యాటక అభివృద్ధి దిశగా అడుగులు

**- మంత్రి కందుల దుర్గేష్ జాతీయ పర్యాటక దినోత్సవ శుభాకాంక్షలు**

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో సుస్థిర పర్యాటక అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. జనవరి 25న జాతీయ పర్యాటక దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ శనివారం మంత్రి పత్రికా ప్రకటన విడుదల చేశారు. స్థిరమైన పద్ధతులను ప్రోత్సహించడం, ఉద్యోగాల కల్పన ద్వారా ఆర్థిక అభివృద్ధి జరుగుతుందని, తద్వారా పర్యాటకరంగంలో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు కూటమి ప్రభుత్వం శాయశక్తులా కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. శాంతియుత, బాధ్యతాయుత పర్యాటకం నినాదంతో ఇటీవల ప్రపంచ పర్యాటక దినోత్సవం జరుపుకున్నామని, ప్రస్తుతం 'సమ్మిళిత, సమగ్రవృద్ధి దిశగా పర్యాటకం' నినాదంతో జాతీయ పర్యాటక దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూరేలా ఆర్థిక వృద్ధిని పెంపొందించడంలో పర్యాటక రంగం పాత్రను సమర్థవంతంగా నిర్వహించేందుకు కృత నిశ్చయంతో ఉన్నామన్నారు. పర్యాటకంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ వహించారని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. ఇటీవలే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యాటక రంగానికి పరిశ్రమ హెూదా కల్పించారని తదనుగుణంగా నూతన పర్యాటక పాలసీ 2024-29 విడుదల చేశామని గుర్తు చేశారు. ఇప్పటికే విజయవాడలో నిర్వహించిన టూరిజం సమ్మిట్ ద్వారా పెట్టుబడిదారులతో సమావేశమై ప్రతిపాదనలు స్వీకరించామన్నారు. త్వరలోనే విశాఖపట్నం, తిరుపతిలోనూ టూరిజం సమ్మిట్లు నిర్వహిస్తామని తెలిపారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ సహకారంతో అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టులకు నిధులు మంజూరు అయ్యాయని, పనులు కూడా ప్రారంభమయ్యాయని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ తెలిపారు.

# ఖూనీకోరు కుటుంబం, జిత్తులమారి రాజకీయం

### *విజయసాయిపై విరుచుకుపడిన మాజీమంత్రి సోమిరెడ్డి*

నెల్లూరు, (చైతన్యరథం) : మాజీమంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి మరోసారి విజయసాయిరెడ్డిపై విరుచుకుపడ్డారు. విజయసాయి రాజీనామా నేపథ్యంలో ఆయన శనివారం మీడియాతో మాట్లాడారు. సొంత చిన్నాయనను చంపి జైలుకెళ్లిన చరిత్ర విజయసాయి రెడ్డి కుటుంబానిదన్నారు. రాజీనామా పేరుతో విజయసాయిరెడ్డి వేస్తున్న ఎత్తులు, పైఎత్తులు, నక్కజిత్తులు ప్రజలు చూస్తూనే ఉన్నారన్నారు. కాంగ్రెస్, వైసీపీలకు వ్యతిరేకంగా పోరాడే తనపై కక్షగట్టి, కాకాణి గోవర్ధన్‌రెడ్డితో కలిసి కుట్రలు చేసిన దుర్మార్గుడు విజయసాయిరెడ్డి అని ధ్వజమెత్తారు. తన కుమారుడికి, కుటుంబానికి సూట్ కేస్ కంపెనీలు, అక్రమ ఆస్తులన్నాయని, మనీ లాండరింగ్ చేశామని ఢిల్లీలో పలుకుబడి ఉపయోగించి ఈడీ, ఆర్వోసీ, ఐటీలకు ఫిర్యాదు చేశాడని సోమిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

విజయసాయి రెడ్డి ఒత్తిడితో సాగిన విచారణలతో తన కుమారుడు సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రెండేళ్ల పాటు మానసికంగా నలిగిపోయాడన్నారు. సమగ్ర విచారణ జరిపిన ఆయా సంస్థలు, అధికారులు తమ ఆర్థిక పరిస్థితి చూసి సానుభూతి చూపించి కేసులు మూసేసారన్నారు. తమ ఊరు అల్లీపురం అయితే కొంచెం దూరంలోనే విజయసాయిరెడ్డి ఊరు తాళ్లపూడి ఉంటుందన్నారు. తాతలు, తండ్రులు ఇచ్చిన ఆస్తులను తమ కుటుంబం రాజకీయాల కోసం అమ్ముకున్నదన్నారు. తమ సొంత భూములను స్కూళ్లు, ఆస్పత్రులు, పేదల ఇళ్ల కోసం ఉచితంగా ఇచ్చామన్నారు. ప్రస్తుతం వాటి విలువ కోట్లాది రూపాయలు ఉంటుందన్నారు. విజయసాయి రెడ్డి చరిత్ర ఏంటో తెలిస్తే ముక్కున వేలేసుకుంటారన్నారు. అయన తండ్రి, పినతండ్రి కలిసి వాళ్ల చిన్న నాయనను హత్యచేసి జైలుపాలయ్యారన్నారు. తమ పెదనాయన ఆదినారాయణ రెడ్డి స్వాతంత్ర్య పోరాటంలో జైలుకెళితే, విజయసాయిరెడ్డి నాయన, చిన్నాయన మర్డర్ కేసులో ఊచలు లెక్కపెట్టి వచ్చారన్నారు. ఎన్టీఆర్ కుమార్తె పురంధేశ్వరి గురించి విజయసాయిరెడ్డి గతంలో చాలా దుర్మార్గమైన భాష ప్రయోగించారన్నారు. ఆ దుర్మార్గంపై ప్రశ్నించిన తనకు రూ.5 కోట్లకు పరువు నష్టం దావా నోటీసు పంపాడన్నారు. ఆ నోటీసును తానేమీ లెక్క చేయలేదన్నారు. ఏం చేసుకుంటావో చేసుకోమని నోటీసును చెత్తబుట్టలో పడేశానన్నారు. మెతకవారితో ముందుకు సాగే చాలా మంచివారైన ఉత్తరాంధ్ర ప్రజలపైనా పెత్తనం చేసి ఆ ప్రాంతాన్ని సర్వనాశనం చేశాడని సోమిరెడ్డి ధ్వజమెత్తారు. నెల్లూరు జిల్లా తాళ్లపూడికి చెందిన విజయసాయిరెడ్డికి ఉత్తరాంధ్రతో ఏం సంబంధమని ప్రశ్నించారు. నెల్లూరుకే చెందిన ఆయన వియ్యంకుడి పెత్తనం ఉత్తరాంధ్రలో ఏమిటని సోమిరెడ్డి నిలదీశారు. ఇద్దరూ కలిసి ఉత్తరాంధ్ర ప్రాంతంలో వేల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. క్రూరమృగం కూడా ప్రవర్తించని విధంగా విజయసాయిరెడ్డి కర్కశంగా వ్యవహరించాడన్నారు. ఏ కారణం లేకుండా చంద్రబాబు నాయుడిని జైలుకు పంపించారని వాపోయారు. 2029 ఎన్నికల నాటికి చంద్రబాబు



నాయుడు ప్రాణాలతో ఉండకూడదని కోరుకున్న దుర్మార్గమైన వ్యక్తి విజయసాయిరెడ్డి అన్నారు. ముసలి నక్కగా మారిన విజయసాయిరెడ్డి ఏ పార్టీలో అయినా చేర వచ్చున్నారు. ఎవరి కాళ్లు అయినా పట్టుకోవచ్చున్నారు.

# రూ.300 కోట్ల స్థలానికి అక్రమ రిజిస్ట్రేషన్లు

- నాల్గో తరగతి ఉద్యోగుల సొసైటీలో అక్రమాలు
- అక్రమార్కులతో అధికారులు కుమ్మక్కై నిర్వాకం
- విచారణ జరిపించాలని ప్రజావినతుల్లో ఫిర్యాదు
- అర్జీలు స్వీకరించిన మంత్రి డోలా, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే





అమరావతి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం జరిగిన ప్రజా వినతుల కార్యక్రమంలో మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి, ఎమ్మెల్సీ దువ్వా రపు రామారావు, ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అర్జీలు స్వీకరించారు. వివిధ సమ స్యలపై వచ్చిన ప్రజలు తమ గోడు చెప్పుకుంటూ న్యాయం చేయాలని విన్నవించు కున్నారు.

– కర్నూలు జిల్లా నాలుగో తరగతి ఉద్యోగుల కో–ఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్‌కు చెందిన రూ.300కోట్ల విలువైన స్థలాన్ని అధి కారులు, అక్రమార్కులతో కుమ్మక్కై అక్రమ రిజిస్ట్రేషన్ చేసి డబ్బు కొట్టేస్తు న్నారని ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర సంక్షేమ సంఘం సభ్యులు సి.హెచ్.నాగన్న ఫిర్యా దు చేశారు. దీనిపై విచారించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరాడు.

– అప్పులు చేసి రోడ్ల పనులు చేసిన టీడీపీ సానుభూతిపరుడినైన తనను గత ప్రభుత్వంలో వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు, నాటి నియోజకవర్గ ఎమ్మెల్యేలు తాను చేసిన పనికి బిల్లులు రాకుండా అడ్డుకున్నారని అల్లూరి జిల్లా ఎటపాక మండలం గన్నేరు కొయ్యపాడు గ్రామానికి చెందిన కొప్పుల రామచంద్రరావు ఫిర్యాదు చేశాడు. అప్పులు ఇచ్చిన వారు ఇంటిపైకి వస్తున్నారని.. బిల్లులు వచ్చేలా చర్యలు తీసుకుని ఆదుకోవాలని కోరారు. లేదంటే తనకు ఆత్మహత్యే శరణ్యమని నేతల ముందు వాపోయాడు.

– ప్రకాశం జిల్లా ఒంగోలు సహకార బ్యాంకులో 2019 –2024 మధ్య వైసీపీ పాల కవర్గంలో జరిగిన అవినీతిపై విచారణ జరిపి దోపిడీని బయటపెట్టాలని బాపట్ల జిల్లా ఇంకొల్లుకు చెందిన కె.వెంకటేష్ వినతిపత్రం అందజేశాడు.

– పొదుపు గ్రూపులో వీఓఏగా పనిచేస్తున్న తనను కొంతకాలంగా పాపనబోయిన మల్లిఖార్జునరెడ్డి కోరిక తీర్చాలని లైంగికంగా వేధిస్తున్నాడని నెల్లూరు జిల్లా దగదర్తి మండలానికి చెందిన ఓ మహిళ గోడు వెళ్లబోసుకుంది. లేదంటే తన ఉద్యోగం తీయిస్తా నని బెదిరిస్తున్నాడని మంత్రికి ఫిర్యాదు చేసింది.

– దివ్యాంగుడినైన తనపై కబ్జాదారులు దాడి చేసి తన ఇంటిని, స్థలాన్ని కబ్జా చేసి తన భార్య, బిడ్డలను రోడ్డుపైకి నెట్టారని కోనసీమ జిల్లా ఆలమూరు మండలం మడికి గ్రామానికి చెందిన మామిడిశెట్టి వెంకటరమణారావు ఆవేదన వ్యక్తం చేశాడు. గత ప్రభు త్వంలో జరిగిన ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని...దయచేసి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశాడు.

– తమ భూమిని కాకర్ల చిన మాలకొండయ్య అనే వ్యక్తి కాకర్ల సత్యం అనే వ్యక్తికి అక్రమంగా అమ్మాడని ప్రకాశం జిల్లా కనిగిరి మండలానికి చెందిన కాకర్ల శ్రీనివాసులు ఫిర్యాదు చేశాడు. అధికారులు విచారించి న్యాయం చేయాలని వేడుకున్నాడు.

– విజయనగరం జిల్లా రేగిడి ఆముదాలవలస మండలం సరసనపల్లి గ్రామంలో తన తల్లి పేరుపై ఉన్న భూమిని వీఆర్వో మరొకరి పేరుపై అక్రమంగా మార్చారని దీనిపై విచారించి అక్రమ భూ మార్పులపై చర్యలు తీసుకోవాలని బాధితుడు అభ్యర్థించాడు.

– గత ప్రభుత్వం చేపట్టిన రీసర్వేలో తమకు అన్యాయం జరిగిందని కర్నూలు జిల్లా నందవరం మండలం మిట్టసోమపురం గ్రామానికి చెందిన ఈడిగ ఉరుకుందు వినతి పత్రం అందజేశాడు. అసలు భూమి 9.78 సెంట్లు అయితే రీసర్వేలో దాన్ని తగ్గించి 6.50 సెంట్లుగా మార్చారని వివరించాడు. తగ్గించిన భూమిని ఎక్కించి తమ సమస్యను పరిష్కరించాలని వేడుకున్నారు.

– కిరణ్ అనే వ్యక్తి తన బంగారు గాజును దొంగిలించాడని ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీం పట్నం గొల్లపూడికి చెదిన జెట్టి జయలక్ష్మి ఫిర్యాదు చేసింది. బంగారు గాజు ఇప్పించాలని పోలీసులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోవడం లేదని తెలిపింది.

– ఏపీ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో వర్క్ ఇన్‌స్పె క్టర్‌గా పనిచేసి రిటైర్డ్ అయిన తనకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకపోవడంతో ఇబ్బంది పడుతున్నానని ఎన్టీఆర్ జిల్లా విజయవాడకు చెందిన వెంకటరమణకుమార్ విన్నవించా డు. తనకు రావాల్సిన బకాయిలు ఇప్పించి ఆదుకోవాలని వేడుకున్నాడు.















## రేపటి నుంచి ప్రజావేదిక షెడ్యూల్

### పాల్గొనే మంత్రులు, నాయకుల వివరాలు




అమరావతి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో 27వ తేదీ సోమవారం నుంచి 31వ తేదీ వరకు ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొనే మంత్రులు, నాయకులు, కార్పొరేషన్ల చైర్మన్లకు సంబంధించి షెడ్యూల్‌ను కార్యాలయం ప్రకటించింది. 27న కేంద్రమంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, ఏపీ ఫైబర్‌నెట్ చైర్మన్ జి.వి.రెడ్డి, 28న మంత్రి సవిత, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, 29న మంత్రి అనగాని సత్యప్రసాద్, SEEDAP చైర్మన్ జి.దీపక్‌రెడ్డి, 30న మంత్రి కొండపల్లి శ్రీనివాస్, APCOGF చైర్మన్ గండి బాబ్జి, 31న మంత్రి గుమ్మడి సంధ్యారాణి, APSCPC చైర్మన్ పీతల సుజాత అర్జీలు స్వీకరిస్తారు. పార్టీ శ్రేణులు, ప్రజలకు అందుబా టులో ఉంటారు.

# రాజ్యసభకు విజయసాయి రాజీనామా ఆమోదం



ఢిల్లీ (చైతన్యరథం): వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి రాజీనామాకు ఆమోదం లభించింది. రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖండ్ ఆయన రాజీనామాను ఆమోదించారు. విజయ సాయిరెడ్డి రాజీనామాను ఆమోదించినట్లు పేర్కొంటూ రాజ్యసభ సెక్రటరీ జనరల్ శనివారం బులిటెన్ విడుదల చేశారు. వైసీపీ ముఖ్య నాయకుడు విజయసాయి రెడ్డి తాను రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు శుక్రవారం రాత్రి ఒక ప్రకటన చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆయన శనివారం ఢిల్లీకి వెళ్లి తన రాజీనామా లేఖను రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్‌కు ఇచ్చారు. విజయసాయి తన రాజీనామా లేఖను స్పీకర్ ఫార్మట్‌లో అందజేయడంతో ఆ రాజీనామాను ఉప రాష్ట్రపతి వెంటనే ఆమోదించారు. ఈ మేరకు రాజ్యసభ సెక్రటరీ జనరల్ బులెటిన్ విడుదల చేశారు.

కాగా రాజీనామా చేసిన తరువాత విజయసాయి మీడియాతో మాట్లాడుతూ... పూర్తిగా వ్యక్తిగత కారణాలతోనే తాను రాజీనామా చేశానని అన్నారు. ఇక భవిష్యత్తులో రాజకీయాల గురించి మాట్లాడనని, పూర్తిగా రాజకీయాలకు దూరంగా ఉంటానని తెలిపారు. తనను ఎన్ని ఇబ్బందులు పెట్టినా అప్రూవర్‌గా మారలేదని చెప్పిన విజయసాయి వెన్నుపోటు రాజకీయాలు తనకు తెలియవని పేర్కొన్నారు.

## విజయసాయిరెడ్డి రాజీనామా జగన్నాటమే!

**- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్**



అమరావతి (చైతన్యరథం): కేసుల నుండి తప్పించుకునేందుకు జగన్ రెడ్డితో కలిసి ఆడుతున్న జగన్నాటకంలో విజయసాయిరెడ్డి రాజీనామా కూడా భాగమేనని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ విమర్శించారు. మరావతిలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విజయసాయి రెడ్డి రాజీనామాతో వైసీపీ మునుగుతున్న నావ అనే విషయం స్పష్టమయిందన్నారు. రాబోయే రోజుల్లో వైసీపీ డ్రామా కంపెనీ మూసివేత ఖాయమని జోస్యం చెప్పారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌లపై విజయసాయిరెడ్డి గతంలో చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని రమేష్ డిమాండ్ చేశారు. విజయసాయిరెడ్డి ఉత్తరాంధ్రలో ప్రభుత్వ, ప్రైవేట్ భూములను యథేచ్ఛగా కబ్జా చేశారని విమర్శించారు. జగన్ నాయకత్వంపై ఆ పార్టీ నేతల్లో నమ్మకం నశించిందని, వైసీపీ పూర్తిగా ఖాళీ అవుతుందన్నారు. జగన్, విజయసాయిరెడ్డికి కేసుల భయం పట్టుకుందని రమేష్ విమర్శించారు. జగన్ విధ్వంస పాలనకు జనం గట్టిగా బుద్ధి చెప్పి 11 స్థానాలకు పరిమితం చేసి, కూటమికి 164 స్థానాలు ఇచ్చి చంద్రబాబును తిరిగి ముఖ్యమంత్రిని చేయడంతో రాజధాని అమరావతిలో అభివృద్ధి పనులు పరుగులు తీస్తున్నాయని పాతర్ల రమేష్ పేర్కొన్నారు.

### విజయసాయి చేసిన నేరాలకు

# చట్టం నుంచి తప్పించుకోలేరు

**- టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు**



విశాఖపట్నం (చైతన్యరథం): విజయసాయి రెడ్డి రాజీనామా చేసి బయటకు వెళ్లినా చేసిన ఘోరాలకు చట్టం నుంచి తప్పించుకోలేరని మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. వైసీపీ సీనియర్ నేత, రాజ్యసభ ఎంపీ విజయసాయిరెడ్డి తాను రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు చేసిన ప్రకటన రాష్ట్ర రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. తాజాగా ఎంపీ పదవికి కూడా ఆయన రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో, విజయసాయి రాజీనామా అంశంపై గంటా శ్రీనివాసరావు శనివారం విశాఖలో జరిగిన మీడియా సమావేశంలో స్పందించారు. విజయసాయి హయాంలో విశాఖపట్నం వాసులు పడిన ఇక్కట్లు, జరిగిన విధ్వంసం మర్చిపోలేమని పేర్కొన్నారు. వైసీపీ మునిగిపోయే నావ అని తాను ఎప్పుడో చెప్పానని, ఇప్పుడు అది నిజం అవుతుందని గంటా అన్నారు. విజయసాయిరెడ్డి ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జిగా ఉన్న ఐదేళ్లు.. విశాఖ ప్రజలకు ఒక పీడకల అన్నారు. ఆయన కన్ను పడిన భూములన్నింటినీ కబ్జా చేశారని ధ్వజమెత్తారు. వైజాగ్ ఫైల్స్ పేరుతో గతంలో ఆ వివరాలను బయటపెట్టామన్నారు. విశాఖలో అనేక మందిని బెదిరించి భవనాలు కూల్చివేశారని, భూములు ఆక్రమించుకున్నారని తెలిపారు.

రాష్ట్రంలో జగన్ అక్రమాలు చేస్తే, విశాఖలో అంతకుమించి విజయసాయి అరాచకాలు చేశారన్నారు. ఆయన ట్వీట్ చూస్తుంటే జాలి, నవ్వు, ఆశ్చర్యం వస్తుందన్నారు. ఆయన ద్వారా నష్టపోయిన వారికి ఎవరు న్యాయం చేస్తారని ప్రశ్నించారు. సాయిరెడ్డి విశాఖలో చేసిన దుర్మార్గాలను ప్రజలు మర్చిపోరని అన్నారు. చేసిన తప్పులన్నింటికీ చట్టపరంగా చర్యలు ఉంటాయని.. తప్పించుకోలేరని.. అనుభవించాల్సి వస్తుందని గంటా స్పష్టం చేశారు. వైసీపీ మునుగుతున్న పడవ అని... చివరికి జగన్ తప్పితే ఎవరూ మిగలరని జోస్యం చెప్పారు. జగన్‌కు నీడ లాంటి వ్యక్తి భాగస్వామి.. రాజీనామా చేసి బయటకు వెళు తున్నారంటేనే ఆ పార్టీ పరిస్థితి ఏంటో అర్థం అవుతుందన్నారు. వైసీపీ తాజా పరిస్థితికి విజయసాయిరెడ్డి రాజీనామా ఒక ఉదాహరణగా చెప్పుకొచ్చారు. చివరికి జగన్ ఏకాకిగా మిగిలిపోతారన్నారు. పార్టీ పరిస్థితి ఇలా తయారవ్వడానికి జగన్మోహన్ రెడ్డి వైఖరే కారణమన్నారు. వైసీపీ నిజ స్వరూపం బయటపడిందని.. స్టీల్ ప్లాంట్ ప్యాకేజీ విషయంలో వైసీపీ నేతలు కళ్ళుండి చూడలేని కబోదుల్లాగా వ్యవహరిస్తున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఐదేళ్లలో స్టీల్ ప్లాంట్ విషయంలో వైసీపీ ఏం చేసిందో చెప్పాలన్నారు.

### పారిశ్రామిక వేత్తల్లో పెరిగిన నమ్మకం

దావోస్ పర్యటనలో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ .. పారిశ్రామివేత్తల్లో నమ్మకం పెంచి ఏపీ బ్రాండ్‌ను తిరిగి పునరుద్ధరించారన్నారు. విశాఖకు గూగుల్, టీసీఎస్, సహా మరిన్ని సంస్థలు వస్తున్నాయన్నారు. గతంలో ఏపీకి రావాలంటే భయపడే పరిస్థితి ఉందని.. మళ్లీ ఏపీకి పూర్వ వైభవం వస్తోందన్నారు.

# వంద గొడ్లను తిన్న రాబందు సన్యాసం తీసుకున్న తీరుగా..

**- విజయసాయి డ్రామాలు ప్రజలు నమ్మబోరు**

**- మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజం**




అమరావతి (చైతన్యరథం): వంద గొడ్లను తిన్న రాబందు సన్యాసం తీసుకున్నట్లుగా విజయసాయి రెడ్డి వ్యవహారం ఉందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. శనివారం మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ఐదేళ్లు అధికారాన్ని అడ్డం పెట్టుకుని విజయసాయిరెడ్డి రాష్ట్రాన్ని పీల్చిపిప్పి చేశాడని విమర్శించారు. జగన్ రెడ్డి, విజయసాయిరెడ్డి ఇలాంటి ఎన్ని డ్రామాలాడినా ప్రజలు నమ్మబోరన్నారు. గత ఐదేళ్లు చేసిన అవినీతి, భూ దందాలు ఒక్కొక్కటీ బయటకు వస్తుండటంతోనే విజయసాయి రెడ్డి కొత్త డ్రామాలకు తెరలేపారని దుయ్యబట్టారు. కాకినాడ పోర్టు విషయంలో విజయసాయిరెడ్డి బండారం మొత్తం బయటపడింది. త్వరలోనే విశాఖ కేంద్రంగా చేసిన భూ దోపిడీలన్నీ బయట పెడతాం. అధికారం ఉన్నన్ని రోజులు కన్నూ మిన్నూ తెలియకుండా విర్రవీగారు. ఇప్పుడు తమ బండారం మొత్తం బయటపడుతుండే సరికి రాజీ డ్రామాలు ఆడుతున్నారు. దేశం విడిచి వెళ్తుండడంపై కూడా కేంద్ర నిఘా సంస్థలు దృష్టి పెట్టాలి. చంద్రబాబు, లోకేష్ సహా వారి కుటుంబంపై విజయసాయి రెడ్డి చేసిన వ్యాఖ్యలకు సమాధానం చెప్పాలి. విజయసాయి ప్రయత్నాలన్నీ అవినీతి, దోపిడీ, భూ దందాల కేసుల నుండి తప్పించుకోవడానికే. వైసీపీ అనే మునిగిపోయిన పడవలో ఉండలేక ఒక్కొక్కరూ బయటకొస్తున్నారని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.

# ఓటుహక్కు శక్తిని చాటుదాం



- ప్రజాస్వామ్య వ్యవస్థ ఔన్నత్యాన్ని పెంపొందిద్దాం
- ఓటు విలువ పెంచేలా అవగాహన కార్యక్రమాలు
- సమష్టి కృషితో రాష్ట్రంలో రికార్డు స్థాయికి ఓటర్లు
- సీఎస్ కె.విజయానంద్
- ఓటర్లలో వచ్చిన చైతన్యం ప్రజా విప్లవం: నిమ్మగడ్డ
- జాతీయ ఓటర్ల దినోత్సవంలో పౌరులతో ప్రతిజ్ఞ

విజయవాడ(చైతన్యరథం): దేశ ఉజ్వల భవిష్యత్తు నిర్మాణానికి ఓటుహక్కు వినియో గం ఎంతో ముఖ్యమని.. దేశ పౌరులుగా ప్రతి ఎన్నికల్లోనూ నిబద్ధతతో ఓటుహక్కు విని యోగించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పేర్కొన్నారు. శనివారం నగరంలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో 15వ జాతీయ ఓటర్ల దినోత్స ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా సీఎస్ హాజరుకాగా మాజీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్‌కుమార్ గౌరవ అతిథిగా పాల్గొన్నారు. జాయింట్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఎ.వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయానంద్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ ఏర్పాటైన రోజున 2011 నుంచి ఏటా జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ఓటర్ల కీలక భాగస్వామ్యంపై పెద్ద ఎత్తున అవగాహన కల్పించేందుకు, ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నథింగ్ లైక్ ఓటింగ్.. ఐ ఓట్ ఫర్ ష్యూర్ అనే ఇతివృత్తం తో జరుపుకుంటున్నట్లు వివరించారు. సీఈవో మొదలు క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బం ది, విద్యాసంస్థలు, రాజకీయ పార్టీల భాగస్వామ్యం, ఆన్‌లైన్‌లో తేలిగ్గా దరఖాస్తు చేసు కునే వీలు, సోషల్ మీడియా వేదికల ద్వారా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. వీటి ఫలితంగా 2025, జనవరి 6 నాటికి రాష్ట్రంలో ఓటర్ల సంఖ్య 4.14 కోట్లకు చేరుకోవటాన్ని ప్రశంసించారు. గత ఎన్నికల్లో రికార్డు స్థాయిలో 81 శాతం ఓటింగ్ నమోదుకు సమష్టి కృషి కారణమన్నారు. ఇందులో భాగస్వాములైన ప్రతిఒక్కరినీ అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే చర్యలను అడ్డుకోవడంలో పోలీస్, ఐటీ తదితర శాఖలు చేసిన కృషికి వివిధ గణాంకాలే తార్కాణ మన్నారు. అత్యున్నత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఈసీఐ పాత్ర విశిష్టమైందని పేర్కొ న్నారు. ఓటు అనేది కేవలం హక్కు మాత్రమే కాదని.. ఇది ప్రత్యేక సౌకర్యమని తెలిపా రు. అర్హులైన యువత ఓటరుగా నమోదు చేసుకునేలా ప్రోత్సహించేందుకు ఈ ప్రత్యేక కార్యక్రమం దోహదం చేస్తుందన్నారు. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల పునాదులపై నిర్మితమైన ప్రజాస్వామ్య వ్యవస్థ ఔన్నత్యాన్ని పెంచడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

### ప్రపంచంలోనే భారత ప్రజాస్వామ్యం ఉన్నతమైనది

మాజీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్‌కుమార్ మాట్లాడుతూ ప్రపంచం లోనే భారతదేశంలో ఉన్న ప్రజాస్వామ్యం ఉన్నతమైనదని అన్నారు. ఓటు విలువ నాకు తెలుసు కాబట్టే నా స్వంత గ్రామంలో ఓటుహక్కు కోసం పోరాటం చేశానని గుర్తు చేశారు. ఓటర్లలో వచ్చిన చైతన్యం ప్రజా విప్లవంగా అభివర్ణించవచ్చన్నారు. ఓటుహక్కు సాధారణ హక్కుగా చూడకూడదు..ఓటుహక్కు ఉత్కృష్టమైనది..రాజ్యాంగ హక్కుగా కూడా పరిగణించాలన్నారు. ప్రతిఒక్కరిలో జవాబుదారీ తనం పెరగాలని ఆకాంక్షించా రు. అప్పుడే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. ప్రతిఒక్కరూ కర్మయోగిగా మారాలని కోరారు. ఎన్నికల నిర్వహణలో ఇతర ప్రలోభాలకు లొంగకుండా రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించాలని సూచించారు. వ్యవస్థలో చివరి గెలుపు ప్రజలదే అని ప్రజలు అంటే ఓటర్లే అని చెప్పారు. ప్రజల్లో ఓటుహక్కుపై చైతన్యం వచ్చిందని, అందుకే ఎన్నడూ లేని విధంగా ఇటీవల మన రాష్ట్రంలో 81 శాతం ఓటింగ్ వేశారని గుర్తు చేశారు. ఈ చైతన్యం ఇలాగే కొనసాగేలా చూడాల్సిన బాధ్యత వ్యవస్థపై ఉందన్నారు. రాష్ట్ర జాయింట్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఎ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఏడాది ఓటర్ల దినోత్స వం జరుపుకుంటున్నామని, ఈ ఏడాది థీమ్ ఓటును మించింది ఏదీలేదు.. నేను ఓటు వేస్తాను అని వివరించారు. ఓటర్లలో చైతన్యం పెంచేందుకు అవగాహన సదస్సులు, యూత్ ఫెస్టివల్స్, వర్క్ షాపులు, డ్రాయింగ్ పోటీలతో పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, మరీ ముఖ్యంగా యువతలో ఓటు విలువపై అవగాహన పెంచే కార్యక్రమాలకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ చేతులమీదుగా బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డులు-2024ను అందజే శారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, పోలీసు అధికారులు, ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, సీఈవో కార్యాలయ అధికారులు, సిబ్బంది, జిల్లా స్థాయిలో సాంకేతిక సిబ్బంది, బీఎల్‌వో లు మొత్తం 158 మంది అవార్డులు అందుకున్న వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పరాక్రమానికి మారుపేరు బొబ్బిలి యుద్ధం



బొబ్బిలి (చైతన్యరథం): బొబ్బిలి యుద్ధం పౌరుష, పరాక్రమాలకు మారుపేరుగా నిలిచిందని ఎమ్మెల్యే బేబీనాయన అన్నారు. బొబ్బిలి యుద్ధంలో విజయరామరాజును హత మార్చిన తాండ్రపాపారాయునికి రాజవంశీ యులు, ఎమ్మెల్యే బేబీనాయన, బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడులు శుక్రవారం పార్టీ శ్రేణులతో కలిసి నివాళులు అర్పించారు. స్థానిక బజారు సెంటరులో గల తాండ్రపాపారాయుడి విగ్రహానికి పూలమాలలు వేశారు. తొలుత భైరిసాగరం చెరువు గట్టుపై గల యుద్ధ స్మారక స్తంభం వద్ద వీరులకు స్మృత్యంజలి ఘటించారు. బొబ్బిలి కోట తూర్పుదేవిడి ముందు గల ఆఖరి పట్టాభిషిక్తుడైన రాజా రంగారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బేబీనాయన మాట్లాడుతూ... కేవలం 250 మంది సైనికులు వీరోచితంగా 15 వేల మంది శత్రు సైనికులతో తలపడినందునే అది చరిత్రలో నిలిచిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడకు చెందిన బీసీ కులాల రాష్ట్ర నేత మాకిరెడ్డి భాస్కరరావు, వెంకటగిరికి చెందిన చేనేత కార్మిక ప్రతినిధులు, పట్టణ, మండల టీడీపీ అధ్యక్షులు రాంబార్కి శరత్ బాబు, వాసిరెడ్డి సత్యనారాయణ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గెంబలి శ్రీనివాసరావు, అల్లాడ భాస్కరరావు, సంబియార్ వేణుగోపాలరావు, గంటి గోపాలకృష్ణ శర్మ, సుంకరి సాయిరమేష్, నంది హరి, పసుపురెడ్డి లక్ష్మణరావు, సాలా వసంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్‌కు వెల్లువెత్తిన అర్జీదారులు

● ప్రజల నుంచి వినతులు స్వీకరించిన జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



పాడేరు (చైతన్యరథం) : జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌కు ప్రజల నుంచి వినతులు వెల్లువెత్తాయి. శనివారం అల్లూరి జిల్లా పాడేరులోని కిడారి క్యాంప్ కార్యాలయంలో వివిధ సమస్యలపై ప్రజలు జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్‌కు వినతి పత్రాలు అందజేశారు. వివిధ సమస్యలపై 73 వినతులు స్వీకరించడం జరిగింది. ముఖ్యంగా చెట్టి ముత్యాలమ్మ గడ్డికొలని పాడేరు చెందిన మహిళ తనకు వితంతు పింఛన్ ఇప్పించాలని కోరగా, అర్జీని పరిశీలించిన శ్రావణ్ కుమార్ వెంటనే సంబంధింత అధికారులతో మాట్లాడి సమస్యకు పరిష్కరం చూపించారు. గుడివాడ గ్రామానికి చెందిన సింహాచలం సాగుబడి భూమి పట్టాదారు పాసుపుస్తకాలు ఇప్పించాలని ఓ రైతు కోరగా... పలు మండలాల నుంచి ఎన్టీఆర్ హౌసింగ్ బిల్లులు, కొత్తగా హౌసింగ్ గ్రాంట్ చెయ్యాలని మరికొంత మంది అర్జీలు ఇచ్చారు. బురదమామిడి, అలమగుండం, లబ్బారి, పెదబయలు, కప్పాడ తదితర గ్రామాల నుంచి మంచినీటి మరియు సీసీ రోడ్‌లు, బీటీ రోడ్స్ మంజూరు చేయాలని కోరుతూ అధిక సంఖ్యలో వినతులు చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అందుకున్నారు. అనంతరం కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ... ప్రజలకు న్యాయం జరిగే విధంగా గిరిజన ప్రాంత సమస్యలు పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని, దశలవారీగా పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణరాజు, దారేల సర్పంచ్ పాంగి పాండురంగస్వామి, మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు, అండిభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, సర్పంచ్ సోషీభూషన్, మన్మధరావు,నారంజి ప్రసాద్, లైకోన్, సాయిరాం, మండ్యగురు స్వామి, కూడా భూషణం, రాంబాబు, త్రినాద్, సూర్యకాంతం, మహేశ్వరీ, కామేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గానికి పరిశ్రమల హబ్‌గా మారుస్తా : కూన






ఆముదాలవలస (చైతన్యరథం): కూటమి ప్రభుత్వ సహకారంతో నియోజకవర్గాన్ని పరిశ్రమల హబ్‌గా మారుస్తానని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సరుబుజ్జిలి మండలం వెన్నెల వలస వద్ద ప్రభుత్వ రంగ సంస్థ జెన్‌కో ఆధ్వర్యంలో సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి జెన్‌కో బృందం పరిశీలించిందన్నారు. పవర్ ప్రాజెక్టుకు ఈఆర్‌సీ అనుమతి కూడా ఉందన్నారు. రూ.30 వేల కోట్లతో పవర్ ప్లాంట్ నిర్మాణానికి జెన్‌కో ముందుకు వచ్చిందన్నారు. ఈ పరిశ్రమ రాకతో నియోజకవర్గ ముఖచిత్రం మారిపోతుందన్నారు. ఇప్పటికే ప్రభుత్వ భూమి 800 ఎకరాలు ఉందని, మరో 600 ఎకరాల భూమి సేకరించాల్సి ఉందన్నారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు నష్టప రిహారం ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ఈ ప్రాజెక్టు మొదటి దశ నిర్మాణంతో సుమారు 15 వేల మందికి ఉపాధి లభిస్తుందన్నారు. 3,200 మెగావాట్ల పవర్‌ప్లాంట్ నుంచి వచ్చిన యాష్ వల్ల నాలుగు సిమెంట్ ఫ్యాక్టరీలు నెలకొల్పవచ్చునన్నారు. అలాగే ఈసర్లపేట వద్ద 400 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి 60 ఎకరాల భూమిని కేటాయించామన్నారు. నాగావళి నదిపై ముద్దాడపేట వద్ద, వంశధార నదిపై పురుషోత్తపురం వద్ద బ్రిడ్జిలు నిర్మించి రహదారుల కనెక్టివిటీ పెంచుతామన్నారు.

# రైతు బజారులో ఆకస్మిక తనిఖీలు



గోపాలపట్నం (చైతన్యరథం): గతంలో టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతుబజార్లను అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్ ఈ. గణబాబు అన్నారు. శనివారం గోపాలపట్నం రైతు బజారును ఆయన ఆకస్మికంగా సందర్శించారు. రైతుల వివరాలు, పండిస్తున్న పంటలు గురించి అడిగి తెలుసుకున్నారు. కూరగాయల నాణ్యతను పరిశీలించారు. రైతులు, డ్వాక్రా సంఘాల సభ్యులు, సూపర్ బజార్ వ్యాపారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు

# దేశాన్ని ఐకమత్యంగా నిలిపింది మన రాజ్యాంగమే : ప్రత్తిపాటి



చిలకలూరిపేట (చైతన్యరథం): "భారతదేశంలో 1950 జనవరి 26న అంతకుముందు ఉన్న భారతదేశ చట్టాల స్థానంలో కొత్తగా రూపొందించిన రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. ఆ విశిష్టతకు, భారతీయుల స్వేచ్ఛా, సౌభ్రాతృత్వాలకు గుర్తుగా ఆనాటి నుంచి జనవరి 26ని భారత గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నాం. ఏడాదికోసారి జనవరి 26న వేడుకలు జరుపుకోవడం, పబ్లిక్ హాలిడేని ఎంజాయ్ చేయడం కాకుండా నేటి యువత రాజ్యాంగం విశిష్టత, దాని రూపకల్పన వెనకున్న ప్రధాన ఆశయం, సత్సంకల్పం ఏమిటో తెలుసుకోవాలి. ఎందరో అమరవీరులు భారతావని స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేస్తే బ్రిటీష్‌వారి నుంచి దేశానికి స్వాతంత్ర్యం లభించింది. ఆ స్వాతంత్ర్యాన్ని సార్థకం చేయడానికి, భారతీయులను ఎప్పటికీ ఒకే కుటుంబంగా కలిపి ఉంచేలా, వివిధరకాల పూలను కలిపి ఉంచే దారంలా రాజ్యాంగం భారతీయుల నడవడిక, ప్రవర్తన, భావప్రకటనా స్వేచ్ఛకు నిబద్ధతగా నిలుస్తోందనే వాస్తవాన్ని యువత గుర్తెరగాలి. నవ్యాంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వంలో, చంద్రబాబు నాయకత్వంలో అన్నిరంగాల్లో శరవేగంగా అనూహ్య రీతిలో అభివృద్ధి చెందాలని, అందుకోసం రాష్ట్రప్రజలు సంయమనంతో కూటమి ప్రభుత్వానికి తమ వంతు సహాయ సహకారాలు, మేధాసంపత్తిని అందించాలి" అని మాజీమంత్రి ప్రత్తిపాటి శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

# పెమ్మసాని ఆధ్వర్యంలో టీడీపీలోకి చేరికలు

గుంటూరు (చైతన్యరథం): నగరపాలక సంస్థ వైసీపీ పాలకవర్గంపై ప్రజలకే కాదు, ఆ పార్టీ నాయకులకు నమ్మకం సన్నగిల్లింది. నాయకత్వ లేమితో సతమతమవుతున్న ఆ పార్టీని కార్పొరేటర్లు ఒక్కొక్కరుగా వీడిపోతున్నారు. గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖల కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో 40, 31వ డివిజన్ల కార్పొరేటర్ల అయిన వై.సాంబిరెడ్డి, అందుగుల సంతోష్ లు శనివారం టీడీపీ కండువా కప్పుకున్నారు. స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని ఎంపీ కార్యాలయంలో గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు ఆ ఇరువురు కార్పొరేటర్లకు టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... 'రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి అభివృద్ధి పరుగులు పెడుతుంది. ఈ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు చోటు లేదు. అభివృద్ధి, సంక్షేమం 2 కళ్ళులాగా పాలన చేస్తున్నాం. గుంటూరు నగర అభివృద్ధిలో పెమ్మసాని చంద్రశేఖర్ కృషితో నగరాన్ని అభివృద్ధి చేపడుతున్నాం. ఇవన్ని చూసి వైసీపీ కార్పొరేటర్లు తెలుగుదేశం చేపడుతున్న కార్యక్రమాలు, అభివృద్ధి పట్ల ఆకర్షితులై పార్టీలో చేరారు.' అని చెప్పారు.

ఎమ్మెల్యే బూర్ల ఆంజనేయులు మాట్లాడుతూ... గుంటూరు కమిషనర్ ఒంటరివారు కాదు. కమిషనర్‌కు మేమందరం అండగా ఉంటాం. మేయర్ చెప్పినట్టు చేయాలని హుకుం జారీ చేస్తున్నారని, వైసీపీ నాయకులు చెప్పినట్టు కమిషనర్ వినలేదు అని నిరాధార ఆరోపణలు, విమర్శలు చేస్తున్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు చేయాలి కానీ, అభివృద్ధిలో రాజకీయాలచేయడం ఏమిటి!' అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కొమ్మినేని కోటేశ్వరరావు, కొర్రపాటి నాగేశ్వరరావు, గింజుపల్లి, వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్, మానం శ్రీనివాస్, దాసరి రమణ, పలకలూరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ఓటు హక్కు అత్యంత ముఖ్యం





విజయనగరం (చైతన్యరథం): దేశ నిర్మాణంలో ఓటు హక్కు అత్యంత ముఖ్యమైనదని జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి. సాయి కళ్యాణ చక్రవర్తి తెలిపారు. పాఠశాల స్థాయి నుండే దేశం గొప్పదనం గురించి, ప్రజాస్వామ్యం గురించి పిల్లలకు బోధిస్తే వారికి ఓటు విలువ తెలుస్తుందని పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ... మనిషి జీవనానికి స్వేచ్ఛ అవసరమని, ప్రజాస్వామ్యం నుండే ఆ స్వేచ్ఛ లభిస్తుందని, అప్పుడే పిల్లలకు ఓటు విలువ తెలుస్తుందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు ముఖ్యమని, దేశ భక్తి ఉంటే ఓటు విలువ తెలుస్తుందని అన్నారు. గతంలో ఎంతో మంది పోరాటం చేయడం వల్లనే స్వాతంత్ర్యం వచ్చిందని, అప్పటి దేశ భక్తి ప్రస్తుత తరం లో కనపడడం లేదని, తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు పాఠశాలలో లెక్కలు, సైన్సు తో పాటు దేశ భక్తి గురించి కూడా బోధించాలని తెలిపారు. చదువు, ఉద్యోగం, సంపాదన తప్ప దేశ భక్తి గురించి పిల్లలకు తెలియడం లేదని, దేశాన్ని ధన తంత్రంగా కాకుండా గణతంత్రంగా ఉంచాలని హితవు పలికారు.

## పీఎం సూర్య ఘర్ ఎంతో మంచి పథకం



విజయవాడ (చైతన్యరథం): పీఎం సూర్యఘర్ ఎంతో మంచి పథకమని, సోలార్‌తో అతితక్కువ విద్యుత్తు బిల్లు వస్తుందని ఏపీ ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. సూర్యఘర్ యోజన ద్వారా ప్రజలకు చేకూరే లాభాన్ని ప్రజలకు తెలియజేయాలని ప్రభుత్వవిప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు ఎలక్ట్రికల్ ఏఈ, ఏడీఈ, డీఈలతో ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ... రూఫ్ టాప్ సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి ప్రతి నెలా 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామన్నారు, ఈ పథకం 2కె.వి డబ్ల్యు సిస్టమ్‌లకు సిస్టమ్ ఖర్చులో 60% మరియు 2 నుండి 3 కే.వీ సామర్థ్యం మధ్య ఉన్న సిస్టమ్‌లకు అదనపు సిస్టమ్ ఖర్చులో 40% కేంద్ర ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని తెలిపారు. దేశ వ్యాప్తంగా కోటి కుటుంబాలకు నెలకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అందించేందుకు, రూ.75,000 కోట్లతో "ప్రధానమంత్రి సూర్య ఘర్ ఉచిత విద్యుత్ యోజన" పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. సొంతం ఇల్లు ఉన్న ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కరెంటు బిల్లుల భారాన్ని తగ్గించుకోవాలని ఎస్సీ, ఎస్టీలకు పూర్తి ఉచితంగా ఈ పథకాన్ని అందిస్తున్నామని తెలిపారు. కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్‌ల వారు, సినిమా థియేటర్ల వారు, కళ్యాణ మండపం నా యజమానులు కమర్షియల్ విద్యుత్ బారాన్ని తగ్గించుకునేందుకు కూడా ఉపయోగపడతాయని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా బోండా ఉమా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ పీ.రవీంద్రబాబు, టీ. నాగేశ్వరరావు, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతులకు కూటమి ప్రభుత్వం అండ




కె.గంగవరం (చైతన్యరథం): ప్రభుత్వం పశుపోషకులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని కార్మికశాఖా మంత్రి వాసంశెట్టి శుభాష్ అన్నారు. సత్యవాడ గ్రామంలో పర్యటించిన మంత్రి పశు ఆరోగ్య వైద్య శిబిరాలను ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం పశు పోషకులకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. జనవరి 31 వరకు అన్ని గ్రామాల్లోను పశు ఆరోగ్య శిబిరాలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పశు సంవర్ధకశాఖ ఉప సంచాలకులు మూర్తి, సహాయ సంచాలకులు కృష్ణ, ఎంపీపీ పంపన నాగమణి, ఉపసర్పంచ్ సలాది వెంకన్న శ్రీనివాస్, కూటమి నాయకులు తొట వెంకన్న, సలాది రమేష్, తాడాల మాచరరావు, సలాది వెర్రిబాబు, ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 1న తణుకులో సీఎం పర్యటన



తణుకు (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఫిబ్రవరి 1న తణుకులో పర్యటిస్తారని కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఈ మేరకు తణుకు పాలిటెక్నిక్ కళాశాల, తేతలి, మండపాక లే అవుట్ల వద్ద హెలిప్యాడ్ స్థలం కోసం పరిశీలించారు. రాష్ట్ర వ్యాప్తంగా 'పీఎంఏవై ఎన్టీఆర్ నగరాల గృహప్రవేశాలు' కార్యక్రమాన్ని తణుకు పట్టణం నుంచే ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని ఆమె తెలిపారు. ఎన్టీఆర్ భరోసా ఫించన్లను ముఖ్యమంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, అదనపు ఎస్పీ భీమారావు, జేసీ రాహుల్ కుమార్ రెడ్డి, తాడేపల్లిగూడెం ఆర్డీవో కతీబ్ కౌశల్ భానో, తహసీల్దార్ అశోక్ వర్మ, హౌసింగ్ డీఈలు పిచ్చయ్య, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదం బాధితులకు అండగా ఉంటాం

**• ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి**



ఏలూరు (చైతన్యరథం): అగ్ని ప్రమాద బాధితులకు అండగా ఉంటామని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ భరోసా ఇచ్చారు. మండవల్లి మండలం భైరవపట్నంలో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన బాధితులను కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ తో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శనివారం పరామర్శించారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలను బాధితులను అడిగి ఎంపీ మహేష్ కుమార్ అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో గాయపడిన ఆరుగురి ఆరోగ్య పరిస్థితిని ఎంపీ మహేష్ కుమార్ ఆరా తీశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులకు ఎంపీ మహేష్ కుమార్ సూచించారు. అగ్ని ప్రమాదం జరగడం దురదృష్టకరం అని, బాధితులకు ప్రభుత్వం నుంచి అందవలసిన సాయాన్ని బాధితులకు అందించాలని ఎంపీ మహేష్ కుమార్ ఎంపీ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ఎంపీ మహేష్ కుమార్, ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ తమ వంతు ఆర్థిక సహకారం అందించారు. సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో సమకూర్చిన నిత్యావసరాలు, సామాగ్రిని బాధితులకు పంపిణీ చేశారు.

## నియోజకవర్గ అభివృద్ధికై నిధులు కేటాయించాలి



జగ్గయ్యపేట (చైతన్యరథం): నియోజకవర్గ అభివృద్ధికై ప్రత్యేక నిధులు కేటాయించాలని మున్సిపల్ శాఖ మంత్రి నారాయణని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య కోరారు. శనివారం విజయవాడలో మంత్రి నారాయణని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రెండు నెలల క్రితం అకాల వర్షాల కారణంగా ముంపుకు గురైన జగ్గయ్యపేట పట్టణంలోని వార్డులను ప్రత్యేక నిధులు కేటాయించి ఆదుకోవాలని, రోడ్లు, పైపులైన్లు, డ్రైన్లు మొదలుకొని చాలా వరకు పాడైపోయాయని సుమారు 14 కోట్ల రూపాయల వరకు నష్టం వాటిల్లిందని, ప్రత్యేక నిధులు కేటాయించి ఆ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జగ్గయ్యపేటపట్నంలో చాలా ఏళ్ల క్రితం ఏర్పాటుచేసిన పైప్‌లైన్ల వల్ల ప్రతిసారి మరమ్మత్తులకు గురవుతున్నాయని, దానివల్ల ప్రజలకు పూర్తిస్థాయిలో మంచినీరు అందించలేకపోతున్నామని, అలాగే గత మన ప్రభుత్వంలో జగ్గయ్యపేట పట్టణానికి కృష్ణాజిల్లాలు తీసుకురావడానికి కృషి చేశామని అది కూడా పైప్‌లైన్ రిపైర్ల కారణంగా ప్రజలకు అంతంత మాత్రంగానే చేరుతున్నాయని, గత వైసీపీ ప్రభుత్వంలో పైపులైను మార్చడానికి 60 కోట్ల రూపాయలు కేటాయించినట్టుగా పేపర్‌పై చూపించారు. కానీ ఒక మీటర్ పైప్ లైన్ కూడా వేయలేదని, ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి ఏర్పాటు చేయడమే కాకుండా, ప్రతిరోజు మంచినీరు ఇచ్చే విధంగా పైపులైన్లు పునరుద్ధరించడానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని శ్రీరాం రాజగోపాల్ తాతయ్య కోరారు.

## 76 ఏళ్ల రాజ్యాంగ స్ఫూర్తి ఇంటింటికీ చేరాల్సిన సమయం

**●గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు**



వినుకొండ (చైతన్యరథం): భారత రాజ్యాంగంలో ఆమోదం పొంది, అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో ఇకనైనా ఆ స్ఫూర్తి ఇంటింటికీ చేరాల్సిన సమయం ఆసన్నమైందన్నారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. రాజ్యాంగ వజ్రోత్సవ సందర్భంలో అది పౌరులందరి చేతిపుస్తకంగా మార్చినప్పుడే అనుకున్న లక్ష్యసాధనకు బాటలు పడతాయని అన్నారు. అదే స్ఫూర్తితో రాజ్యాంగానికి అనుగుణంగా, ప్రజాస్వామ్యం, పౌరహక్కుల పరిరక్షణ కేంద్రంగా రాష్ట్రంలో కూటమి పాలన కొనసాగుతోందన్నారాయన. శనివారం ఈ మేరకు విడుదల చేసిన పత్రికాప్రకటనలో వినుకొండ నియోజకవర్గం, రాష్ట్ర ప్రజలు అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు. అంబేద్కర్ రాసిన ఆ రాజ్యాంగం ఉండబ ట్టే నియంతలు, అరాచకశక్తులకు ఎదురొడ్డి ప్రజాస్వామ్యం మనగలుగుతోందన్నారు. గడిచిన అయిదేళ్ల రాష్ట్రంలో పరిస్థితులు కూడా అందుకు నిదర్శనంగా తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు లభించి, అందరూ సమానంగా జీవించాలని కోరుకుంటూ ఈ గణతంత్ర దినోత్సవం వేడుకలు జరుపుకుందామని పిలుపునిచ్చారు.

## దేశానికి మార్గదర్శి రాజ్యాంగం : ఎంపీ కేశినేని శివనాథ్



విజయవాడ (చైతన్యరథం) : ప్రపంచంలోనే ప్రజాస్వామ్యానికి ఉత్తమ ఉదాహరణగా నిలిచే ఆదర్శ రాజ్యాంగం మన దేశ రాజ్యాంగమంటూ విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలందరికీ విజయవాడ ఎంపీ కేశనేని శివనాథ్ గణతంత్ర దినోత్సవ శుభాకంక్షలు తెలిపారు. 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎంపీ కేశినేని శివనాథ్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. భారత ప్రజలకు సమాన త్వాన్ని, వాక్, సభా స్వాతంత్ర్యలను ఇచ్చే ప్రాథమిక హక్కులు, సమిష్టి ఆదేశక సూత్రాలను కల్పించిన ఉదాత్తమైనది. దేశాన్ని సర్వతోముఖాభివృద్ధి వైపు నడిపించేందుకు అవసరమైన న్యాయ, చట్ట, పాలనా సూత్రాలను అందిస్తూ ముందుకు సాగుతోంది. ఎన్నో ప్రాంతాలు, మరెన్నో భాషలను తనలో ఇముడ్చుకున్న పార్లమెంట్‌ను , రాష్ట్ర అసెంబ్లీలను ప్రగతి బాటలో నడిపిస్తున్న భారతదేశ మార్గదర్శి మన రాజ్యాంగం. గత ఐదేళ్ల జగన్ పాలనలో పాలకులు రాజ్యాంగాన్ని తమ చేతుల్లోకి తీసుకుని ప్రాథమిక హక్కులు కాలరాశారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవించకుండా, దాని విలువల్ని దిగజార్చే విధంగా ప్రవరిస్తే ఏ నాయకుడు ఎక్కువ కాలం మనగడ సాధించలేడు. అందుకే ప్రజలు తమ ఓటుతో గత ప్రభుత్వాన్ని పీఠం దించి రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షిస్తూ, ప్రజాస్వామ్యాన్ని కాపాడుతున్న డబుల్ ఇంజన్ సర్కార్ దేశ,రాష్ట్ర ప్రజల కలలను నేరవేరుస్తోంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు.

# తప్పకుండా న్యాయం, ధర్మం గెలుస్తుంది

**●టీడీపీ నేత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు**



విజయవాడ (చైతన్యరథం): గత ప్రభుత్వ వైసీపీ దుర్మార్గ, అరాచక కార్యక్రమాలు, ప్రజా రాజధాని అమరావతిపై చేసిన విధ్వంసం సృష్టించిన నేపథ్యంలో నిరసన తెలియజేయడానికి కార్యాలయం నుండి బయటకు వచ్చిన క్రమంలో నాటి వైసీపీ 144 సెక్షన్ అమలులో ఉందని, ఏ1గా తనతో పాటు గూడపాటి పద్మశేఖర్, రంగినేని నరేంద్రబాబు, కారుమంచి దుర్గారావు, ఇంకొల్లు భాగ్యరాజు గొరిజాల సాంబశివరావు (చిన్ని)లపై సీసీ.నెం. 6605/22 అక్రమకేసు పెట్టారన్నారు. దానికి సంబంధించి శనివారం విజయవాడ ముఖ్య మేజిస్ట్రేట్ కోర్టుకు హాజరుకావడం జరిగిందన్నారు. ఈ విధంగా వేలాదిమంది అమరావతి రైతులు, మహిళలు, రైతు కూలీ, యువత, ప్రస్తుతం మంత్రులు ఎమ్మెల్యేలుగా పనిచేస్తున్న వారు మాజీ ఎమ్మెల్యేలు మంత్రులు మాజీ పార్లమెంటు సభ్యులు వైసీపీ దుర్మార్గంగా పెట్టిన అక్రమ కేసులకు కోర్టులు చుట్టూ తిరుగుతూ ఉన్నారు. తప్పకుండా న్యాయం, ధర్మం గెలుస్తుందని స్పష్టం చేశారు.

# కార్మికవర్గాల సంక్షేమానికి కృషి చేస్తా

**●గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము వెల్లడి**



గుడివాడ (చైతన్యరథం): నియోజకవర్గ పరిధిలోని కార్మిక ర్గాల సంక్షేమానికి తాను అన్ని విధాలుగా కృషి చేస్తానని టీడీపీ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము స్పష్టం చేశారు. శనివారం ఉదయం గుడివాడ పట్టణంలో మీ కోసం మీ వెనిగండ్ల పర్యటనను ఎమ్మెల్యే రాము నిర్వహించారు. పట్టణంలోని సత్యనారాయణపురం, గౌరీ శంకరపురంలో ఎమ్మెల్యే రాము తన పర్యటన నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో సమస్యలపై స్థానికులతో ఎమ్మెల్యే రాము మాట్లాడారు. పర్యటనలో భాగంగా ఏలూరు రోడ్డులోని ఆర్కే కాంప్లెక్స్ వద్ద ముఠా కార్మికులతో ఎమ్మెల్యే రాము మాట్లాడారు....ఈ సందర్భంగా కార్మికులు పలు విషయాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. కార్మికులతో అరగంట పాటు మాట్లాడిన ఎమ్మెల్యే... కార్మిక వర్గాలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్మిక వర్గాల శ్రేయస్సుకు సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ఈ పర్యటనలో టీడీపీ నాయకులు చేకూరు జగన్మోహన్రావు, ఎన్డీయే కూటమి నేతలు పాల్గొన్నారు.

# కోటి సభ్యత్వాలు సాధించిన ఘనత లోకేష్‌దే

అవనిగడ్డ (చైతన్యరథం): తెలుగుదేశంపార్టీ కోటి సభ్యత్వాలు దాటినందున యువ నాయకుడు నారా లోకేశ్ నాయకత్వంలో తెలుగుదేశంపార్టీలో చేరేందుకు మహిళలు యువత స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఎన్. జనార్దన్‌రావు తెలిపారు. శనివారం మోపిదేవిలో తెలుగుదేశంపార్టీ సభ్యత్వాలను మహిళలకు అందజేశారు. తెలుగు యువత రాష్ట్ర నాయకులు రావి రత్నగిరి మాట్లాడుతూ దేశ చరిత్రలో ఏ పార్టీకి కోటి మంది సభ్యత్వాలు చేరిన పార్టీ లేదని అది ఒక తెలుగుదేశం పార్టీ అని నారా చంద్రబాబు నాయకత్వంలో యువ నాయకుడు నారా లోకేష్ ఆధ్వర్యంలో మండలంలో పార్టీని ముందుకు తీసుకెళ్లడంలో తమ వంతు కృషి చేస్తామని కార్యకర్తలకు ఇటువంటి ఇబ్బంది వచ్చిన పార్టీ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు నాయకులు గవిని శివరామకృష్ణ, పాల సొసైటీ అధ్యక్షులు బొందలపాటి ప్రసాద్ రావు, పంచాయతీ వార్డు మెంబర్ కొలుసు శివ రాజేష్ మోపిదేవి రాంబాబు వేములపల్లి రాజేష్ పాల్గొన్నారు.

# నోబుల్ వరల్డ్ రికార్డు సాధించిన ఆరు నెలల చిన్నారి హర్షిత

గుంటూరు (చైతన్యరథం): పట్టాభిపురంకు చెందిన 6 నెలల చిన్నారి పసుపులేటి హర్షిత ఫ్లాష్ కార్డ్ గుర్తింపులో తన సత్తా చాటింది. ఈ చిన్నారి మేధాసంపత్తిని గుర్తిస్తూ నోబుల్ వరల్డ్ రికార్డు చిన్నారికి ప్రశంసపత్రం మరియు మెడల్ ను పంపింది. ఈ మెడల్ ను గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి చేతుల మీదుగా చిన్నారి తల్లితండ్రులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... బాల మేధావి పసుపులేటి హర్షితను చూసి చాలా ఆనందంగా అనిపించిందని, నెలల చిన్నారి మొత్తం 210 కార్డులను గుర్తించిందని, ఇందులో కేంద్ర మంత్రులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రులు, పండ్లు, కూరగాయలు, రంగులు, పూలు, పక్షులు వంటి వాటిని గుర్తిస్తున్నదని ఇది చాలా అద్భుతం అని, ఈ రికార్డును ఆంధ్రప్రదేశ్‌లో నెలకొల్పిన తొలిచిన్నారి పసుపులేటి హర్షిత అని, ఈ చిన్నారి భవిష్యత్తులో తన మేధా సంపత్తితో అద్భుతాలు సృష్టిస్తుంది అనటంలో ఎటువంటి సందేహం లేదని, చిన్నారి ప్రతిభకు తోడ్పాటునందించిన చిన్నారి తల్లితండ్రులను అభినందిస్తున్నట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు జెట్టి బాబు,మిర్యాల రంజిత్ తదితరులు పాల్గొన్నారు. గుంటూరు తురకపాలెం రోడ్డు ఎల్ఐసి కాలనీలోని ఆక్సిలియమ్ స్కూల్ వార్షికోత్సవ కార్యక్రమానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ... విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని అత్యున్నత శిఖరాలను చేరుకోవాలని, క్రమశిక్షణతో రాణించి పాఠశాలకు పేరు ప్రఖ్యాతలను తీసుకొని రావాలని, క్రీడలు, విద్య, ఇతర రంగాల్లో రాణిస్తేనే గుర్తింపు లభిస్తుందన్నారు. చదువును కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని విద్యార్థులకు సూచించారు.



# ఈనెల 28న గన్నవరంలో మెగా జాబ్‌మేళా

గన్నవరం (చైతన్యరథం): నియోజకవర్గ నిరుద్యోగ యువతకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ శుభవార్త చెప్పారు. ఈ మేరకు శనివారం తన కార్యాలయం నుండి ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 28న అమరరాజా గ్రూప్ సంస్థల సహకారంతో గన్నవరంలోని రోటరీ క్లబ్ నందు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళా ద్వారా మిషన్ ఆపరేటర్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూ పద్ధతిలో ఎంపిక జరుగుతుందన్నారు. సుమారు 1000కిపైగా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయని చెప్పారు. పదవ తరగతి పాస్/ఫెయిల్, ఇంటర్మీడియట్, ఐటీఐలో ఏ కోర్స్ వారైనా ఇంటర్వ్యూకి హాజరు కావొచ్చునని చెప్పారు. ఈ ఉద్యోగ అవకా1శాన్ని నియోజకవర్గ యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మల్లవల్లి పారిశ్రామికవాడతో గన్నవరం నియోజకవర్గం దశ-దిశ మారనుందని చెప్పారు.

# ఏపీ బ్రాండ్‌ని నిలబెట్టిన ఘనత లోకేష్‌ది : రావిపాటి



గుంటూరు (చైతన్యరథం): పెట్టుబడులు ఏవి అడిగితే కోడిగుడ్డు కథలు చెప్పే నాయకుల వికృత క్రీడతో ఐదేళ్లలో నాశనమైన ఏపీ బ్రాండ్‌ని నాలుగురోజుల్లో నిలబెట్టిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, యువనేత మంత్రి నారా లోకేష్ కృషి వల్లనే సాధ్యపడిందని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ సంతోషం వ్యక్తం చేశారు. దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సమ్మిట్ -2025 పర్యటన ముగించుకొని స్వదేశానికి విచ్చేసిన యువనేత ఐటి, విద్య మానవవనరులశాఖ మంత్రి నారాలోకేష్‌ని గన్నవరం విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికి గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగుయువత జిల్లా అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూ... యువగళం మ్యానిఫెస్టో ద్వారా హామీ ఇచ్చిన 20 లక్షల ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పనకు బాటలు వేస్తూ పుట్టిన రోజున కూడా కుటుంబసభ్యులతో జరుపుకోకుండా ఎముకలు కొరికే చలిలో రాష్ట్ర ప్రయోజనాలు యువత భవిష్యత్ ముఖ్యమని ముఖ్యమంత్రికి తోడుగా ఏపీ ప్రతినిధిగా సమర్ధవంతంగా పారిశ్రామికవేత్తలను ఒప్పించి భరోసా కలిపించి గతంలో పెట్టుబడులు ఎవని అడిగితె కోడిగుడ్డు కథలు చెప్పే నాయకుల వికృత క్రీడతో 5 ఏళ్లలో నాశనమైన ఎపి బ్రాండ్‌ని నాలుగురోజుల్లో నిలబెట్టిన ఘనత ఐటి, విద్య మానవవనరులశాఖ మంత్రి నారా లోకేష్‌కే దక్కుతుందన్నారు.

# రాష్ట్రాన్ని గంజాయి ప్రదేశ్‌గా మార్చేసిన వైసీపీ



గుంటూరు (చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వం దోచుకోవడం, దోచింది దాచుకోవడంపై పెట్టిన శ్రద్ధ ఏనాడు పారిశ్రామిక రంగంపై జగన్‌రెడ్డి పెట్టలేదని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రీయల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకర్ అన్నారు. శనివారం అర్బన్ పార్టీ కార్యాలయంలో ప్రభాకర్ విలేఖరులతో మాట్లాడారు. జగన్‌రెడ్డి హయాంలో నాలుగు సార్లు వరల్డ్ ఎకనామిక్ ఫారం జరిగితే కేవలం ఒక్కసారి మాత్రమే జగన్‌రెడ్డి దావోస్ వెళ్ళాడన్నారు. అంతకముందే చంద్రబాబుతో ఒప్పందాలు కుదుర్చుకున్న సంస్థలతోనే జగన్‌రెడ్డి మరలా దావోస్‌లో ఒప్పందాలు చేసుకున్నాడు. అసలు దావోస్ అని చెప్పి లండన్ ఎందుకు వెళ్లాడో వైసీపీ నేతలు ఇంతవరకు సమాధానం చెప్పలేకపోయారన్నారు. జగన్ రెడ్డిని చూసి బెంబేలెత్తిపోయిన పారిశ్రామికవేత్తలే సీఎం చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేష్ ఎక్కడికి వెళ్ళినా రెడ్ కార్పెట్ వేసి స్వాగతం పలికుతున్నారన్నారు. ఎగ్జిక్యూటివ్ బోర్డులతో చర్చించి రాష్ట్రానికి వస్తామని సానుకూలంగా స్పందిస్తున్నారన్నారు. బిల్‌గేట్స్ లాంటి పారిశ్రామిక దిగ్గజం చంద్రబాబును సాదరంగా ఆహ్వానించి, ఎంతైనా పెట్టుబడి పెడతానని హామీ ఇవ్వడం చంద్రబాబు విజన్ 2047 విజయాన్ని సూచిస్తోందన్నారు. బిల్‌గేట్స్ స్పెల్లింగ్ కూడా తెలియని వైసీపీ నాయకులు చంద్రబాబు విజన్‌ను ప్రశ్నించడం హాస్యాస్పదమన్నారు. దావోస్‌లో పర్యటించిన నాలుగు రోజుల్లో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కలిసినంత మంది పారిశ్రామికవేత్తలను జగన్‌రెడ్డి జీవితంలో కలిసి ఉండరన్నారు. చంద్రబాబు కృషితో రాష్ట్రానికి వచ్చిన కంపెనీలు, స్టార్టప్ కంపెనీలను, లక్షల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి రాకుండా చేసింది జగన్‌రెడ్డి అని ఆరోపించారు. ఇప్పటికే రాష్ట్రానికి రూ.5 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులుతో సుమారు 50 కంపెనీలు రాష్ట్రానికి వచ్చాయన్నారు. ఇప్పటికే అనేక కంపెనీలు తమ కార్యకలాపాలు మొదలుపెట్టేందుకు సిద్ధమవ్వడంతో పాటు లక్షలాది మందికి ఉద్యోగావకాశాలు లభించాయాన్నారు. అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్‌గా ఉన్న మన రాష్ట్రాన్ని వైసీపీ ప్రభుత్వం గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చారన్నారు. తిరిగి గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్‌గా కూటమి ప్రభుత్వం మార్చిందన్నారు.

# భవిష్యత్తులో వ్యవసాయానిదే ప్రధాన భూమిక

## - శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి



శ్రీకాళహస్తి, (చైతన్యరథం) : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం శ్రీనివాస ఆడిటోరియంలో డాక్టర్ పాకనాటి హరికృష్ణ నిర్వహించిన సుభాష్ పాలేకర్ వ్యవసాయం(క్రిషి)" కార్యాశాలకు దాదాపు వెయ్యి మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి పద్మశ్రీ సుభాష్ పాలేకర్, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, తిరుపతి జిల్లా అటవీ శాఖ అధికారి శ్రీ వివేక్, వర్సిటీ ఉపకులపతి సీహెచ్ అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు, సీడీసీ డీన్ ఆచార్య ఎన్‌సీ రాయుడు, ప్రిన్సిపాల్ కేటీ రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ముఖ్యఅతిథి శ్రీకాళహస్యం ఎమ్మెల్యే శ్రీ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యతోపాటు వ్యవసాయ విధానాలను పిల్లలకు అందించాలని పిలుపునిచ్చారు. ఎవరు ఎన్ని చేసినా చివరికి భూమాతను స్పృశించాల్సిందేనని ఆయన వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో వ్యవసాయానిదే ప్రధాన భూమిక అవుతుందని మరోసారి గుర్తించాలన్నారు. భూమాతను సంరక్షించుకుని, రసాయనరహిత ఆహారం అందించే ప్రయత్నం ముమ్మరంగా జరగాలన్నారు. విద్యార్థులు పరాజయం పాలైనప్పుడు కృంగిపోకుండా శ్రమించి విజయం సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ కల్చరల్ కోఆర్డినేటర్ డాక్టర్ పత్తిపాటి వివేక్, వోర్ద్ ఆర్గనైజేషన్ ప్రతినిధి డాక్టర్ గంగాధర్, డాక్టర్ వేణు, డాక్టర్ చంద్ర, డాక్టర్ శరత్ బాబు, వర్సిటీ అనుబంధ కళాశాలల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.







# దేశాభివృద్ధికి పాటు పడండి

**- వేమిరెడ్డి దంపతుల పిలుపు**

**- ప్రజలకు గణతంత్ర శుభాకాంక్షలు**



నెల్లూరు, (చైతన్యరథం) : విదేశీ పాలన నుంచి స్వతంత్ర పాలన దిశగా సాగిన పోరాట ఫలితమే గణతంత్ర రాజ్య స్థాపన అని, రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. జిల్లా ప్రజలకు, అధికారులకు, కూటమి నాయకులకు, కార్యకర్తలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ స్వాతంత్రం కోసం తమ ప్రాణాలనే తృణప్రాయంగా భావించి, స్వరాజ్య యజ్ఞంలో సమిధలైన మహా నాయకుల త్యాగాలు నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. మన దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం లభించినా జనవరి 26, 1950 వరకు బ్రిటీష్ కాలంనాటి భారత ప్రభుత్వ చట్టాల ద్వారానే పరిపాలన సాగేదన్నారు. భారత పౌరులందరు స్వరాజ్య ఫలాలు పొంది అందరికి సమ న్యాయం జరిగే దిశగా రూపొందించిన రాజ్యాంగం జనవరి 26, 1950 నుంచి అమలులోకి వచ్చిన సందర్భంగా దేశ వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవం నిర్వహించుకున్నట్లు తెలిపారు. దేశంలో ప్రతి ఒక్కరు రాజ్యాంగానికి బద్ధులై ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేయాలన్నారు. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో జీవిస్తున్నందుకు గర్వపడాలన్నారు. గణతంత్ర దేశంలో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో జీవించాలని, రాజ్యాంగం కల్పించిన హక్కులతో దేశాభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు.



# నెల్లూరు నేతలతో మంత్రి నారాయణ సమావేశం

**అత్యధిక సభ్యత్వాలపై అభినందన - నియోజకవర్గ అభివృద్ధిపై దిశానిర్దేశం**

విజయవాడ(చైతన్యరథం): నగరంలోని పురపాలక, పట్టణాభివృద్ధి మంత్రి పొంగూరు నారాయణ క్యాంపు కార్యాలయంలో శనివారం నెల్లూరు సిటీ నియోజకవర్గం నాయ కులతో మంత్రి సమావేశమయ్యారు. నియోజకవర్గ డివిజన్ ఇన్‌చార్జ్‌లు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, ఇతర నాయకులు హాజరయ్యారు. నియోజకవర్గంలో 1,55,278 సభ్యత్వాలు నమోదు చేసి రాష్ట్రంలో మొదటిస్థానంలో నిలవడంపై నాయకులను అభినందించారు. నియోజకవర్గం అభివృద్ధి, పార్టీని మరింత బలోపేతం చేయడంపై నాయకులకు దిశా నిర్దేశం చేశారు. తన నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే పరిష్కరిం చేలా చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు.

# మంత్రి డోలాతో మాలేపాటి భేటీ



కోవూరు, (చైతన్యరథం) : రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామిని మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు. ఈ సందర్భంగా వారిని దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. వీరితోపాటు దగదర్తి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మాలేపాటి భాను, వెంకారెడ్డి, ప్రవీణ్, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

**తెలుగు యువత అధ్యక్షుడికి పరామర్శ**

దగదర్తి మండల తెలుగు యువత అధ్యక్షులు చల్లా అశోక్ యాదవ్ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. నెల్లూరులోని ఈనెల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు చేరి చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు ఫోన్లో అశోక్ కుటుంబ సభ్యులతో మాటాడారు. తాను విజయవాడలో ఉన్న నేపథ్యంలో హాస్పిటల్‌కి వస్తానని, ధైర్యంగా ఉండాలని అశోక్ కుటుంబ సభ్యులకు తెలిపారు.

# టీడీపీ సీనియర్ నేతలకు శాశ్వత సభ్యత్వాలు



వెంకటగిరి, (చైతన్యరథం) :తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వాన్ని తీసుకున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, సీసీ నాయుడు, వెంకటగిరి రూరల్ మండల అధ్యక్షుడు పప్పు చంద్రమౌళి రెడ్డి వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అదేశాల మేరకు లక్ష రూపాయలు చెల్లించి తెలుగుదేశం పార్టీ జీవితకాల శాశ్వత సభ్యత్వాన్ని చేసుకున్నారు. వారిని ఎమ్మెల్యే రామకృష్ణ అభినందించారు.

# అభివృద్ధికి ఎల్లవేళలా తోడ్పాటు

## - అవుకు పట్టణంలో ప్రజలకు మంత్రి బీసీ జనార్ధన్ హామీ

బనగానపల్లి, (చైతన్యరథం) : అవుకు పర్యటనలో భాగంగా పట్టణంలో ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర మంత్రి బి.సి. జనార్ధన్ రెడ్డి శనివారం సందర్శించారు. ఈ ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవల గురించి మంత్రి డాక్టర్లను, సిబ్బందిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి కావాల్సిన మౌలిక సదుపాయాలు, అత్యాధునిక పరికరాలు గురించి డాక్టర్లతో మంత్రి చర్చించారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. వెంటనే పరిష్కారిస్తానని, అన్ని రకాలుగా అవుకు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈరోజు అవుకు పట్టణం, తేరు వీధిలో రూ. 32 లక్షల ఎంజీఎన్ఆర్ ఈజీఎస్, డీఎంఎఫ్ నిధులతో పూర్తి చేసిన నూతన సిమెంట్ రోడ్డును రాష్ట్ర మంత్రిబీసీ జనార్ధన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో గ్రామాలు, పట్టణాలు, అభివృద్ధికి నోచుకోక పూర్తిగా వెనుకబడిపోయాయన్నారు. గుంతల రోడ్లతో ప్రజలు నరకం అనుభవించారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా రూ. 861 కోట్ల నిధులతో గుంతలరోడ్ల మరమ్మత్తుల కార్యక్రమం చేపట్టామని వివరించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణాల్లో అంతర్గత సీసీ రోడ్లకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక చెన్న కేశవ స్వామి ఆలయాన్ని సందర్శించారు. మంత్రికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో సంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు. ఆలయంలో స్వామివారికి మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఫక్కీర్ రెడ్డి, చల్లా విజయ్ భాస్కర్ రెడ్డి తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఆర్ అండ్ బి. ఈడబ్ల్యూఎస్, పంచాయితీ అధికారులు, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.



# పని విభజనతో మెరుగైన ఫలితాలు

## ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు ఎమ్మెల్యే కాలవ సూచన - డైరీ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



రాయదుర్గం (చైతన్యరథం): మెరుగైన ఫలితాలు సాధించేలా పని విభజన చేసుకోవాలని సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సూచించారు. ఇంజనీర్లు తమ మేధస్సును సమాజ అభివృద్ధికి వినియోగిస్తే వారి బాగోగులు ప్రభుత్వం చూసుకొంటుందని భరోసా ఇచ్చారు. రాయదుర్గంలోని గ్రామీణాభివృద్ధి కార్యాలయంలో సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ డైరీని శనివారం ఎమ్మెల్యే కాలవ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిధుల కొరతతో సతమతమవుతూనే సంక్షేమం, అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీపడటంలేదని చెప్పారు. పరిమిత బడ్జెట్‌తోనే ముఖ్యమంత్రి చంద్రబాబు తన సమర్ధత, అనుభవంతో రాష్ట్రాన్ని అత్యున్నతంగా తీర్చిదిద్దటానికి తీవ్రంగా శ్రమిస్తున్నారన్నారు. ఉన్నంతలో ఎక్కువ మందికి ఉపయోగపడేలా సామాజిక బాధ్యతగా పని చేస్తూ రాయదుర్గాన్ని అభివృద్ధికి కేంద్రంగా మార్చటానికి కలసి రావాలని పిలుపునిచ్చారు. సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ల ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని హామీ ఇచ్చారు.

### శ్రద్ధగా చదివి టీచర్ పోస్టు సాధించాలి

శాస్త్రీయ విధానంలో సమయ విభజన ద్వారా స్మార్ట్ వర్క్ చేసుకుంటే మెరుగైన ఫలితాలు సాధిస్తారని ఉపాధ్యాయ అభ్యర్ధులకు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సూచించారు. రాయదుర్గం పట్టణంలో దాదాపు 4నెలలుగా సాగిన టెట్, ఉపాధ్యాయ అభ్యర్థుల ఉచిత శిక్షణా తరగతులు శనివారం ముగిశాయి. ముగింపు సందర్భంగా శిక్షణ పొందిన అభ్యర్థులకు ఎమ్మెల్యే కాలవ ఉచిత మెటీరియల్ పంపిణీ చేశారు. రాష్ట్రంలో అత్యుత్తమ నిపుణులతో ఉపాధ్యాయ అభ్యర్థులకు మంచి శిక్షణ ఇప్పించాలన్న సంకల్పం నెరవేరిందని ఎమ్మెల్యే సంతృప్తి వ్యక్తం చేశారు. శిక్షణ అనంతరం శ్రద్ధగా చదివి పోటీ పరీక్షల్లో ఉద్యోగం సాధించడం అభ్యర్థుల సామర్థ్యంపైనే ఆధారపడి ఉంటుందని వివరించారు. మీకున్న సమయాన్ని శాస్త్రీయ విధానంలో విభజించి స్మార్ట్ వర్క్ చేయాలని అభ్యర్థులకు సూచించారు. ప్రతి ఒక్కరు కచ్చితంగా ఉద్యోగం పొందాలన్నదే తన ఆకాంక్ష అన్నారు. మంచి ఫలితాలతో ఉపాధ్యాయులుగా తిరిగి కనిపించాలని అభ్యర్థులను ఎమ్మెల్యే కాలవ ఆశీర్వదించారు.

### అర్హులైన రైతులందరికీ డ్రిప్ పరికరాలు

అర్హులైన రైతులకు డ్రిప్ పరికరాలు పంపిణీ చేయాలని ఏపీఎంఐపీ అధికారులను రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆదేశించారు. ప్రభుత్వం సబ్సిడీపై మంజూరు చేస్తున్న డ్రిప్, స్ప్రింక్లర్ పరికరాలు అందక రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. దరఖాస్తు చేసిన వారికి వెంటనే పంపిణీకి చర్యలు తీసుకోవాలని అదేశించారు. రాయదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా 5052 మంది రైతులు 6543 హెక్టార్లలో సబ్సిడీ పరికరాల కోసం దరఖాస్తు చేయగా అందులో 2740 మందికి సంబంధించిన 3214 హెక్టార్లలో క్షేత్ర స్థాయి పరిశీలన పూర్తయిందన్నారు. వారిలో 883 మంది రైతులు 983 హెక్టార్లలో పరికరాలకు లబ్ధిదారుల వాటా మొత్తం చెల్లించారని తెలిపారు. ఇప్పటి వరకు 824 మందికి చెందిన 924.36 హెక్టార్లకు పాలనా ఆమోదం లభించగా, వీరిలో తొలిదశ కింద కనీసం 500 మందికి ఫిబ్రవరి మొదటి వారంలో పరికరాలు పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే కాలవ హామీ ఇచ్చారు.

# మీరు చూపిన అభిమానాన్ని గుండెల్లో పెట్టుకుంటాం

- పరిటాల రవి వర్ధంతి కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు
- ఈ జన స్పందన మా బాధ్యత మరింత పెంచింది
- ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్



రాప్తాడు (చైతన్యరథం): మాజీ మంత్రి, టీడీపీ నాయకుడు పరిటాల రవీంద్ర 20వ వర్ధంతి కార్యక్రమంలో ప్రజలు చూపిన అభిమానాన్ని గుండెల్లో పెట్టుకుంటామని ఆయన సతీమణి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, కుమారుడు, ధర్మవరం టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ తెలిపారు. రవి 20వ వర్ధంతి నేపథ్యంలో శనివారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. పరిటాల రవి వర్ధంతి కోసం రామగిరి మండలం వెంకటాపురం గ్రామానికి వేలాదిగా జనం తరలివచ్చి ప్రజా నేతపై అభిమానం చాటుకున్నారన్నారు. అనంతపురం జిల్లా నుంచే కాకుండా రాష్ట్రంలోని పలు ప్రాంతాలతో పాటు తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుంచి ప్రముఖులు, అభిమానులు వచ్చి ఘన నివాళులర్పించారన్నారు. వర్ధంతి కార్యక్రమం కోసం వారం రోజుల పాటు శ్రమించిన పోలీసులు, ఆర్.డబ్ల్యూ.ఎస్, విద్యుత్ శాఖ, శానిటేషన్ సిబ్బంది, వాలంటీర్లు, కళాకారులు, భోజనశాల నిర్వాహకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంతో పాటు రాష్ట్రంలోని టీడీపీ కార్యాలయాలు, ఇతర చోట్ల వర్ధంతి కార్యక్రమాలు, రక్తదాన శిభిరాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. ఈ వర్ధంతి సందర్భంగా జనం చూపిన ఈ అభిమానాన్ని ఎప్పటికీ మరువలేమన్నారు. ముఖ్యంగా పరిటాల రవి మరణించి 20ఏళ్లైనా ప్రజల గుండెల్లో ఆయనకున్న స్థానం చూసి చలించి పోయామన్నారు. వర్ధంతి రోజున వచ్చిన జన స్పందన మాపై మరింత బాధ్యత చూపిందన్నారు. పరిటాల రవి చూపిన మార్గంలో రానున్న రోజుల్లో ఉచిత వివాహాలు, మెగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు. ఇక నుంచి రవి ఆశయ సాధనలో మరిన్ని అడుగులు పడుతాయని.. మీ ఆదారాభిమానాలు ఇలాగే ఉండాలని కోరుకుంటున్నట్టు ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ తెలిపారు.

# అభివృద్ధి పనులతో గ్రామాల్లో ఆనందం

## - ఎమ్మెల్యేల అఖిలప్రియ

ఆళ్లగడ్డ (చైతన్యరథం): నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలం ఓబుళంపల్లె, యాదవడ గ్రామాల్లో నూతన సీసీ రోడ్ల శిలాఫలకాలను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిసి రోడ్ల నిర్మాణాల ప్రారంభం పట్ల ప్రజలందరూ చాలా సంతోషంగా ఉన్నారన్నారు. గత ఐదేళ్లుగా లేని అభివృద్ధి ఇప్పుడు జరుగుతుంటే ప్రజలందరూ చాలా ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తున్నామ న్నారు. అభివృద్ధి చేయాలంటే టీడీపీ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుం దన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం ఉపాధి హామీ పథకం నిధుల్లో ప్రతి మండలానికి రెండు కోట్ల రూపాయలు ఇచ్చారన్నారు. అవి సరిపోవు అనే ఉద్దేశంతో నిధుల పెంపుపై కలెక్టర్‌కి లేఖ రాశానని ఎమ్మెల్యే తెలిపారు.

ఆళ్లగడ్డలో మొత్తం 240 పనులకు 13కోట్ల 46 లక్షల రూపాయలు మంజూరు కాగా ఇందులో 211 పనులు పూర్తయ్యాయన్నారు. కేవలం 29 పనులు మాత్రమే పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. కొంచెం ఆలస్యం అయినా కూటమి ప్రభుత్వంలో బిల్లులు కచ్చితంగా వస్తాయన్న నమ్మకంతో కాంట్రాక్టర్లు ముందుకు వచ్చి పనులు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వానికి కూటమి ప్రభుత్వానికి తేడా అనేది ప్రజలు గమనిస్తున్నారన్నారు. గతంలో వైసీపీ ప్రభుత్వం



పంచాయతీల నిధులు కూడా కాజేసి, చివరికి వీధిలైట్లు కూడా వేసుకోలేని స్థితికి పంచాయతీలను నెట్టేసిందన్నారు. ఈ రోజు గ్రామాల్లో సర్పంచ్‌లు ఏ పార్టీ వారనేది చూడకుండా నిధులు కేటాయిస్తూ, అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే చెప్పారు.

ఓబులంపల్లెకు రూ.40 లక్షలు, యాదవాడ గ్రామానికి రూ.17 లక్షలు మంజూరయ్యాయన్నారు. ఆళ్లగడ్డలో అన్నిచోట్ల సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తామని తెలిపారు. ఇల్లు లేని వారికి ఇంటి స్థలం ఇప్పిస్తానని, అలాగే నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

వైసీపీ నాయకులు ఎక్కడ ఉన్నారో అర్థం కావడం లేదు. ప్రజల్లో తిరిగితే కొడతారన్న ఉద్దేశంతో బయట కనిపించడం లేదని ఎద్దేవా చేధారు. గెలిచిన 11 మంది ఎమ్మెల్యేలు కూడా అసెంబ్లీకి రాకుండా బయట ఎందుకు తిరుగుతున్నారో అర్థం కావడం లేదని విమర్శించారు. అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై చర్చించాల్సిన ఎమ్మెల్యేలు తప్పించుకు తిరుగుతున్నారని ఎమ్మెల్యే అఖిలప్రియ దుయ్యబట్టారు.

### పాఠశాల రోడ్డు ఆరు నెలల్లో పూర్తి చేయిస్తా

నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ పట్టణంలోని సెంట్‌ఆన్స్ స్కూల్‌లో అన్యువల్ స్పోర్ట్స్ డే కార్యక్రమానికి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్కూల్ యాజమాన్యం కోరిక మేరకు స్కూల్‌కి వెళ్లే రోడ్‌ను ఆరు నెలలలో పూర్తి చేయిస్తానని, పిల్లలకి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అఖిప్రియ హామీ ఇచ్చారు. పిల్లలు ఏమి చదవాలనుకుంటున్నారో అదే చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఏ అవసరం ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం తరఫున, శోభా భూమా నాగిరెడ్డి ట్రస్టు ద్వారా ఆర్థికంగా సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

## లక్ష్యాల దిశగా మన ప్రయాణం

- ఈ గణతంత్ర దినోత్సవం మరింత ప్రత్యేకం
- రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు
- జాతినుద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగం



ఢిల్లీ: ఈ గణతంత్ర దినోత్సవం దేశ ప్రజలకు మరింత ప్రత్యేకమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతిని ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు అవుతోంది. దేశం మొత్తం గర్వించదగిన సందర్భం ఇది. మన లక్ష్యాల దిశగా నిజమైన ప్రయాణం సాగుతోంది. అంతర్జాతీయంగా నాయకత్వం వహించేలా భారత్ ఎదిగింది. భరత మాత విముక్తి కోసం త్యాగాలు చేసిన వారిని స్మరించుకోవాలి. ఈ ఏడాది బిర్సా ముండా 150వ జయంతిని జరుపుకున్నాం. వెలుగులోకి రాని మరికొందరు ధైర్యవంతులను స్మరించుకోవాలి. మారుతున్న కాలానికి అనుగుణంగా చట్టాలు మార్చుకున్నాం. ఈ ఏడాది కొత్త చట్టాలు రూపొందించి అమల్లోకి తెచ్చామని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు.

## 942 మందికి పోలీసు సేవా పతకాలు




ఢిల్లీ: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర హోంశాఖ.. పోలీసు, ఫైర్ సర్వీస్, హోంగార్డ్, సివిల్ డిఫెన్స్ అధికారులకు వివిధ పోలీసు పతకాలను ప్రకటించింది. దేశవ్యాప్తంగా 942 మందికి గ్యాలంట్రీ/సర్వీసు పతకాలు అందజేయనుంది. ఈ మేరకు శనివారం అవార్డుల జాబితాను విడుదల చేసింది. ఇందులో 95 మందికి మెడల్ ఫర్ గ్యాలంట్రీ, ఇద్దరికి ప్రెసిడెంట్ మెడల్ ఫర్ గ్యాలంట్రీ, 101 మందికి రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు, 746 మందికి పోలీస్ విశిష్ట సేవా (మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్) పతకాలను ప్రకటించింది.

***తెలుగు రాష్ట్రాల వారికి..***

ఈ పురస్కారాల్లో తెలంగాణ నుంచి 12 మందికి పోలీస్ విశిష్ట సేవా(మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్) పతకాలు దక్కాయి. ఇక, తెలంగాణ నుంచి రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలకు పోలీసు కమిషనర్ విక్రమ్‌సింగ్ మన్, ఎస్పీ మెట్టు మాణిక్ రాజ్ ఎంపికయ్యారు. ఆంధ్రప్రదేశ్ నుంచి చీఫ్ హెడ్ వార్డర్ కదాలి అర్జునరావు, వార్డర్ ఉండ్రాజవరపు వీరవెంకట సత్యనారాయణకు కరెక్షనల్ సర్వీస్ విభాగంలో పోలీస్ విశిష్ట సేవా పతకాలు దక్కాయి. స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాలను పురస్కరించుకొని కేంద్ర హోంశాఖ ఏటా రెండుసార్లు ఈ పోలీసు పతకాలను ప్రకటిస్తుంది.

## చీనాబ్ వంతెనపై వందేభారత్ పరుగులు



శ్రీనగర్: జమ్మూకాశ్మీర్లోని చీనాబ్ నదిపై నిర్మించిన ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన రైల్వే వంతెనపై మరో అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. ఇంజినీరింగ్ అద్భుతంగా నిలిచిన ఈ చారిత్రక వంతెనపై తొలిసారి వందే భారత్ రైలు పరుగులు పెట్టింది. ఈ సెమీ హైస్పీడ్ వందేభారత్ రైలు ట్రయల్ రన్‌ను భారత రైల్వే శనివారం ప్రారంభించింది. కాత్రాలోని శ్రీమాతా వైష్ణోదేవి రైల్వేస్టేషన్ నుంచి శ్రీనగర్ వరకు వందే భారత్ రైలు ప్రయాణించింది. ఈ మార్గమధ్యంలో చీనాబ్ నది పై నిర్మించిన వంతెన ప్రధాన ఆర్చ్‌పై రైలు పరుగులు పెడుతున్న దృశ్యాలు ఆకట్టుకుంటున్నాయి. కాశ్మీర్ లోయలోని అతిశీతల వాతావరణ పరిస్థితులను తట్టుకునేలా ఈ వందే భారత్ రైలును ప్రత్యేకంగా రూపొందించారు. నీరు గడ్డ కట్టకుండా ఉంచేలా అత్యాధునిక హీటింగ్ వ్యవస్థను ఇందులో ఏర్పాటు చేశారు. కాగా.. గతేడాది జూన్‌లో ఈ వంతెనపై రైలు ట్రయల్ రన్‌ను విజయవంతంగా పూర్తి చేసిన సంగతి తెలిసిందే. కాశ్మీర్‌ను భారత్‌లోని మిగతా ప్రాంతాలతో అనుసంధానించేందుకు చేపట్టిన ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్వే ప్రాజెక్టులో భాగంగా చీనాబ్ వంతెనను నిర్మించారు. నదీగర్భం నుంచి 359 మీటర్ల ఎత్తున నిర్మించిన ఈ రైల్వే వంతెన పొడవు 1,315 మీటర్లు. ఇప్పటివరకూ చైనాలోని బెయిపాన్ నదిపై నిర్మించిన 275 మీటర్ల పొడవైన షుబాయ్ రైల్వే వంతెన పేరుతో ఉన్న ప్రపంచ రికార్డును ఇది అధిగమించింది. పారిస్ లోని ప్రఖ్యాత ఐఫిల్ టవర్‌తో పోలిస్తే దీని ఎత్తు 30 మీటర్లు ఎక్కువగా ఉండటం విశేషం.

# ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం

### - భారత్, ఇండోనేషియా మధ్య కీలక ఒప్పందాలు

ఢిల్లీ: ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని భారత్, ఇండోనేషియా నిర్ణయించాయి. ముఖ్యంగా రక్షణ ఉత్పత్తుల తయారీ, వాణిజ్య రంగాల్లో పరస్పరం మేలు జరిగేలా ముందుకు వెళ్లేందుకు అంగీకరించాయి. ఈ మేరకు ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో, ప్రధాని నరేంద్ర మోదీ మధ్య జరిగిన సమావేశంలో ఒప్పందం కుదిరింది. శనివారం సమావేశం ముగిసిన అనంతరం ఇరుదేశాల నేతలు మీడియాతో మాట్లాడారు. భారత్‌కు ఇండోనేషియా కీలక భాగస్వామి అని మోదీ వ్యాఖ్యానించారు. 10 సభ్యదేశాలు కలిగిన ఆసియాన్‌తో పాటు ఇండో పసిఫిక్ కూటమిలో ఇండోనేషియాకు భారత్ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా సంబంధాలను నెరిపేందుకు ఇరుదేశాలు అంగీకరించినట్లు తెలిపారు.

ద్వైపాక్షిక విధానాలకు సంబంధించి వివిధ అంశాలపై చర్చించినట్లు మోదీ వెల్లడించారు. రక్షణ ఉత్పత్తుల తయారీ రంగంలో భారత్, ఇండోనేషియా కలిసి పని చేయబోతున్నట్లు చెప్పారు. ఇండో పసిఫిక్ ప్రాంతంలో చైనా నౌకల సంచారం పెరుగుతున్న నేపథ్యంలో సముద్ర రక్షణను బలోపేతం చేసే దిశగా ఇరు దేశాల మధ్య కీలక ఒప్పందం కుదిరింది. కృత్రిమమేధ, ఇంటర్నెట్, డిజిటల్ మౌలిక సదుపాయాల కల్పనపై ఇరుదేశాలు పరస్పర సహకార ఒప్పందం కుదుర్చుకున్నాయి.




ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపర్చుకునేందుకు ఇండోనేషియా కూడా సిద్ధంగా ఉందని ఆ దేశ అధ్యక్షుడు సుబియాంతో అన్నారు. ఫిన్‌టెక్, ఏఐ, ఐవోటీ, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి రంగాల్లో సహకారాన్ని మరింత పెంపొందించుకోవాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.

సుబియాంతో మూడు రోజుల భారత్ పర్యటనకు వచ్చిన సంగతి తెలిసిందే. ఆదివారం ఢిల్లీలోని కర్తవ్య పథ్‌లో జరగనున్న రిపబ్లిక్ డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.

# మూడేళ్లలో యమునా నది పరిశుభ్రం

### ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ హామీ



ఢిల్లీ: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి 'సంకల్ప పత్ర' పార్ట్-3 పేరుతో మేనిఫెస్టోను బీజేపీ శనివారం ప్రకటించింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా దీనిని విడుదల చేశారు. ఈ సందర్భంగా షా మాట్లాడుతూ.. తమ మేనిఫెస్టోలో బూటక పు వాగ్దానాలు ఉండవన్నారు. బీజేపీ సంకల్ప పత్రంలో బూటకపు వాగ్దానాలు లేవు. ఢిల్లీలో చేప ట్టాల్సిన పనుల జాబితా మాత్రమే ఉంది. ఢిల్లీకి చేసిన హామీలను నెరవేర్చడంలో ఆప్ ప్రభుత్వం విఫలమైంది. కలుషితమైన యమునా నదిని శుభ్రం చేయించలేదు. ప్రజలకు సరైన తాగునీటి సౌకర్యం అందించలేదు. దేశ రాజధానిని కాలుష్య రహితంగా మార్చలేదు. ఎన్నడూ లేని విధంగా కేజ్రీవాల్ నేతృత్వంలో అవినీతి మరింతగా పెరిగిపోయిందని అమిత్ షా విమర్శించారు. ఢిల్లీలో రోడ్ల నిర్మాణానికి రూ.41 వేల కోట్లు, రైల్వే లైన్ల కోసం రూ.15 వేల కోట్లు, ఎయిర్‌పోర్టుకు రూ. 21 వేల కోట్లను కేంద్రం అందించింది. పేదల కోసం రూపొందించిన సంక్షేమ పథకాలను నిలిపివేయబోం. చేసిన వాగ్దానాలను కచ్చితంగా మా పార్టీ అమలు చేస్తుంది. బీజేపీ అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో యమునా నదిని పూర్తిగా శుభ్రం చేయిస్తాం. గిగ్ వర్కర్ల కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తాం. 1,700 అనధికార కాలనీల్లో నివాసితులకు పూర్తి యాజమాన్య హక్కులు కల్పిస్తాం. రూ.10 లక్షల ఆరోగ్య బీమా, రూ.5 లక్షల ప్రమాద బీమా అందిస్తామని హామీ ఇచ్చారు. 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలను పారదర్శకంగా భర్తీ చేస్తాం. 20 లక్షల స్వయం ఉపాధి అవకాశాలను సృష్టిస్తాం. బీజేపీ అధికారంలోకి రాగానే తొలి కేబినెట్ సమావేశంలో చర్చించి ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అమలు చేస్తామని మేనిఫెస్టోలోని కీలక అంశాలను ఆయన వివరించారు. కాగా.. ఫిబ్రవరి 5న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నా యి. 8న ఫలితాలు వెలువడనున్నాయి. ఈ ఎన్నికల్లో విజయం సాధించేందుకు ఆప్, భాజపా, కాంగ్రెస్ తీవ్రంగా యత్నిస్తున్నాయి.

# పచ్చని అడవిలా మారిన బీడు భూమి

- తొమ్మిదేళ్లలో 40 వేల చెట్లు
- ప్రకృతిపై రిటైర్డ్ ప్రిన్సిపాల్ దంపతుల మక్కువ

ఇండోర్: మధ్యప్రదేశ్‌లో ఓ జంట తొమ్మిదేళ్లలో 40 వేల చెట్లను నాటి ప్రకృతిపై తమకు ఉన్న ప్రేమను చాటుకుంది. 40వేల చెట్లను పెంచి బీడు భూమిగా ఉన్న నేలను పచ్చని అడవిలా మార్చింది. నేడు అది వందలాది జీవులకు, పక్షులకు ఆశ్రయాన్ని ఇస్తోంది. మధ్యప్రదేశ్‌కు చెందిన రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ శంకర్ లాల్ గార్గ్ ఇండోర్‌లో పాఠశాలను నిర్మించాలనే ఉద్దేశంతో గతంలో కొంత భూమిని కొనుగోలు చేశారు. అయితే పలు కారణాల వల్ల వారు అనుకున్న విధంగా పాఠశాల నిర్మాణం చేపట్టలేకపోయారు. అయితే పర్యావరణ ప్రేమికుడైన ఆయన భూమిని ఊరికే వదిలేయడం ఇష్టంలేక బంజరు భూమిని అడవిగా మార్చాలని నిర్ణయించారు. 2015 సంవత్సరంలో ఆయన తన కుటుంబసభ్యులతో కలిసి పలు రకాల మొక్కలు నాటుతూ.. వాటిని సంరక్షిస్తూ వచ్చారు. క్రమంగా చెట్ల సంఖ్య పెరుగుతూ ఆ ప్రదేశం ఓ అడవిలాగా మారింది. 9 ఏళ్లలో దాదాపు 500 కంటే ఎక్కువ జాతులకు చెందిన 40వేల చెట్లను నాటినట్లు శంకర్ లాల్ తెలిపారు. ఇందులో కల్పవృక్షం, కుంకుమపువ్వు, రుద్రాక్ష, ఆపిల్, డ్రాగన్ ఫ్రూట్, ఆలివ్‌లు, లిచి, ఆఫ్రికన్ తులిప్స్... మొదలైన వృక్షాలు, మొక్కలు ఉన్నట్లు వివరించారు. ఎటువంటి రసాయన ఎరువులు వేయకుండా ప్రకృతి సిద్ధంగా చెట్లను పెంచుతున్నట్లు పేర్కొన్నారు. చెట్లు దట్టంగా పెరగడంతో వివిధ రకాల పక్షులు, కుందేళ్లు, హైనాలు మొదలైన జంతువులు అందులో ఆవాసాన్ని ఏర్పరుచుకున్నాయని తెలిపారు. స్థానికులకు ఉచిత




ప్రవేశం కల్పించడంతో వారు వాకింగ్, వ్యాయామాలు చేసుకోవడానికి ఈ వనం ఉపయోగపడుతోందని శంకర్ లాల్ తెలిపారు. ఇటీవల మెడిటేషన్ హాల్ సైతం ఏర్పాటు చేశామన్నారు. కాశ్మీర్లో దొరికే కుంకుమ పువ్వు ఈ ప్రదేశంలో విరివిగా దొరకడంతో స్థానికులు ఆ కొండ ప్రాంతాన్ని కేశర్ పర్వతం అని పిలుస్తుంటారు. ఒకప్పుడు గడ్డిజాతి మొక్కలు కూడా మొలవని నేలపై ఇప్పుడు అడవిని సృష్టించడంతో వారంతా ఇందుకు కారకుడైన లాల్‌ను ప్రశంసిస్తున్నారు. అయితే మొదట్లో తాము చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నామని.. ఒకానొక సమయంలో బోర్లు ఎండిపోవడంతో చెట్లకు పెట్టడానికి నీరు లేక సొంత ఖర్చుతో ట్యాంకర్లలో నీళ్లు తెప్పించి వాటికి పెట్టామని శంకర్ లాల్ తెలిపారు. అనంతరం నీటి ఎద్దడిని ఎదుర్కోవడానికి చెరువు నిర్మించి అందులోని నీటిని బిందు సేద్యం పద్ధతిలో చెట్లకు అందిస్తున్నట్లు తెలిపారు. అయితే తన లక్ష్యం ఇంతటితో ఆగిపోలేదని మరో 10,000 చెట్లను నాటి అడవిని విస్తరించడానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

# మరో నలుగురు బందీల విడుదల

గాజా కాల్పుల విరమణ ఒప్పందం ప్రకారం.. నలుగురు మహిళా బందీలను శనివారం హమాస్ విడుదల చేసింది. ఆ నలుగురి పేర్లు కరీనా అరీవ్, డానియెల్ గిల్బావా, నామా లెవి, లిరి అల్బాజ్. ఇందుకు ప్రతిగా 100కు పైగా పాలస్తీనియన్లను ఇజ్రాయెల్ విడిచిపెట్టనుంది. ప్రస్తుతం విడుదలైన వారు మహిళా సైనికులు. గాజా సరిహద్దుకు సమీపంలోని నహల్ ఓజ్ మిలిటరీ బేస్ నుంచి వారిని 2023 అక్టోబర్ 7న హమాస్ బంధించి తీసుకెళ్లింది. 477 రోజులుగా వారు ఆ గ్రూప్ చెరలోనే మగ్గిపోయారు. తాజాగా ఆ నలుగురిని మిలిటరీ



యూనిఫామ్‌లో తీసుకొచ్చి, రెడ్ క్రాస్‌కు అప్పగించగా.. వారిని ఇజ్రాయెల్‌కు తీసుకెళ్తున్న వాహనం గాజాను వీడిందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.

కాల్పుల విరమణ ప్రారంభమైన తొలి రోజు ముగ్గురు మహిళా బందీలను హమాస్.. వందకుపైగా పాలస్తీనా ఖైదీలను ఇజ్రాయెల్ విడిచిపెట్టిన సంగతి తెలిసిందే. 42 రోజుల తొలి దశ కాల్పుల విరమణ ఒప్పందంలో తమ చెరలో ఉన్న 94మంది బందీల్లో 33మందికి హమాస్ స్వేచ్ఛ కల్పించనుంది. ప్రతిగా దాదాపు 1700 మందికి పైగా పాలస్తీనియులకు తమ జైళ్ల నుంచి ఇజ్రాయెల్ విముక్తి కల్పించనుంది.



# భారత్ కస్టడీకి తహవూర్

## అప్పగింతకు అమెరికా సుప్రీం కోర్టు గ్రీన్ సిగ్నల్

దేశ వాణిజ్య రాజధాని ముంబయిలో భీకర ఉగ్రదాడి తలుచుకుంటే ఇప్పటికీ వణుకు పుడుతుంది. నాటి ఘటనలో దోషిగా తేలిన తహవూర్ రాణాను అమెరికానుంచి భారత్‌కు తీసుకొచ్చే ప్రయత్నం ఎట్టకేలకు కొలిక్కివచ్చింది. అతడిని న్యూఢిల్లీకి అప్పగించేందుకు అగ్రరాజ్య సుప్రీంకోర్టు అంగీకరించింది. ఈ మేరకు రాణా రివ్యూ పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది.

తహవూర్ రాణా పాకిస్థాన్‌కు చెందిన కెనడా జాతీయుడు. 26/11 ముంబయి దాడుల్లో కీలక సూత్రధారి, ప్రస్తుతం లాస్ ఏంజెలెస్ జైల్లో శిక్ష అనుభవిస్తున్నాడు. అతడిని తమకు అప్పగించాలంటూ కొంతకాలంగా భారత్ పోరాడుతోంది. దీన్ని సవాల్ చేస్తూ తహవూర్ రాణా పలు ఫెడరల్ కోర్టులను ఆశ్రయించగా.. ఆయా న్యాయస్థానాలు అతడి అభ్యర్థనను తిరస్కరించాయి. శాన్‌ఫ్రాన్సిస్కోలోని యూఎస్ కోర్టు ఆఫ్ అప్పీల్లోనూ చుక్కెదురైంది. దీంతో చివరి ప్రయత్నంగా గతేడాది నవంబరు 13న అమెరికా సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ వేశాడు. ఈ పిటిషన్‌ను కొట్టివేయాలని ఇటీవల అమెరికా ప్రభుత్వం న్యాయస్థానానికి విజ్ఞప్తి చేసింది. ఈమేరకు 20 పేజీల అఫిడవిట్ దాఖలు చేసింది. దీన్ని పరిశీలించిన సుప్రీం కోర్టు.. రాణా అభ్యర్థనను తిరస్కరించింది. దీంతో అతడిని భారత్‌కు అప్పగించేందుకు మార్గం సుగమమైంది. న్యాయపరమైన ప్రక్రియ పూర్తయిన తర్వాత మరికొన్ని నెలల్లో అతడిని భారత్‌కు అప్పగించే అవకాశాలున్నాయి.

26/11 దాడులకు ముందు ఆ కుట్ర మాస్టర్‌మైండ్‌గా భావిస్తున్న డేవిడ్ కోల్మన్ హెడ్లీ ముంబయిలో రెక్కీ నిర్వహించాడు. అతడికి రాణా సహకరించినట్టు చెబుతున్నారు. దాదాపు 15 ఏళ్ల క్రితం ట్రావెల్ ఏజెన్సీ నిర్వహిస్తున్న సమయంలో అతడికి హెడ్లీ పరిచయం. ముంబయిలో ఉగ్రవాదుల దాడులకు అవసరమైన బ్లూప్రింట్ తయారీలో రాణా హస్తం ఉంది. ఉగ్రదాడులు, కుట్రపై రాణా, హెడ్లీపై కేసులు నమోదు చేశారు. 26/11 దాడులు జరిగిన ఏడాది తర్వాత షికాగో ఎఫ్‌బీఐ అధికారులు రాణాను అదుపులోకి తీసుకొన్నారు.

పాకిస్థాన్ ఉగ్రవాదులు నవంబర్ 26, 2008 రాత్రి పాక్‌నుంచి కొలాబా సముద్రతీరానికి చేరి ముంబయిలోకి అడుగుపెట్టారు. ఆ తర్వాత బృందాలుగా విడిపోయిన ఉగ్రవాదులు అత్యంత రద్దీగా ఉండే ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్ రైల్వేస్టేషన్లోకి చొరబడ్డారు. వెంటనే వారి చేతుల్లో ఉన్న ఏకే-47 తుపాకులతో తూటాల వర్షం కురిపించారు. వరుసగా 12చోట్ల దాడులు జరిగాయి. దాదాపు 60 గంటలపాటు సాగిన ఆ మారణహోమంలో 166మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో 18మంది భద్రతా సిబ్బంది కూడా ఉన్నారు. మృతుల్లో కొందరు విదేశీయులు ఉన్నారు.

# అమెరికా మంత్రికి చైనా చురక...



అమెరికా నూతన విదేశాంగ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మార్కో రుబియోతో చైనా విదేశాంగశాఖ మంత్రి వాంగ్ యీ ఫోన్లో మాట్లాడారు. బాధ్యతగా వ్యవహరిస్తారని కోరుకుంటున్నట్లుగా చెబుతూ చురకలంటించారు. ఈ మేరకు రుబియోతో ఫోన్‌కాల్‌పై చైనా ఓ ప్రకటన విడుదల చేసింది. అధ్యక్షుడు ట్రంప్ నాయకత్వంలో అమెరికా ప్రయోజనాల కోసం చైనాతో సంబంధాలను కొనసాగించనున్నట్టు రుబియో తెలిపారు. అయితే, తైవాన్, దక్షిణ చైనా సముద్రంలో డ్రాగన్ వ్యవహరిస్తున్న తీరుపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

మరోవైపు తైవాన్ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని, దానిని ప్రత్యేక దేశంగా చైనా ఎన్నటికీ గుర్తించబోదని వాంగ్ యీ స్పష్టం చేశారు. ఈ విషయంలో అమెరికా గతంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. ట్రంప్ అధ్యక్షుడిగా ఎన్నికవ్వడాన్ని స్వాగతిస్తూ.. ప్రపంచంలో రెండు అగ్రశ్రేణి ఆర్థిక వ్యవస్థలు కలిసి పని చేయాల్సిన అవసరాన్ని ఆయన ప్రస్తావించారు.

వాంగ్ యీ 2020 నుంచి చైనా విదేశాంగశాఖ మంత్రిగా వ్యవహరిస్తున్నారు. అప్పట్లో యూఎస్ సెనెటర్‌గా ఉన్న రుబియో చైనాను, అక్కడి మానవ హక్కుల ఉల్లంఘనలను లక్ష్యంగా చేసుకొని డ్రాగన్‌పై విమర్శలు గుప్పించారు. దీంతో అతడిని తమ దేశంలోకి అనుమతించకుండా డ్రాగన్ ఆంక్షలు విధించింది. తాజాగా అమెరికా విదేశాంగశాఖ మంత్రిగా రుబియో బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో చర్చలు జరిపేందుకు ఆయన్ని చైనాకు ఆహ్వానిస్తారా? లేదంటే ఆంక్షలు కొనసాగిస్తారా? అనే దానిపై సందిగ్ధత నెలకొంది.



## ఆస్పత్రిపై డ్రోన్ అటాక్..
# 30మంది మృతి

ఆఫ్రికాలోని సంక్షుభిత సుడాన్‌లోని ఓ ఆసుపత్రిపై భారీ దాడి జరిగింది. దార్ఫర్ ప్రాంతంలో ఎల్-ఫషేర్లోని ఓ ఆసుపత్రిపై డ్రోన్ దాడి జరగడంతో సుమారు 30 మంది ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయపడ్డారు. అత్యవసర సేవలు అందిస్తోన్న ఆ కేంద్రం ఇప్పుడు ధ్వంసమైందని వైద్యవర్గాలు వెల్లడించాయి. 2023 ఏప్రిల్ నుంచి సూడాన్‌పై పట్టు కోసం సైన్యం, పారామిలిటరీ రాపిడ్ సపోర్ట్ ఫోర్స్ బలగాలు పోరు కొనసాగిస్తున్నాయి. అయితే ఏగ్రూప్ ఈ చర్యకు పాల్పడిందో తెలియాల్సి ఉందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.

# ఆసిఫ్‌కు పౌర పురస్కారం..



గతేడాది జరిగిన హజ్‌యాత్రలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా తీవ్ర ఇక్కట్లు కలగడంతో దాదాపు 1300 మంది మృతిచెందిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ప్రాణాలకు తెగించి ఎందరో యాత్రికులను కాపాడిన పాకిస్థాన్‌కు చెందిన అధికారి ఆసిఫ్ బషీర్‌కు ఆ దేశం మూడో అత్యున్నత పౌర పురస్కారం సితారే- ఇంతియాజ్ ప్రదానం చేసింది. పాకిస్థాన్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ అవార్డును ఆయనకు బహూకరించారు. గతేడాది నిర్వహించిన హజ్ యాత్రకు ప్రపంచ దేశాల నుంచి ఎందరో యాత్రికులు హాజరయ్యారు. తీవ్రమైన ఎండలు, ఉక్కపోత, వడగాలుల వల్ల వారిలో చాలామంది అనారోగ్యానికి గురయ్యారు. 1,300 మందికి పైగా మృతిచెందినట్లు సౌదీ అధికారిక వర్గాలు ప్రకటించాయి.

# అమెరికన్లూ.. ఎక్కువ పిల్లల్ని కనండి



అమెరికాలో పిల్లల సంఖ్య పెరగాలని దేశ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ పేర్కొన్నారు. తాజాగా నిర్వహించిన యాంటీ అబార్షన్ ర్యాలీలో పాల్గొన్న వాన్స్ మాట్లాడుతూ అమెరికాలో పిల్లల సంఖ్య పెరగాలని, అందుకు అమెరికన్లు కృషి చేయాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. జీవితానికి విలువనిచ్చే సంస్కృతిపై దృష్టిసారించి.. కుటుంబాలను ఆదుకోవడానికి, పిల్లలను పెంచడానికి అమెరికా ప్రభుత్వం మరింత సాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అబార్షన్లను ప్రోత్సహించడం ద్వారా కొన్నితరాలు భవిష్యత్తును కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు. భావితరాలపై ఇప్పటివారికి ఉండాల్సిన బాధ్యతను గుర్తించడంలో ప్రస్తుత సమాజం విఫలమవుతోందన్న ఆవేదన వ్యక్తంచేశారు. అమెరికాలో పుట్టబోయే బిడ్డలను రక్షించడానికి తమ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోందన్నారు. తమ పిల్లలను ఆనందంగా ఈ ప్రపంచంలోకి ఆహ్వానించే యువతను దేశం కోరుకుంటుందని వాన్స్ తెలిపారు. దేశ అభివృద్ధిని, జాతీయ ఆదాయాన్ని జీడీపీతో కాకుండా దేశంలో అభివృద్ధి చెందుతున్న, ఆరోగ్యకరమైన కుటుంబాలను ఏర్పాటు చేసుకుంటున్న వ్యక్తుల సామర్థ్యం ద్వారా కొలవాలని సూచించారు. అమెరికాలోని లాస్ ఏంజెలెస్‌లో కార్చిచ్చు విస్తరిస్తుండడంతో ఆ ప్రాంతాలను సందర్శించడానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెళ్లారు. అందువల్ల ఈ కార్యక్రమానికి హాజరుకాలేకపోయారు. అయితే అబార్షన్ల గురించి ఆయన ఓ వీడియోను విడుదల చేస్తూ గర్భవిచ్ఛిత్తి ప్రమాదకరం కాబట్టి నెలలు నిండిన తరువాత చేసే అబార్షన్లను ప్రోత్సహించనని స్పష్టంచేశారు.

# తిలక్ వర్మ అర్ధ శతకం

## - ఉత్కంఠగా సాగిన రెండో టీ 20లో ఇంగ్లండ్‌పై భారత్ విజయం

## - ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 2-0తో ఆధిక్యం



చెన్నై: ఇంగ్లాండ్ తో ఉత్కంఠభరితంగా సాగిన రెండో టీ20లో భారత్ రెండు వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 165 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని టీమ్ ఇండియా 19.2 ఓవర్లలో ఛేదించింది. తిలక్ వర్మ (72 నాటౌట్: 55 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్సులు) చెలరేగి ఆడి అద్భుతమైన ఇన్నింగ్స్‌తో భారత్‌ను గెలిపించాడు. వాషింగ్టన్ సుందర్ (26, 19 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్) రాణించాడు. అభిషేక్ శర్మ (12), సూర్యకుమార్ యాదవ్ (12) పరుగులు చేశారు. సంజు శాంసన్ (5), ధ్రువ్ జురెల్ (4), హార్దిక్ పాండ్య (7), అక్షర్ పటేల్ (2) నిరాశపర్చారు. ఇంగ్లాండ్ బౌలర్లలో బ్రైడన్ కార్సే 3, జోఫ్రా ఆర్చర్, మార్క్ వుడ్, ఆదిల్ రషీద్, జేమీ ఒవర్టన్, లివింగ్టన్ ఒక్కో వికెట్ పడగొట్టారు. తిలక్ వర్మ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. ఈ మ్యాచ్‌లో విజయంతో ఐదు టీ20ల సిరీస్‌లో భారత్ 2-0 ఆధిక్యంలో నిలిచింది. మూడో టీ20 మంగళవారం (జనవరి 28) రాజ్‌కోట్‌లో జరగనుంది.

తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ బ్యాటర్లలో జోస్ బట్లర్ (45: 30 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సులు) టాప్ స్కోరర్. బ్రైడన్ కార్సే (31: 17 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్స్ లు), జేమీ స్మిత్ (22: 12 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్సలు) దూకుడుగా ఆడారు. ఓపెనర్లు ఫిల్ సాల్ట్ (4), బెన్ డకెట్ (4) సింగిల్ డిజిట్ స్కోరుకే వెనుదిరిగారు. హ్యారీ బ్రూక్ (13), లివింగ్టన్ (13) పరుగులు చేశారు. భారత బౌలర్లలో అక్షర్ పటేల్ 2, వరుణ్ చక్రవర్తి 2, అర్షీప్ సింగ్, హార్దిక్, వాషింగ్టన్ సుందర్, అభిషేక్ శర్మ తలో వికెట్ సాధించారు.

సిరీస్ మొత్తానికి నితీష్ దూరం

ఇంగ్లాండ్‌తో జరుగుతున్న ఐదు టీ20ల సిరీస్‌లో మిగిలిన మ్యాచ్‌లకు ఆల్‌రౌండర్ నితీష్ రెడ్డి దూరమయ్యాడు. శుక్రవారం చెన్నైలో జరిగిన ప్రాక్టీస్ సెషన్లో నితీష్ గాయపడడమే అందుకు కారణం. మరోవైపు, ఈ నెల 22న ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో భారత ఆటగాడు రింగ్ సింగ్ కు వెన్ను నొప్పి తలెత్తింది. ప్రస్తుతం అతడి పరిస్థితిని వైద్యులు పరిశీలిస్తున్నారు. దీంతో అతడు రెండు, మూడు మ్యాచ్‌లకు దూరంగా ఉండాల్సి వస్తోంది.

# ఆస్ట్రేలియన్ ఓపెన్ మహిళల విజేత మాడిసన్ కీస్..

## - ఫైనల్లో ఓడిన టాప్ సీడ్ సబలెంక

ఆస్ట్రేలియన్ ఓపెన్ మహిళల ఫైనల్ పోరులో అమెరికా టెన్నిస్ స్టార్ మాడిసన్ కీస్ విజయం సాధించింది. శనివారం జరిగిన తుదిపోరులో 29 ఏళ్ల మాడిసన్ కీస్.. ప్రపంచ నెంబర్ వన్ క్రీడాకారిణి, బెలారస్ టెన్నిస్ దిగ్గజం సబలెంక ను 6-3, 2-6, 7-5 తేడాతో ఓడించింది.

ఇది మాడిసన్ కీస్‌కు తొలి గ్రాండ్ స్లామ్ టైటిల్ కావడం విశేషం. ఫైనల్లో విజయం ద్వారా మాడిసన్ కీస్.. ఆస్ట్రేలియా ఓపెన్ గెలిచి కేవలం 26 ఏళ్ల వయసులోనే మూడు గ్రాండ్ స్లామ్ టైటిల్స్ గెలిచిన టెన్నిస్ ప్లేయర్‌గా గుర్తింపు పొందాలని భావించిన సబలెంక ఆశలపై నీళ్లు చల్లింది. సబలెంక ఖాతాలో ఇప్పటికే రెండు గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ ఉన్నాయి. మెల్‌బోర్న్ పార్క్‌లో వరుసగా 20 మ్యాచ్‌లు గెలిచిన రికార్డుకు బ్రేక్ పడటంతో సబలెంక తలపై టవల్ కప్పుకుని తన బాధను వ్యక్తం చేశారు.

1968లో ఓపెన్ ఎరా ప్రారంభమైనప్పటి నుంచి అతి ఎక్కువ వయస్సులో గ్రాండ్‌స్లామ్ టైటిల్ నెగ్గిన నాలుగో క్రీడాకారిణిగా మాడిసన్ కీస్ నిలిచింది. రేపు టోర్నీలో భాగంగా పురుషుల ఫైనల్ మ్యాచ్ జరగనుంది.



# 2024 బెస్ట్ టీ20 టీమ్‌ని ప్రకటించిన ఐసీసీ.. కెప్టెన్‌గా రోహిత్ శర్మ..!




అంతర్జాతీయ క్రికెట్ నియంత్రణ మండలి (ఐసీసీ) 2024 సంవత్సరానికి టీ20 బెస్ట్ టీమ్‌ను శనివారం ప్రకటించింది. అత్యుత్తమ జట్టులో నలుగురు భారతీయ ఆటగాళ్లకు చోటు దక్కింది. గతేడాది టీ20 ప్రపంచకప్ గెలిచిన ప్లేయర్స్‌లో నుంచి ఇద్దరు ఈ జాబితాలో ఉన్నారు. జట్టు కెప్టెన్‌గా రోహిత్ శర్మను ఎంపిక చేసింది. టీ20 ప్రపంచకప్-2024 తర్వాత టీ20 ఇంటర్నేషనల్ నుంచి రోహిత్, విరాట్ రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇక వుమెన్స్ జట్టులో ముగ్గురు భారత ప్లేయర్‌కు చోటు దక్కింది. స్మృతి మంధాన, రిచా ఘోష్, దీప్తి శర్మ బెస్ట్ టీమ్‌లో ఐసీసీ చోటు కల్పించింది. అత్యధికంగా భారత జట్టు నుంచి ముగ్గురు, దక్షిణాఫ్రికా నుంచి ఇద్దరికి చోటు దక్కగా.. జట్టు కెప్టెన్సీగా సౌతాఫ్రికా ప్లేయర్ ఎల్ వోల్వార్డ్‌ను ఎంపిక చేసింది.

భారత్ నుంచి నలుగురు, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, పాకిస్తాన్, వెస్టిండీస్, ఆఫ్ఘనిస్తాన్, శ్రీలంక, జింబాబ్వే నుంచి ఒక్కొక్కరు ఎంపికయ్యారు. భారత్ నుంచి రోహిత్‌తో పాటు ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా, పేసర్ జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ ఉన్నారు. జట్టులో ఆస్ట్రేలియాకు చెందిన ట్రావిస్ హెడ్, ఇంగ్లండ్‌కు చెందిన ఫిల్ సాల్ట్, వెస్టిండీస్‌కు చెందిన నికోలస్ పూరన్ (వికెట్ కీపర్), ఆఫ్ఘనిస్థాన్‌కు చెందిన రషీద్ ఖాన్, శ్రీలంకకు చెందిన వనిందు హసరంగా, జింబాబ్వేకు ప్లేయర్ సికందర్ చోటు దక్కించుకున్నారు. గతేడాది ప్రపంచకప్‌లో తొలిరౌండ్‌లోనే ఇంటిముఖం పట్టిన పాకిస్థాన్ జట్టు కెప్టెన్ బాబర్ అజామ్ సైతం టీ20 బెస్ట్ ప్లేయింగ్ 11లో చోటు దక్కించుకోవడం విశేషం.

### రోహిత్ టీ20లో రాణించిన రోహిత్..

రోహిత్ శర్మ 2024లో 11 మ్యాచ్‌లలో 42 సగటుతో మరియు 160.16 స్ట్రయిక్ రేట్‌తో 378 పరుగులు చేశాడు. ఇందులో 121 పరుగులు బెస్ట్ స్కోర్. ఒకే ఒక్క సెంచరీ సాధించాడు. అదే సమయంలో ఆల్ రౌండర్ హార్దిక్ గతేడాది 17 మ్యాచుల్లో 352 పరుగులు చేసి 16 వికెట్లు పడగొట్టాడు. 50 పరుగులు అత్యుత్తమ స్కోర్ కాగా.. 20 పరుగులకు మూడు వికెట్లు పడగొట్టాడు.

భారత్ టీ20 ప్రపంచకప్ విజయంలో కీలక పాత్ర పోషించిన బుమ్రా గతేడాది ఎనిమిది టీ20 మ్యాచ్‌లు ఆడి 15 వికెట్లు పడగొట్టాడు. ఏడు పరుగులకు మూడు వికెట్లు తీశాడు. అర్ష్‌దీప్ సైతం బౌలింగ్‌తో ఆకట్టుకున్నాడు. 18 మ్యాచ్‌లు ఆడి 13.50 సగటుతో 36 వికెట్లు తీశాడు. అతని అత్యుత్తమ బౌలింగ్ ప్రదర్శన తొమ్మిది పరుగులకు నాలుగు వికెట్లు.

### ఐసీసీ మెన్స్ టీమ్ ఆఫ్ ది ఇయర్ 2024

రోహిత్ శర్మ (కెప్టెన్-భారత్), ట్రావిస్ హెడ్ (ఆస్ట్రేలియా), ఫిల్ సాల్ట్ (ఇంగ్లండ్), బాబర్ అజామ్ (పాకిస్థాన్), నికోలస్ పూరన్ (వికెట్ కీపర్), సికందర్ రజా (జింబాబ్వే), హార్దిక్ పాండ్యా (భారత్), రషీద్ ఖాన్ (ఆఫ్ఘనిస్థాన్), వనిందు హసరంగా (శ్రీలంక), జస్ప్రీత్ బుమ్రా (భారత్), అర్ష్‌దీప్ సింగ్ (భారత్).




### ఐసీసీ ఉమెన్స్ టీ20 టీమ్ ఆఫ్ ది ఇయర్ 2024

ఎల్ వోల్వార్డ్ (కెప్టెన్-దక్షిణాఫ్రికా), మారిజాన్ కాప్ (దక్షిణాఫ్రికా), స్మృతి మంధాన (భారత్), రిచా ఘోష్ (వికెట్ కీపర్-భారతదేశం), దీప్తి శర్మ (భారత్), చమరి అటపట్టు (శ్రీలంక), హేలీ మాథ్యూస్ (వెస్టిండీస్), నాట్ సెవార్డ్ బ్రంట్ (ఇంగ్లాండ్), మెల్లీ కర్ (ఆస్ట్రేలియా), ఓర్లా ప్రెండర్‌గాస్ట్ (ఐర్లాండ్), సాడియా ఇక్బాల్ (పాకిస్థాన్).



ఊర్వశీ రౌతేలా

## అది.. షో ఆఫ్ కాదు..

సైఫ్‌పై దాడి గురించి మాట్లాడుతూ మధ్యలో తాను ధరించిన ఆభరణాల గురించి చెప్పి బాలీవుడ్ నటి ఊర్వశీ రౌతేలా ట్రోల్స్‌లో చిక్కుకున్న విషయం తెలిసిందే. ఆమె తీరును పలువురు నెటిజన్లు తప్పుపట్టారు.. ఆమె షో ఆఫ్ చేస్తోందంటూ వచ్చిన కామెంట్స్‌పై తాజాగా ఊర్వశీ స్పందించారు. "ఏదైనా ప్రశ్నకు బదులిచ్చేటప్పుడు ఎంతో జాగ్రత్తగా ఉండాలని ఈ ఘటనతో తెలిసొచ్చింది. నిజానికి సైఫ్‌పై దాడి అర్ధరాత్రి సమయంలో జరిగింది. దాని గురించి నాకు పూర్తిగా సమాచారం లేదు. ఉదయం 8 గంటలకు నేను పలు ఇంటర్వ్యూల్లో పాల్గొన్నా. ఇందులో నన్ను దాడి గురించి అడిగేసరికి.. తెలిసినంత వరకూ బదులిచ్చా. 'డాకు మహారాజ్'తో నా తల్లిదండ్రులు ఎంతో సంతోషించారు. ఆనందంతో కొన్ని ఖరీదైన కానుకలు ఇచ్చారు. వాటిని చూపించాలనే ఉత్సుకతతో సైఫ్ ప్రశ్నకు బదులిస్తున్న సమయంలోనే చూపించి.. ఎవరెవరు ఏయే కానుకలు ఇచ్చారో చెప్పాను. దీనిని కొంతమంది షో ఆఫ్ అంటున్నారు. నిజం చెప్పాలంటే అది షో ఆఫ్ ఏమాత్రం కాదు. తెలీక జరిగిన తప్పది' అన్నారు ఊర్వశీ.

## అక్కడే.. రాజీపడిపోయా!

దక్షిణాదితోపాటు బాలీవుడ్‌లోనూ చిత్రాలు చేస్తున్నారు నటి రష్మిక. వరుస విజయాలతో కెరీర్‌లో దూసుకెళ్తున్నారీ భామ. సక్సెస్ కోసం తాను ఒక విషయంలో రాజీ పడ్డానని తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. కుటుంబానికి సమయాన్ని ఎక్కువగా కేటాయించ లేకపోతున్నందుకు బాధపడుతున్నానన్నారు. తన కెరీర్ విషయంలో కుటుంబసభ్యులు సంతోషంగా ఉన్నట్లు తెలిపారు. సక్సెస్ కోసం ఎంతో శ్రమించాలని.. ఆ సమయంలో కొన్ని విషయాల్లో రాజీ పడాల్సి ఉంటుందని చెప్పారు.

"కెరీర్ పరంగా బిజీగా ఉండడం వల్ల కుటుంబంతో వీలైనంత ఎక్కువ సమయం గడపలేకపోతున్నా. ఈ ప్రయాణంలో నేను రాజీపడిన అతిపెద్ద విషయం ఇదే. వ్యక్తిగత, వృత్తిపరమైన విషయాలకు ఒకేసారి సమయాన్ని కేటాయించడం అంత సులభం కాదు. ఒకదాని కోసం మరొకటి త్యాగం చేయాల్సి ఉంటుంది అని కెరీర్లోకి అడుగు పెట్టిన సమయంలో మా అమ్మ చెప్పిన మాట నాకింకా గుర్తుంది. వృత్తిపరమైన కమిట్‌మెంట్స్ నిలబెట్టుకోవడానికి ఫ్యామిలీ టైమ్ త్యాగం చేయాల్సి ఉంటుంది" అని చెప్పింది.

"కుటుంబమే నా బలం. కీలక సమయాలను కుటుంబంతోనే గడుపుతా. నా చెల్లి అంటే నాకెంతో ఇష్టం. ప్రతిరోజూ మేమిద్దరం మెసేజ్‌లు చేసుకుంటాం. వరుస షూటింగ్స్‌వల్ల తనతో గడిపే సమయాన్ని ఎంతగానో మిస్ అవుతున్నా. తను చాలా స్మార్ట్. రానున్న రోజుల్లో అద్భుతమైన మహిళగా మారనుందని నమ్ముతున్నా. వీలున్నప్పుడల్లా కుటుంబసభ్యులకు ఫోన్ చేసి మాట్లాడుతుంటా" అని రష్మిక చెప్పారు.



రష్మిక

## గాంధీ.. సుకృతికి ప్రశంసలు



ప్రముఖ దర్శకుడు సుకుమార్ కుమార్తె సుకృతి వేణి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'గాంధీ తాత చెట్టు'. పద్మావతి మల్లాది దర్శకత్వం వహించిన చిత్రం శుక్రవారం విడుదలైంది. సుకృతి వేణి నటనను సినీ ప్రియులు మెచ్చుకుంటున్నారు. మంచి సందేశాత్మక చిత్రాన్ని రూపొందించారంటూ చిత్రబృందాన్ని సినీ ప్రముఖులు, ప్రియులు ప్రశంసిస్తున్నారు. తాజాగా ఈ టీమును నటుడు రామ్‌చరణ్ అభినందించారు. భార్య ఉపాసనతో చిత్రబృందాన్ని కలిసిన చరణ్.. సినిమా విశేషాల గురించి టీంతో మాట్లాడారు. సుకృతి వేణి మరెన్నో విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు. దీనికి సంబంధించిన ఫొటోలను చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ టీమ్ ఎక్స్ వేదికగా షేర్ చేసింది.

## 'బాలీవుడ్‌ను ఒకతాటిపైకి తెస్తా'

హిందీ చిత్ర పరిశ్రమను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు నటుడు అక్షయకుమార్. ఇండస్ట్రీలో ఐకమత్యం లోపించిందని అంటూ.. అవకాశమిస్తే అందరినీ ఒక్కతాటిపైకి తెస్తానన్నారు. "అవకాశం వస్తే ఇండస్ట్రీలో ఏం మార్పులు చేయాలనుకుంటున్నారు?" అని 'స్కైఫోర్స్' కోస్టార్ వీర్ పహారియా ప్రశ్నించినపుడు.. "పరిశ్రమ మరింత ఐక్యంగా ఉండేలా చేస్తా. మనమంతా ఒకటే ఫ్యామిలీ అయినప్పటికీ కొన్ని విషయాల్లో ఐక్యత లోపించిందనిపిస్తుంది. రానురాను దూరం పెరుగుతోంది. మనందరం కలిసి పని చేయాలి. ఒకరి సినిమాని మరొకరు సపోర్ట్ చేయాలి. ప్రతీ విజయాన్ని అందరూ సెలబ్రేట్ చేసుకోవాలి. సవాళ్లు ఎదురైనప్పుడు అందరూ కలిసి వాటికి పరిష్కారాలను ఆలోచించాలి. మనందరం కలిసిఉంటే ఇండస్ట్రీపై మంచి ప్రభావం చూపిస్తుంది" అని అక్షయ్ అన్నారు.



ఇదేతరహా అభిప్రాయాన్ని ఇటీవల అజయ్ దేవగణ్ సైతం వ్యక్తం చేశారు. "దక్షిణాదిలో ఏదైనా సినిమా విడుదలైతే నటీనటులంతా ఒకేతాటిపైకి వచ్చి ప్రమోట్ చేస్తారు. నిజంగా అది మెచ్చుకోవాల్సిన విషయం. హిందీ ఫిల్మ్ అదే కొరవడింది. ఇండస్ట్రీలో ఐక్యత ఉండాలని కోరుకుంటా" అని ఓ ప్రెస్మీట్‌లో చెప్పారు.

## అఖండ-2కి రెడీ అవుతోందట

కథానాయకుడు నందమూరి బాలకృష్ణ.. దర్శకుడు బోయపాటి శ్రీను కలయికలో రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం 'అఖండ 2: తాండవం', 'అఖండ'కు కొనసాగింపుగా ముస్తాబవుతోంది. చిత్రీకరణ దశలో ఉన్న సినిమా కోసం నాయికగా సంయుక్తా మేనన్‌ను ఎంపిక చేసింది చిత్ర బృందం. బాలయ్యతో సంయుక్తకి ఇదే తొలి చిత్రం. ఇందులో ఆమెది నటనకు ప్రాధాన్యమున్న పాత్రని తెలుస్తోంది. ప్రస్తుతం హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటోంది. ఈ షెడ్యూల్లో బాలయ్య- సంయుక్తలపై కీలక సన్నివేశాలు తెరకెక్కిస్తున్నారని సమాచారం. ఈ సినిమా సెప్టెంబరు 25న థియేటర్లకు రానుంది. దీనికి తమన్ సంగీతమందిస్తుండగా.. సి.రామ్ ప్రసాద్, సంతోష్ డిటాకే సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.



సంయుక్తా మేనన్



## సీజ్ ద లయన్!

మహేశ్‌బాబు హీరోగా ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కనున్న యాక్షన్ అడ్వెంచర్ మూవీ -ఎస్ఎస్ఎంబి 29. ప్రీ ప్రొడక్షన్ పనులు ఊపందుకున్న తరుణంలో రాజమౌళి ఆసక్తికర వీడియో వదిలారు. సింహాన్ని లాక్ చేసినట్టు అర్థం వచ్చేలా వీడియోలో పాస్‌పోర్టు చూపిస్తూ ఫొటోకు పోజిచ్చి 'క్యాప్చర్' టైటిల్ పెట్టారు. దీంతో షూటింగ్ నిమిత్తం విదేశాలకు బయల్దేరినట్లు తెలుస్తోంది. దీనికి మహేశ్‌బాబు స్పందిస్తూ.. "ఒక్కసారి కమిటైతే నా మాట నేనే వినను" అంటూ పోకిరి డైలాగును కామెంట్ చేశారు. మొత్తానికి షూటింగ్ ప్రారంభమైందని అర్థం వచ్చేలా ప్రియాంక చోప్రా స్పందిస్తూ..'ఫైనల్లీ..' అంటూ నవ్వుతున్న ఎమోజీని పంచుకున్నారు. తాజాగా ప్రియాంక లాస్‌ఏంజెలెస్ నుంచి హైదరాబాద్‌కు వచ్చినపుడు.. ఆమె ఈ ప్రాజెక్ట్ కోసమే వచ్చారని కామెంట్స్ వినిపించాయి. తాజాగా రాజమౌళి వీడియోకు ప్రియాంక కామెంట్ పెట్టడంతో ఇందులో మహేశ్ సరసన ప్రియాంక ఫిక్స్ అని అంటున్నారు.